

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

2-5-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 91 పేజీలు : 10+4 వెల : 6.50


## పారిశుద్ధ్య కార్మికులకు రూ.వెయ్యి వేతనం పెంపు

## తెలంగాణ సచివాలయానికి గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ సర్టిఫికెట్

3లో

ఎర్రదండు





మే డే సందర్భంగా హైదరాబాద్‌లో సోమవారం సిఐటియు నిర్వహించిన భారీ ర్యాలీ

## ఘనంగా మేడే



## ఇద్దరూ కోరుకుంటే.. వెంటనే విడాకులు!



### 6 నెలలు వేచిచూడాల్సిన అవసరం లేదన్న రాజ్యాంగ ధర్మాసనం

**న్యూఢిల్లీ, మే 1:** విడాకుల అంశంపై సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సోమవారం సంచలన తీర్పు వెల్లడించింది. భార్యాభర్తలు కలిసి జీవించలేని పరిస్థితిలో వారికి వెంటనే విడాకులు ఇవ్వొచ్చని సుప్రీంకోర్టు తెలిపింది. పరస్పర అంగీకారంతో దంపతులు విడిపోవాలనుకుంటే అందుకు 6 నెలలు ఆగాల్సిన అవసరం లేదని పేర్కొంది. కొన్ని షరతులతో ఈ ఆరు నెలల నిబంధనను సుప్రీం కోర్టు సడలించింది. 'దంపతుల మధ్య వివాహబంధం కోలుకోలేని విధంగా విచ్ఛిన్నమైతే..ఆ కారణం కింద వారికి విడాకులు మంజూరు చేయడం ఈ కోర్టుకు సాధ్యమే. అధికరణం 142 కింద విస్తృత అధికారాలను ఉపయోగించుకొని సుప్రీంకోర్టు వారికి విడాకులు మంజూరు చేయొచ్చు. భార్యాభర్తలు పరస్పరం విడిపోవాలనుకుంటే.. అందుకోసం ఆరునెలలు ఆగాల్సిన అవసరంలేదు. ≫2

## ఇంటి స్థలాల క్రమబద్ధీకరణ

# గడువు నెల పెంపు

### వ్యవసాయ భూముల నోటరీ సమస్యలపై త్వరలో కలెక్టర్ల కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే1:** హైదరాబాద్,సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలోని మున్సిపాలిటీల పరిధిల్లో ఉన్న పేదల ఇండ్ల నిర్మాణం కోసం ఇబ్బందులు లేకుండా, నిబంధనల మేరకు వారి ఇంటి స్థలాలను క్రమబద్ధీకరించి,వారికి న్యాయపరమైన హక్కులను కల్పిస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి నోటరీ స్థలాలను జీవో 58,59ల ప్రకారం క్రమబద్ధీకరించుకోవడానికి మరో నెల రోజుల పాటు గడువు పొడిగిస్తున్నట్లు సిఎం ప్రకటించారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను సిఎం కోరారు. తక్షణమే తమ తమ నియోజవర్గాల పరిధిల్లోని ఎమ్మెల్యేలను కలిసి తమకున్న నోటరీ తదితర ఇండ్ల స్థలాల రెగ్యులేషన్ సమస్యలను తెలుపుకోవాలన్నారు. అన్ని సమస్యలను క్రోడీకరించి,పరిష్కరించి,వారికి న్యాయపరమైన హక్కులతో కూడిన పట్టాలను ప్రభుత్వం అందజేస్తుందని సిఎం తెలిపారు. ఏకకాలంలో ఒకే మొత్తంలో పేదల ఇండ్ల సమస్యలు పరిష్కారం కావాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యమని సిఎం అన్నారు. ఇందుకు సంబంధించిన ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే సందర్భంలో.. వ్యవసాయ భూముల నోటరీ సమస్యలను కూడా పరిష్కరిస్తామని సిఎం అన్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించి కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించనున్నామని తెలిపారు. ఈ మేరకు సోమవారం డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో హైదరాబాద్,సికింద్రాబాద్ జంట నగరాల పరిధిలోని ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని కలిసి విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తి మేరకు నోటరీ,58,59 జీవోలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. మరో నెల రోజుల గడువు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ చక్కని అవకాశాన్ని పేదలందరూ సద్వినియోగం చేసుకోవాలని సిఎం మరోసారి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి ≫2

# ఇక రిజర్వాయర్లకు జలకళ



### జులై నాటికి కరివెనకు నీరు తరలింపు..

### ఆగస్టుకు ఉద్దండపూర్ వరకు ఎత్తిపోత

### పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలపై సిఎం కెసిఆర్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే1:** నూతనంగా నిర్మించిన డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై మొట్టమొదటి సమీక్షా సమావేశం నిర్వహించారు. సుప్రీంకోర్టు పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో తాగునీటి పనులను కొనసాగించడానికి అనుమతించిన నేపథ్యంలో సోమవారం సమీక్షా సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లో తాగునీటి సరఫరాకు సంబంధించిన పనుల పురోగతిపై ముఖ్యమంత్రి కూలంకషంగా చర్చించారు. ఇందులో భాగంగా జూలై వరకు కరివెన జలాశయంకు నీళ్లు తరలించాలని, ఆగస్టు వరకు ఉద్దండపూర్ వరకు నీటిని ఎత్తిపోయాలని సిఎం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో నార్లపూర్,ఏదుల,వట్టెం,కరివెన,ఉద్దండపూర్ జలాశయాలకు సంబంధించి మిగిలిపోయిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,వాటి సంబంధిత పంప్‌హౌజ్‌లు,విద్యుత్ సబ్ స్టేషన్లు,ఒక రిజర్వాయర్ నుంచి మరొక రిజర్వాయర్‌కు నీటి తరలించే'కన్వేయర్ సిస్టమ్'లో మిగిలిన పనులను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాలమూరు జిల్లాలో ఉన్న కల్వకుర్తి,నెట్టెంపాడు,భీమా, కోయల్ సాగర్ పనులకు సంబంధించిన పురోగతిపై కూడా ముఖ్యమంత్రి సమీక్షించారు. వాటిలో మిగిలిన కొద్దిపాటి ఈ జూన్ లోగా పూర్తి చేయాలని అధికారులకు సిఎం ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో ఉమ్మడి మహబూబ్‌నగర్,ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు.. మంత్రులు నిరంజన్‌రెడ్డి,వి.శ్రీనివాస్‌గౌడ్,సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి,ఎంపీలు పోతుగంటి రాములు, మన్నె శ్రీనివాస్‌రెడ్డి,రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మర్రి జనార్ధన్‌రెడ్డి,కాలె యాదయ్య,ఆల్ల వెంకటేశ్వర్‌రెడ్డి, పట్నం నరేందర్‌రెడ్డి,ఎస్.రాజేందర్‌రెడ్డి, గువ్వల బాలరాజు,హర్షవర్ధన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, ఆంజయ్య యాదవ్,ప్రకాశ్‌గౌడ్,మహేశ్‌రెడ్డి,మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, జైపాల్ యాదవ్,మెతుకు ఆనంద్,పైలట్ రోహిత్‌రెడ్డి, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డాక్టర్ అంజనేయగౌడ్,తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికమారి, సిఎం కార్యదర్శి స్మితా సబర్వాల్, ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, సిఎం ఓఎస్డీ శ్రీధర్‌రావు దేశ్‌పాండే, ఈఎన్సీ మురళీధర్ రావు, అడ్వైయిజర్ లిఫ్ట్ ఇరిగేషన్ పెంటారెడ్డి, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్‌రెడ్డి,సీఈలు హమీద్ ఖాన్, ధర్మా,ఎస్ఈలు రంగారెడ్డి, శ్రీనివాస్,విజయ భాస్కర్‌రెడ్డి,చక్రధర్,ఏఎస్ఎన్‌రెడ్డి, ట్రాన్స్‌కో డైరెక్టర్ సూర్యప్రకాశ్, డీఈ పిఆర్ఎల్ఐఎస్ సయ్యద్ మోయినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

**ఉన్నతాధికారులతో కలిసి అక్కడే భోజనం**

ఆ తర్వాత సచివాలయంలో ఆరో అంతస్తులోని సిఎంఓ అధికారులు, సిబ్బంది కార్యాలయాల్లో ఫర్నీచర్, ఏర్పాట్లను కెసిఆర్ ఆరా తీశారు. ప్రారంభోత్సవం మరుసటి రోజు సచివాలయానికి వచ్చిన సిఎం కెసిఆర్... మొదట యాగశాలకు చేరుకొని వేదపండితులు నిర్వహించిన ద్వితీయం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం నేరుగా ఆరో అంతస్తులోని తన ఛాంబర్‌కు చేరుకొన్నారు. అక్కడి నుంచి తన కార్యదర్శులు,అదనపు కార్యదర్శులు,పీఆర్వో కార్యాలయాలను స్వయంగా సందర్శించి ఫర్నీచర్ తదితర ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. కారిడార్లలో కెలియతిరిగిన సిఎం... పలు ≫2



## చికోటి ప్రవీణ్ థాయ్‌లో అరెస్టు

### పోలీసుల అదుపులో మరో 83 మంది గ్యాంబ్లర్లు

### పట్టుబడిన వారిలో పలువురు ప్రముఖులున్నట్లు సమాచారం

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ఏడాది క్రితం గోవాతో పాటు పలు విదేశాల్లో క్యాసినోలు నిర్వహించి తెలుగు రాష్ట్రాల ప్రముఖులను తీసుకువెళ్లిన అభియోగాలపై ఐటి, ఈడీవిచారణ ఎదుర్కొన్న హైదరాబాద్ వాసి చీకోటి ప్రవీణ్ సహా పలువురు ప్రముఖులు దక్షిణాసియా దేశమైన థాయ్‌లాండ్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహిస్తూ దొరికిపోయిన ఉదంతం సంచలనం రేపింది. గత ఏప్రిల్ నెల 27వ తేదీన వీరంతా థాయ్‌లాండ్‌లోని బాంగ్ లామంగ్ ఆసియా పటాయా హోటల్‌లో కొన్ని గదులను, ఒక పెద్ద హాల్‌ను అద్దెకు తీసుకుని వరుసగా నాలుగైదు రోజులుగా గ్యాంబ్లింగ్ కొనసాగిస్తున్నట్లు అందిన సమాచారంపై అక్కడి పోలీసులు దాడులు చేసి వీరందరిని అరెస్టు చే సినట్లు తెలిసింది. పోలీసుల దాడుల సమయంలో చీకోటి ప్రవీణ్ సహా మిగతా గ్యాంబ్లర్లంతా అక్కడే గ్యాంబ్లింగ్ ఆడుతున్నట్లుగా తేలింది. పోలీసుల దాడుల నుంచి త ప్పించుకు నేందుకు వీరు ప్రయత్నించగా వీలుకాలేదని సమాచారం. ఈ దాడుల్లో మొత్తం 93 మంది పట్టుబడగా ఇందులో 83 మంది భారతీయులేని తెలిసిది. మిగతా వారు వి దేశీయులు. వీరిలో 30 మందికిపైగా తెలుగు రాష్ట్రాలకు చెందిన వారుగా తేలింది. నిందితుల నుంచి కోటీ 60 లక్షల రూపాయల భారతీయ కరెన్సీతో పాటు 20 కోట్ల ≫2

## లిక్కర్ స్కాంలో కవిత భర్త?

### మూడవ ఛార్జిషీటు దాఖలు చేసిన ఇడి

### ఎంపి మాగుంటపైనా అభియోగాలు

### రూ.100 కోట్ల ముడుపులకు దొరికిన ఆధారాలు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) సోమవారం ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో 3వ ఛార్జిషీట్ దాఖలుచేసింది. ఈ ఛార్జిషీట్‌లో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితతో పాటు ఆమె భర్త అనిల్‌కుమార్, వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆయన తనయుడు మాగుంట రాఘవరెడ్డి, అరబిందో ఫార్మా డైరక్టర్ శరత్‌చంద్రారెడ్డి, ఆప్ ఎంపి సంజయ్‌సింగ్, ఆ పార్టీ నేతల్లో ఒకరైన గౌతం మల్హోత్రాలపై ఈడీ కొత్తగా మరిన్ని అభియోగాలు మోపింది. లిక్కర్‌స్కాంలో కీలకమైన సౌత్ గ్రూప్‌కు సంబంధించి రూ. వంద కోట్లకు పైగా ముడుపులకు సంబంధించిన ఆధారాలు తమకు దొరికాయని ఈడీ కోర్టుకు తాజాగా సమర్పించిన ఛార్జిషీట్‌లో వెల్లడించింది. లిక్కర్ స్కాంలో సౌత్ గ్రూప్‌లో కవిత దంపతులు కీలకంగా వ్యవహరించారని, వీరికి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆయన తనయుడు రాఘవరెడ్డి సహాఇతరులు సహకరించారని ఇడి పేర్కొంది. సౌత్‌గ్రూప్ నుంచి ఆప్ నేతలకు వెళ్లిన వంద కోట్ల రూపాయలకు పైగా ముడుపుల వ్యవహారం,దీనికి సంబంధించిన నగదు బదలాయింపు అంతా హవాలా రూపంలో జరిగిందని ఇడి వెల్లడించింది. దీంతో పాటు ఈకేసులో భూముల కొనుగోలు అంశాన్ని కూడా ఈడీ తన ఛార్జిషీట్‌లో వెల్లడించింది. ఈ స్కాంలో హైదరాబాద్‌కు చెందిన ఛార్టెడ్ అకౌంటెంట్ అరుణ్ రామచంద్ర పిళ్లై, బిఆర్ఎస్ కవితకు బినామిగా వున్నాడని, అతని ద్వారా కవిత లిక్కర్ స్కాంను నడపడంతో పాటు పలు వ్యాపారాలు సాగించారని ఈడీపేర్కొంది. లిక్కర్ స్కాంలో వచ్చినలాభాలతో కవిత ఫీనిక్స్ రియల్‌ఎస్టేట్ కంపెనీలో భూములు కొన్నారని ఈడీ ఆరోపించింది. అరుణ్ రామచంద్ర పిళ్లై ద్వారా ఈ భూముల లావాదేవీలు జరిగాయని ఈడీ పేర్కొంది. కాగా లిక్కర్‌స్కాంలో ఇప్పటి వరకు కవితపేరును మాత్రమే ప్రస్తావిస్తూ వచ్చిన ఈడీ అధికారులు తొలిసారిగా ఆమె భర్త అనిల్‌కుమార్ పేరును కూడాఛార్జిషీట్‌లో చేర్చారు. తన భార్యతో కలిసి అనిల్‌కుమార్ స్కాంలో కీలకంగా వ్యవహరించారని ఈడీ ఆరోపించింది. ఈ స్కాం కేసులో సౌత్‌గ్రూప్ నేతల నుంచి ఆప్ నేతలకు అందిన రూ. వంద కోట్లకు పైగా ముడుపులు మనీలాండరింగ్ కిందకు వస్తాయని ఈడీ పేర్కొంది.



సోమవారం మేడే వేడుకల్లో డప్పు కొడుతున్న మంత్రి మల్లారెడ్డి

## ఎపిలో అంతా కుల రాజకీయాలే

### పోలవరం కట్టేది కెసిఆరే: మంత్రి మల్లారెడ్డి

**హైదరాబాద్ (రవీంద్రభారతి), మే 1 ప్రభాత వార్త:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అక్కడ రెడ్డి, కమ్మ, కాపు అంటూ కుల రాజకీయాలు చేయడమే తప్ప ప్రజలపట్ల, వారి సమస్యలపై సోయేలేదని, రానున్న రోజుల్లో ఏపి ప్రజలను పట్టించుకొనేది బిఆర్ఎస్ పార్టీ ≫2

## లక్ష కోట్ల ఆర్ఆర్ఆర్

# కొందరి జేబుల్లోకి



### ఇది వేల కోట్ల కుంభకోణం..

### ప్రభుత్వ ఆస్తిని తెగనమ్మడమే

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్మించిన ఔటర్ రింగ్ రోడ్డును బిఆర్ఎస్ ప్రభుత్వం తెగనమ్ముతుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఔటర్ రింగు రోడ్డు టెండరులో భారీ కుంభకోణం జరిగిందని ఆరోపించారు. ఈ మేరకు మాసాబ్‌టాంక్ మున్సిపల్ పరిపాలన శాఖ కార్యాలయంలో సెక్షన్ అధికారికి ఆర్‌టిఐ ద్వారా దరఖాస్తు అందించారు. ఔటర్ రింగ్ రోడ్డు టెండర్లకు సంబంధిచిన వివరాలుకావాలన్నారు. ఐఆర్‌బి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ లిమిటెడ్‌కు ఇచ్చిన టెండర్లకు సంబంధించిన సమాచారాన్ని అందించాలన్నారు. టెండర్ ప్రక్రియలో పాల్గొన్న కంపెనీలు, టెక్నికల్ బిడ్ అర్హత సాధంచిన కంపెనీల వివరాలు తెలపాలన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి మణిహారంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఓఆర్ఆర్‌ను నిర్మించిందన్నారు. భవిష్యత్తు తరాలకు వేల కోట్ల ఆదాయాన్ని సమకూర్చాలని, అభివృద్ధిని అందించాలని ఓఆర్ఆర్ నిర్మించిందన్నారు. రూ.6696 కోట్లు ఆనాడు ప్రభుత్వం ఖర్చు చేసింది. ఖర్చు చేసిన డబ్బులను తిరిగి రాబట్టుకోవడానికి టోల్ విధానం ప్రభుత్వం తీసుకుని వచ్చిందన్నారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్‌ను ఏర్పాటు చేసి వసూలు చేసి ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి యేటా ప్రభుత్వానికి రూ.750కోట్ల ఆదాయం వస్తుందన్నారు. అలాంటి ఆదాయం ఉన్న ఓఆర్ఆర్‌ను ముంబై సంస్థకు బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టబెట్టిందన్నారు. రూ.7388 కోట్లకు ఐఆర్‌బి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టిందన్నారు. యేడాది రూ.750 కోటున వస్తుంటే రూ.246కోట్లకే ముంబై కంపెనికి కట్టబెట్టిందన్నారు. బంగారు బాతును మంత్రి కెటిఆర్ సంవతసరాలకు ఓఆర్ఆర్‌ను తెగనమ్మారన్నారు. ఆరు నెలల్లో ≫2

చెరువుల్లా కళ్లాలు!



# బస్తాల్లోనే మొలకలు!

### చేతికి అందిన పంట వర్షంపాలు..

### రైతును నట్టేట ముంచిన యాసంగి సేద్యం

### తడిసిన బియ్యం కొనుగోలు చేయని అధికారులు

### వరి, సజ్జ, మొక్కజొన్న, నువ్వుల పంటలకు భారీగా నష్టం

**ప్రభాతవార్త /న్యూస్‌నెట్‌వర్క్**

ఈసారి గతంలో ఎన్నడూలేని విధంగా యాసంగి సేద్యం రైతులను నట్టేట ముంచింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కళ్ల ముందే కల్లాల్లో తడిసి ముద్దయ్యింది. కొనుగోలు కేంద్రాలకు తీసుకువెళ్లిన ధాన్యం ≫2



కామారెడ్డిలో చేరువును తలపిస్తున్న వరి కల్లాలు

కష్టజీవి



కార్మిక దినోత్సవమైనా.. సోమవారం నోయిడాలోని ఇటుక బట్టీలలో పని చేస్తున్న కూలీలు

# కష్టజీవి శ్రమతోనే ప్రపంచంలో సంపద సృష్టి

## మేడే సందర్భంగా సిఎం కెసిఆర్ శుభాకాంక్షలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే1:** కార్మికుల దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక,కర్షక,కూలీలు, వృత్తి పనిచేసేవారు,మొత్తంగా తమ చెమట చుక్కలను రాల్చి జీవనం సాగిస్తూ, పరోక్షంగా సమాజాభివృద్ధిలో భాగస్వాములౌతున్న ప్రతి ఒక కష్టజీవికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు మేడే శుభాకాంక్షలు తెలిపారు. తరతరాలుగా కష్టజీవి శ్రమతోనే ఈ ప్రపంచంలో సంపద సృష్టి జరుగుతున్నదని మహోన్నతమైన విశ్వమానవ సౌదానికి శ్రమజీవుల త్యాగాలే పునాదిరాళ్లను సిఎం కెసిఆర్ తెలిపారు. కార్మిక కర్షక సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నదని సిఎం కెసిఆర్ వివరించారు. కార్మికులకు ప్రమాదం కారణంగా మరణం సంభవిస్తే రూ.6లక్షలు సంబంధిత కుటుంబానికి చెల్లించడం జరుగుతున్నదన్నారు. 2014 నుంచి 2023 వరకు ఇలా మరణించిన కార్మికులకు సంబంధించిన 4001 బాధిత కుటుంబాలకు రూ.223 కోట్లను చెల్లించామని తెలిపారు. ప్రమాదం కారణంగా వైకల్యానికి గురైతే రూ.5లక్షల చొప్పున వైకల్యానికి గురైన 504 మంది కార్మికులకు రూ.8.9 కోట్లను నేటి వరకు చెల్లించామని పేర్కొన్నారు. కార్మిక కుటుంబంలోని ఇద్దరు మహిళా కార్మికులు,వారి ఇద్దరు పిల్లల పెండ్లికి ఒక్కరికి రూ.30,000ల చొప్పున'వివాహ బహుమతి'ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదని సిఎం అన్నారు. 2014 నుంచి 2023 వరకు 46,638 మంది లబ్ధిదారులకు రూ.130 కోట్లు చెల్లించామన్నారు. మహిళా కార్మికులకు రెండు కాన్పుల వరకు రూ.30,000 చొప్పున ప్రసూతి ప్రయోజనాలను అందిస్తున్నామన్నారు. 2014 నుంచి నేటి వరకు 1,01,983 మంది లబ్ధిదారులకు రూ.280 కోట్లను చెల్లించామని సిఎం తెలిపారు. కార్మికులు ఏ కారణం చేతనైనా మరణిస్తే రూ.1 లక్ష మొత్తాన్ని కార్మికుల కుటుంబాలకు చెల్లిస్తున్నారని, 2014 నుంచి 2023 వరకు మరణించిన 35,796 మంది కార్మికులకు రూ.288 కోట్లను చెల్లించామని సిఎం తెలిపారు. కార్మికులపై ఆధారపడిన 1,49,536 మంది లబ్ధిదారులకు రూ.94 కోట్లను చెల్లించామని సిఎం తెలిపారు.

# ప్రవీణ్ థాయ్‌లో అరెస్టు

>> గ్యాంబ్లింగ్ చిప్స్, 92 సెల్‌ఫోన్లు, ఎనిమిది సిసిటివిలను పోలీసులు జప్తు చేశారు. ఈ హోటల్‌లో వంద కోట్ల రూపాయల మేరకు గ్యాంబ్లింగ్ నిర్వహిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అక్కడ గ్యాంబ్లింగ్‌కు అవసరం అయిన పరికరాలను భారత్ నుంచి తెచ్చినట్లు తేలింది. పట్టుబడ్డ నిందితులను అరెస్టు చేసిన థాయ్ లాండ్ పోలీసులు వీరిపై కేసులు నమోదు చేసి విచారణ చేబట్టారు. నగరంలోని సైదాబాద్‌కు చెందిన చీకోటి ప్రవీణ్ గత ఏడాది క్యాసినో నిర్వహణకు సంబంధించి ఐటి విచారణను ఎదుర్కోవడం తెలిసిందే. గోవాతో పాటు శ్రీలంక, నేపాల్ సహా పలు దేశాల్లో క్యాసినోలను నిర్వహించడంలో చీకోటి పేరుగడించగా ఇదే క్రమంలో అతన్ని ఐటి, ఈడీ అధికారులు పలుమార్లు విచారించారు. అప్పటి ఘటనలపై ఐటి విచారణ ఇంకా సాగుతుండగానే తాజాగా థాయ్‌లాండ్‌లో గ్యాంబ్లింగ్ నిర్వహిస్తూ దొరికిపోయిన వారిలో చీకోటి వుండడం సంచలనం రేపింది.

# గడువు నెల పెంపు

>> మల్లారెడ్డి,ఎమ్మెల్సీలు శేరి సుభాష్‌రెడ్డి, నవీన్‌కుమార్, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు అరికెపూడి గాంధీ,మాగంటి గోపీనాథ్,దానం నాగేందర్, మాధవరం కృష్ణారావు,జాజుల సురేందర్,ఆత్రం సక్కు,ఎంఐఎం పార్టీ ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సిఎం ప్రిన్సిపాల్ సెక్రటరీ నర్సింగ్‌రావు, సిఎం కార్యదర్శి స్మితా సభర్వాల్,నవీన్ మిట్టల్, ప్రియాంకవర్గీస్ తదితరులు పాల్గొన్నారు.



మహారాష్ట్ర,గుజరాత్ రాష్ట్రాల అవతరణ దినోత్సవాలను సోమవారం రాజ్‌భవన్‌లో ప్రారంభిస్తున్న గవర్నర్ తమిళిసై. చిత్రంలో మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు తదితరులు

# ఇక రిజర్వాయర్లకు జలకళ

>>విషయాలను అడిగి తెలుసుకున్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనుల పురోగతిపై సమీక్ష అనంతరం మంత్రులు,ప్రజాప్రతినిధులు,ఉన్నతాధికారులతో కలిసి అక్కడే భోజనం చేశారు.

**మేడే సెలవు ఉన్నా హాజరైన ఉద్యోగులు**

కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని... సెలవు ఉన్నప్పటికీ సచివాలయ ఉద్యోగులు విధులకు హాజరయ్యారు. సమీక్షలో జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలు,ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితాసబర్వాల్,నీటిపారుదల, ఆర్థిక శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రజత్‌కుమార్,రామకృష్ణారావు,నీటిపారుదల ఇంజనీర్ ఇన్‌చీఫ్ మురళీధర్,చీఫ్ ఇంజనీర్లు,ఇంజనీర్లు సమీక్షలో పాల్గొన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:01/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 859374
2nd Prize Rs.7000/- 23830
3rd Prize Rs.3500/-
05680 25940 27947 41007 59163
61863 70740 85942 88903 94281
4th Prize Rs.200/-
0043 0324 0965 2230 3664 4007 4051
6121 7236 9590
5th Prize Rs.100/-
0181 0466 0806 1160 3281 3350 6615
8244 8377 8615
6th Prize Rs.50/-
0200 1952 4214 5528 6680 7944 9053
0289 1990 4258 5608 6718 7982 9151
0306 2075 4301 5649 6811 8051 9453
0417 2204 4430 5767 6852 8123 9472
0443 2435 4452 5784 6924 8260 9540
0828 2690 4512 5799 6928 8281 9553
0890 2867 4521 5910 6999 8321 9627
0957 3199 4608 5924 7035 8341 9674
1197 3407 4649 5982 7086 8391 9700
1360 3512 4712 6269 7109 8417 9730
1368 3719 4874 6370 7167 8628
1379 3723 5111 6417 7485 8729
1403 3895 5122 6488 7554 8746
1575 3936 5157 6519 7640 8906
1673 4070 5206 6610 7752 9026

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 164453
2nd Prize Rs.7000/- 80590
3rd Prize Rs.3500/-
09948 16472 28513 34969 67029
77707 81479 92485 94198 97183
4th Prize Rs.200/-
1003 1363 1432 1954 3719 4048 4049
4159 6051 7076
5th Prize Rs.100/-
0588 1620 2450 3524 5042 6412 9214
9327 9921 9970
6th Prize Rs.50/-
0171 2130 3245 5456 6648 8381 9561
0244 2150 3250 5494 6697 8410 9569
0431 2297 3310 5609 7141 8425 9588
0448 2335 3447 5662 7277 8481 9650
0635 2372 3537 5850 7539 8576 9665
0998 2420 4095 6067 7581 8671 9689
1032 2424 4335 6090 7786 9081 9732
1178 2471 4345 6131 7797 9097 9745
1249 2491 4459 6147 7799 9221 9772
1268 2626 4556 6166 7879 9273 9853
1471 2639 4576 6501 7975 9284
1646 2681 4668 6502 8041 9285
1709 2698 5049 6507 8156 9371
1924 2730 5243 6529 8362 9389
1975 2839 5383 6555 8375 9394

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:01/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 488684
2nd Prize Rs.7000/- 71422
3rd Prize Rs.3500/-
01306 52139 59893 63801 67148
78199 84499 84801 94500 94967
4th Prize Rs.200/-
2268 3380 3813 4475 5470 6716 7752
8433 9037 9127
5th Prize Rs.100/-
1801 2396 2651 3493 4245 5086 6515
8095 8208 9058
6th Prize Rs.50/-
0178 2237 3859 5121 5931 7509 9448
0327 2281 4092 5170 6094 7534 9453
0519 2306 4157 5186 6207 7611 9464
0554 2541 4170 5255 6221 7748 9471
0610 2552 4181 5329 6460 7831 9553
0944 2620 4456 5339 6654 7902 9563
1027 2812 4550 5447 6685 8210 9598
1275 2855 4759 5464 6780 8332 9808
1503 2861 4769 5487 7058 8462 9947
1562 3173 4779 5697 7111 8803 9949
1563 3184 4938 5794 7123 8914
1838 3373 4977 5811 7379 8933
1862 3403 5097 5815 7391 9144
2006 3687 5115 5916 7400 9170
2121 3771 5118 5919 7500 9412

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 782209
2nd Prize Rs.7000/- 58870
3rd Prize Rs.3500/-
00853 02102 14657 36531 37838
43564 54886 57925 83992 94911
4th Prize Rs.200/-
0665 2153 3466 3504 5150 5442 5490
7536 9137 9258
5th Prize Rs.100/-
0483 1389 5211 6040 6148 7416 7769
7994 8659 9670
6th Prize Rs.50/-
0017 1282 2754 4965 5662 7248 8598
0069 1300 2840 4987 5728 7331 8836
0096 1330 2995 5003 5911 7351 8850
0105 1794 3201 5025 5972 7414 8852
0149 1857 3280 5056 5988 7556 8945
0184 1862 3517 5095 6024 7568 9132
0285 1872 3568 5105 6198 7707 9213
0533 1885 3660 5138 6208 7789 9330
0698 1944 3782 5158 6264 7985 9709
0962 2091 3926 5432 6462 7990 9778
1018 2179 4554 5454 6482 8083
1021 2201 4611 5476 6616 8258
1150 2353 4647 5586 6745 8423
1189 2652 4736 5621 6997 8481
1224 2706 4883 5651 7126 8546

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:01/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 464668
2nd Prize Rs.7000/- 71715
3rd Prize Rs.3500/-
03352 09675 09792 13400 14398
15100 44843 47463 79724 91205
4th Prize Rs.200/-
0613 0828 1214 1787 2526 3536 4262
4726 6409 9643
5th Prize Rs.100/-
0279 1255 2023 2138 5300 6043 6059
6484 8386 9436
6th Prize Rs.50/-
0015 1325 3224 4312 5991 7985 9012
0028 1534 3294 4595 6145 7991 9340
0072 1564 3375 4617 6232 8027 9519
0189 1577 3444 4727 6359 8187 9685
0198 1734 3447 4822 6383 8188 9721
0204 2039 3637 4877 6518 8207 9801
0272 2140 3690 5330 6634 8446 9871
0312 2228 3778 5446 6996 8470 9921
0327 2485 3806 5489 7005 8488 9976
0405 2548 3874 5692 7109 8619 9979
0498 2714 4055 5770 7143 8690
0837 2908 4119 5884 7150 8736
0864 2913 4185 5904 7263 8746
1067 3005 4211 5932 7290 8878
1078 3205 4239 5963 7587 8938

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 132672
2nd Prize Rs.7000/- 50101
3rd Prize Rs.3500/-
05646 33216 49391 53271 55904
57256 62797 79520 90789 97137
4th Prize Rs.200/-
0096 0641 1975 3784 3980 4240 6644
7725 8973 9399
5th Prize Rs.100/-
2772 4595 4775 4798 6969 7232 7278
7656 8420 8507
6th Prize Rs.50/-
0030 1643 3643 4560 5725 7765 9014
0237 1775 3655 4568 5727 8182 9052
0267 1789 3677 4569 5846 8189 9214
0306 2062 3701 4588 6135 8248 9271
0310 2422 3753 4694 6195 8375 9404
0392 2500 3754 4822 6275 8502 9743
0428 2692 3836 4835 6377 8530 9831
0439 2724 3862 5288 6450 8638 9898
0650 3026 3879 5290 6483 8650 9935
0928 3041 4066 5325 6486 8694 9987
1133 3136 4180 5391 6555 8849
1134 3170 4365 5545 6680 8857
1158 3360 4446 5587 7274 8867
1564 3597 4520 5682 7581 8929
1576 3603 4557 5692 7736 8950

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:01/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 349978
2nd Prize Rs.7000/- 73832
3rd Prize Rs.3500/-
10905 15254 37183 48422 50647
61018 61074 62035 65633 89084
4th Prize Rs.200/-
1671 3475 3702 4404 4593 5089 7732
8808 9333 9771
5th Prize Rs.100/-
1278 2041 2117 2623 2910 6301 6888
8052 9010 9487
6th Prize Rs.50/-
0001 1139 2619 4109 5237 7160 8918
0010 1279 2889 4251 5348 7238 9057
0110 1312 3076 4271 5582 7281 9082
0164 1349 3081 4573 5894 8006 9157
0187 1492 3140 4729 5937 8009 9259
0191 1539 3158 4774 6001 8019 9348
0231 1581 3200 4792 6191 8097 9555
0340 1601 3235 4824 6214 8160 9617
0463 1774 3259 4883 6387 8246 9791
0549 1856 3360 4944 6433 8327 9807
0590 2056 3466 4957 6728 8366
0742 2084 3565 5045 6835 8445
0776 2112 3596 5078 6894 8457
0852 2211 3621 5086 6951 8536
0980 2605 3845 5136 7145 8666

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 447768
2nd Prize Rs.7000/- 35151
3rd Prize Rs.3500/-
04736 14918 15395 20211 29770
30870 40576 67783 70737 80834
4th Prize Rs.200/-
0505 1105 1508 2542 2970 4265 5983
8133 9144 9541
5th Prize Rs.100/-
1099 2764 4758 5400 5598 6059 6960
8347 9168 9960
6th Prize Rs.50/-
0172 1413 3010 4649 5883 7497 9208
0204 1774 3056 4717 5925 7759 9363
0212 1873 3122 4819 5990 7787 9376
0235 1878 3167 4876 6105 7893 9381
0290 1890 3186 5022 6121 8049 9444
0377 2083 3220 5033 6441 8082 9821
0493 2111 3302 5154 6658 8120 9855
0548 2165 3667 5221 6824 8201 9891
0806 2269 3770 5225 6895 8266 9944
0906 2278 4003 5232 6949 8424 9974
0927 2482 4033 5245 6976 8477
1102 2552 4468 5338 7135 8600
1154 2627 4515 5473 7209 8625
1181 2822 4554 5768 7409 8792
1316 2867 4623 5776 7453 9186

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:01/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 173348
2nd Prize Rs.7000/- 57463
3rd Prize Rs.3500/-
12799 23027 25110 31097 32113
38813 41141 62007 86743 97291
4th Prize Rs.200/-
1942 5185 6200 7520 8096 8564 8652
8688 9122 9936
5th Prize Rs.100/-
1199 1985 2824 3749 4104 4817 5842
8304 9158 9967
6th Prize Rs.50/-
0283 2873 4202 5481 6504 7809 9009
0462 2875 4250 5600 6548 7821 9013
0685 2931 4306 5605 6715 7861 9126
0735 3069 4365 5911 6821 7874 9403
0752 3172 4388 5916 6946 7909 9463
1319 3307 4515 6084 7012 8012 9582
1517 3330 4772 6085 7024 8022 9787
1709 3332 4847 6130 7036 8129 9828
1855 3559 5028 6135 7073 8208 9957
1866 3632 5121 6165 7124 8238 9963
2161 3798 5169 6183 7145 8248
2214 3831 5296 6255 7599 8249
2359 3927 5343 6339 7732 8349
2637 4057 5416 6375 7740 8411
2857 4119 5437 6492 7807 8838

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 647205
2nd Prize Rs.7000/- 42308
3rd Prize Rs.3500/-
14938 27483 34339 40905 46019
52406 59358 61064 75262 87097
4th Prize Rs.200/-
2073 2525 4570 5652 6092 6830 7160
7758 8010 9701
5th Prize Rs.100/-
2428 3169 4242 4450 5556 5709 7581
8117 8638 9457
6th Prize Rs.50/-
0096 1969 3579 4773 6546 7868 9178
0186 1971 3594 4806 6944 7934 9196
0434 2024 3632 4932 6949 8116 9238
0542 2388 3670 5009 7111 8190 9397
0632 2511 3900 5079 7134 8297 9436
0844 2554 3998 5135 7203 8308 9444
0961 2724 4029 5197 7223 8360 9503
0985 2739 4031 5229 7421 8375 9687
1041 2894 4034 5369 7479 8415 9905
1174 2925 4326 5421 7508 8458 9954
1254 3042 4440 5448 7520 8792
1281 3136 4474 5533 7539 8797
1326 3267 4524 5947 7543 8875
1406 3334 4568 6155 7661 9006
1802 3407 4732 6412 7717 9041

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:01/05/23

DAY - SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 139229
2nd Prize Rs.7000/- 41602
3rd Prize Rs.3500/-
17700 28108 28824 39442 41224
52136 63743 74524 85413 96534
4th Prize Rs.200/-
0757 0982 1090 4295 7652 8426 8749
9036 9269 9827
5th Prize Rs.100/-
0055 2295 3312 3380 3660 4666 4770
6147 7167 8894
6th Prize Rs.50/-
0060 1529 2474 4186 5834 7354 8856
0073 1566 2524 4250 6022 7413 8955
0094 1633 2534 4404 6046 7430 9039
0126 1635 2591 4484 6307 7441 9184
0245 1789 2625 4493 6336 7824 9320
0295 1835 2779 4630 6550 7846 9465
0316 1880 2850 4681 6572 7850 9514
0504 1935 3186 4739 6784 7929 9579
0613 1954 3431 4782 6804 7956 9851
0619 2049 3625 4912 6848 8212 9984
0777 2052 3642 5050 7267 8406
0883 2132 3800 5209 7284 8647
1024 2304 3864 5333 7304 8722
1338 2332 4004 5424 7314 8723
1340 2407 4171 5500 7331 8838

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 638816
2nd Prize Rs.7000/- 73157
3rd Prize Rs.3500/-
16632 27121 38236 38987 49331
51950 62408 73540 84545 95680
4th Prize Rs.200/-
2058 3630 3965 4238 6474 6596 7514
7730 8621 9003
5th Prize Rs.100/-
0535 0599 2125 3024 3763 5376 6825
6949 7358 7515
6th Prize Rs.50/-
0000 1520 3122 4519 5974 7403 8748
0054 1593 3443 4565 5987 7457 8776
0245 1615 3500 4781 6254 7598 8783
0541 1812 3583 4824 6430 7613 8989
0612 1902 3728 4934 6653 7656 9260
0711 2287 3921 5381 6665 7895 9332
0790 2490 4007 5536 6673 7969 9336
0808 2558 4022 5564 6747 7970 9682
0854 2560 4098 5622 6789 8079 9697
0950 2599 4126 5703 6858 8143 9963
1021 2634 4323 5741 6932 8154
1035 2654 4353 5776 6995 8298
1112 2865 4365 5867 7000 8470
1240 3049 4386 5889 7009 8649
1476 3070 4396 5897 7020 8705

# లక్ష కోట్ల ఆర్ఆర్ఆర్ కొందరి జేబుల్లోకి

>> దిగిపోయే ముందు ప్రభుత్వం ఓఆర్ఆర్‌ను అమ్ముకున్నారన్నారు. అంబేద్కర్ సిద్ధాంతాల గురించి ఉపన్యాసం ఇచ్చి, 24 గంటలు తిరగకముందే మరిచారన్నారు. గత 20 సంవత్సరాలలలో ఎమ్మెల్యేలు, ఎంపిలను సచివాలయానికి రాకుండా అడ్డుకోలేదన్నారు. టోల్‌కు సంబంధించిన టెండరు ప్రక్రియలో పాల్గొన్న కంపెనీల వివరాలు ఆర్‌టిఐ ద్వారా అడిగేందుకు వెళ్లే అడ్డుకున్నారన్నారు. హెచ్‌ఎండిఎ కార్యాలయం ఇంకా షిఫ్ట్ కాలేదన్నారు. సచివాలయం షిఫ్ట్ అయిందని సమాచారం ఇచ్చారని, కానీ అరవింద్‌కుమార్ ఇక్కడ లేదు, అక్కడ లేదు. మరి కెసిఆర్ ఫాంహౌజ్‌లో ఉన్నాడా అంటూనప్రశ్నించారు.నయా తెలంగాణ ఈడి అమీన్‌ను సచివాలయంలో గొయ్యి తీసి పాతిపెడతారన్నారు. లక్ష కోట్ల రూపాయల విలువైన ఓఆర్ఆర్‌ను అమ్ముకున్నారని అన్నారు. ఇది వేల కోట్ల కుంభకోణం అని, ఇది ప్రభుత్వ ఆస్తిన తెగనమ్మడమేనని, ఈ దోపిడి వెనుక కెసిఆర్ ఉన్నారన్నారు. పోలీసులుతో రాజ్యాన్ని నడుపుతున్నారన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కావడం లేదన్నారు. దీనిపై విచారణ సంస్థలకు ఫిర్యాదు చేస్తామని, న్యాయస్థానం తలుపుతట్టనున్నట్లు తెలిపారు. మంత్రి కెటిఆర్‌ను జైల్లో పెట్టేంత వరకు పోరడతామని, బిఆర్ఎస్‌ను ప్రజలు బొంద పెట్టే రోజు దగ్గర్లోనే ఉందన్నారు. పరిపాలన భవనంలోకి ఎంపికి అనుమతి ఎందుకు అన్నారు. అధికారంలోకి వచ్చిన మరుక్షణమే మొత్తం టెండర్లపై విచారణ చేయిస్తామని, ఎవరికి వదిలే ప్రసక్తే లేదన్నారు.

# ఎపిలో అంతా కుల రాజకీయాలే

>> కెసిఆర్ మాత్రమేనని, పోలవరం కట్టేది, విశాఖ ఉక్కును కాపాడేది దమ్ము ఆయనకే ఉందని ఈరోజు కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధానమందిరంలో జరిగిన మే డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర కార్మిక ఉపాధికల్పనా నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రి చామకూర మల్లారెడ్డి... కెసిఆర్ ఆశయాలు, పట్టుదల, స్ఫూర్తితోనే చరిత్రలో కలకాలం నిలిచిపోయేలా తెలంగాణలో కాళేశ్వరం, యాదాద్రి, డా. బి.ఆర్.అంబేద్కర్ నూతన సచివాలయం లాంటి చారిత్రాత్మక కట్టడాలను నిర్మించారని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రమేర్పడక ముందు ఇక్కడ నుండి కార్మికులు బతుకుతెరువు కోసం వివిధ రాష్ట్రాలు, ఇతర దేశాలకు వలస పోయేవారని, కానీ నేడు రాష్ట్రం అన్నిరంగాల్లో అభ్యున్నతి సాధించి దేశంలోనే నంబరు వన్‌గా తీర్చిదిద్దడంతో దేశవిదేశాల నుండి ఎన్నో పెట్టుబడులు, పరిశ్రమలు, మల్టీనేషనల్ కంపెనీలు రాష్ట్రానికి తరలిరావడంతో కార్మికులు, ప్రతిభావంతులు మన రాష్ట్రంవైపే చూస్తూ వలస వస్తున్నారన్నారు. కార్మిక పక్షపాతి అయిన కెసిఆర్ కార్మికుల కోసం ఎన్నో కారక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్నివిధాల కాపాడుతున్నారని ఆయా వివరాలను సవివరంగా తెలుపుతూ కెసిఆరే తమ నాయకుడుగా పలు రాష్ట్రాల ప్రజలు, కార్మికులు కోరుకుంటున్నారన్నారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ దేశంలోని పబ్లిక్ సెక్టార్లను అమ్మివేస్తూ, పెట్రోలు, డీజిల్‌తోపాటు గ్యాస్ తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెంచేసి ఆదానీవంటి కార్పొరేట్ వ్యక్తులు శక్తులకు దేశసంపదను దోచిపెటుడుతున్నారని దుయ్యబడుతూ కార్మికుల ఉసూరు ఆయనకు తగులకమానదని ఎద్దేవా చేశారు. గత మూడు సంవత్సరాలు కొవిడ్-19 మహమ్మారి కారణంగా ఎంతోమంది కార్మికులు ఎన్నో ఇబ్బందులు, సమస్యలు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం వారిని అన్నివిధాల తప్పక ఆదుకొంటుందని భరోసానిస్తూ కార్మికశాఖలో 18వేల కోట్లున్నాయని, కార్మికుల కోసం కార్మిక భవనాలతోపాటు వారి పిల్లలకు పాఠశాలలు, ఆస్పత్రులు ప్రత్యేకంగా నిర్మించేందుకు ప్రభుత్వం కృషిచేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్, క్రీడాశాల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కార్మికులకు మంచిరోజులు వస్తున్నాయని, ముఖ్యమంత్రి కెసిఆర్ నూతన తెలంగాణ సచివాలయంలో అడుగిడుతూనే సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న క్రమబద్దీకరణ ఫైల్‌పై తొలి సంతకం చేసి 40 విభాగాలలో 5544మంది కాంట్రాక్టు ఉద్యోగల కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. నేడు రాష్ట్రంలో కార్మికులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన వివరించారు. చివరిగా మంత్రి మల్లారెడ్డి తదితర అతిథుల చేతులమీదుగా వివిధ కేటగిరీల్లోని ఉత్తమ కార్మికులకు అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లు కార్మికులతో దప్పులు వాయిస్తూ మే డే వేడుకలకు విచ్చేసిన ఆహుతులను, కార్మికులను ఉత్తేజపరుస్తూ ఉర్రూతలూగించారు. ఈ కార్యక్రమంలో వాటర్‌వర్క్స్ ఎండి దానకిషోర్, కార్మికశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ తదితర అధికారులు పాల్గొన్నారు.



హైదరాబాద్‌లో సోమవారం కొత్త సచివాలయం వద్ద రేవంత్‌రెడ్డిని అడ్డుకుంటున్న పోలీసులు

# కొత్త సచివాలయం వద్ద రేవంత్‌రెడ్డిని అడ్డుకున్న పోలీసులు

**హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త:** కొత్త సచివాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించిన టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పోలీసులు అడ్డుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్డులో అక్రమాలు జరిగాయని సచివాలయంలోకి వెళ్లేందుకు యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, రేవంత్‌రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఔటర్‌రింగ్ రోడ్డు 30 సంవత్సరాల కాంట్రాక్టు ఇచ్చిన అంశంలో భారీగా అక్రమాలు జరిగాయని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తాను మున్సిపల్, హెచ్‌ఎండిఎ అధికారులను కలిసి సమాచార హక్కు కింద దరఖాస్తు చేయడానికి వెళ్తున్నామని చెప్పిన రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఒక ఎంపిగా ప్రత్యేకంగా అనుమతి ఏమిటని ప్రశ్నించారు. పోలీసులు ఆపడం అప్రజస్వామికం అన్నారు. నేనొక్కడిపే వెల్లి అధికారులను కలుస్తానని చెప్పానన్నారు. కెసిఆర్, కెటిఆర్ ఓఆర్ఆర్‌ను తెగనమ్ముకున్నారు. రోడ్డుపైనే నన్నున్న అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు.

## వారం - వర్జ్యం

**2-5-2023 మంగళవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
ద్వాదశి రా.09-44; ఉత్తర సా.06-25
వర్జ్యం తె.03-20 ల 04-02
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వృథా ఖర్చులను నియంత్రిస్తారు. శుభ కార్యాలకు అనుకూల సమయం.

**వృషభం:** విద్యార్థులకు పరీక్షా సమయం. రుణాలు లభిస్తాయి.

**మిథునం:** ప్రయాణాల్లో జాగ్రత్తలు పాటించండి. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలు. విదేశీ వస్తువులు కొనుగోలు.

**సింహం:** వ్యాపారులకు సమస్యలు అధికం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**కన్య:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తికరం. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**తుల:** ఆకస్మిక ధన ప్రాప్తి. మిత్రులతో స్వల్ప విభేదాలకు ఆస్కారం. ప్రయాణ సూచన.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. వృథా ఖర్చులుంటాయి.

**ధనుస్సు:** దూర దేశ ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థిక సమస్యలుంటాయి.

**మకరం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. చిరకాల కోరిక తీరుతుంది.

**కుంభం:** ముఖ్యమైన పనులు పూర్తి ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**మీనం:** దేశ సంచారం చేస్తారు. ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు లాభం.

**- పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఇద్దరూ కోరుకుంటే.. వెంటనే విడాకులు!

>> కొన్ని షరతులతో తప్పనిసరి నిరీక్షణ గడువును ఎత్తేయొచ్చు అని రాజ్యాంగ ధర్మాసనం తన తీర్పులో పేర్కొంది. కుటుంబ న్యాయస్థానాలకు రిఫర్ చేయకుండానే సుప్రీం కోర్టు నేరుగా విడాకులు మంజూరు చేసే అంశంపై పలు పిటిషన్లు దాకలయ్యాయి. 2016 జూన్ 29న ఈ పిటిషన్లను ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ చేసింది. యేళ్ల పాటు విచారణ జరిపిన రాజ్యాంగ ధర్మాసనం గతేడాది సెప్టెంబర్‌లో తీర్పును రిజర్వ్ చేసింది. సోమవారం దానిని వెల్లడించింది. 1955 హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13బి ప్రకారం పరస్పర అంగీకారంతో విడిపోవాలనుకున్నాసరే వెంటనే విడాకులు మంజూరు చేయకుండా కనీసం 6 నెలలు వేచి చూడాలన్న నిబంధన విధించారు. ఆ ఆరు నెలల సమయంలో విడిపోవాలనుకున్న దంపతులు ఓవేళ మనసు మార్చుకొని కలిసి జీవించేందుకు నిర్ణయించుకునేందుకు వీలు కల్పించాలనే ఉద్దేశంతో ఆ నిబంధన విధించారు.

# బస్తాల్లోనే మొలకలు!

>> బస్తాలు వర్షంలో తడవడంతో మొలకలు వచ్చాయి. పెట్టుబడి, శ్రమ మొత్తం నష్టపోవడంతో రైతులు దీనావస్థలో ఉన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపిస్తామని మంత్రులు కొందరు హామీ ఇచ్చినా అవి అమలు కావడం లేదు. కొనుగోలు కేంద్రాలతో పాటు కల్లాలు, రోడ్లపై ఆరబోసిన ధాన్యం కుప్పలపై టార్పాలిన్లు తొలగించేందుకు రైతులు సాహసించడం లేదు. ఏక్షణంలో వర్షం కురుస్తుందో తెలియని పరిస్థితి నెలకొంది. సజ్జ, మొక్కజొన్న, నువ్వులు, మామిడి, కూరగాయల పంటలకు భారీగా నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం వరుసగా కురుస్తున్న వర్షాలకు తడిసిపోవడంతో మొలకలు వస్తున్నాయి. వరంగల్ జిల్లాలో భారీ వర్షాలు అన్నదాతల వెన్ను విరిచాయి. చేతికి వచ్చిన పంట నీటపాలు కావడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. మిరపకాయలు తడిసి ముద్దయ్యాయి. కొనుగోలు కేంద్రాల్లో విక్రయాలు ప్రారంభం కాకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. డోర్నకల్, దంతాలపల్లి, కురవి, నర్సింహులపేట, మరిపెడ రైతులు ధాన్యం బస్తాలపై టార్పాలిన్లు వేసినా ఫలితం దక్కలేదు. భారీవర్షానికి ఈదురుగాలులు తోడుకావడంతో వర్షం నీరు లోపలికి చేరి ధాన్యంలో తేమ చేరింది. పది రోజుల నుంచి రైతులు కొనుగోలు కేంద్రాల వద్దే ఉంటూ ధాన్యాన్ని కాపాడుకునేందుకు శ్రమిస్తున్నారు. నల్గొండ జిల్లాలో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. వర్షం నుంచి ధాన్యం బస్తాలను కాపాడుకునేందుకు శ్రమించడంతోనే సరిపోతోంది. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యం టార్పాలిన్లు కొట్టుకుపోగా రాసుల కింది భాగంలో ధాన్యం నీటమునిగింది. గుండాల మండలం కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధాన్యం నిల్వలను రైతులు తీసుకువచ్చారు. మధ్యాహ్నం సమయంలో ధాన్యాన్ని ఆరబెట్టగా ఒక్కసారిగా సాయంత్రం సమయంలో కురిసిన వర్షంతో ధాన్యం తడిసి ముద్దయ్యింది. అంబాల, బండకొత్తపల్లి గ్రామాల్లోని ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో పెద్ద సంఖ్యలో ధాన్యం బస్తాలు నీటమునిగాయి. రైతులు వారం రోజుల క్రితమే కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చినా కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో రైతుల కష్టం వృధా అవుతోంది. గత వారంలో వరుసగా నాలుగు రోజుల పాటు వర్షం కురిసింది. దీనితో సగం బస్తాలు వర్షానికి తడిసిపోగా, మిగిలిన ధాన్యంలో తేమ చేరింది. దీనితో కొన్ని బస్తాల నుంచి మొలకలు బయటకు వచ్చాయి. ఆత్మకూరు మండలంలో కురిసిన వర్షాలకు చేతికి అందిన ధాన్యం నీటిపాలైంది. నిజామాబాద్ జిల్లా మాక్లూరు మండలంలో వర్షాల తాకిడి ఎక్కువగా ఉంది. అకాల వర్షాలతో చేతికి అందేదశలో ఉన్న ధాన్యం గింజలు నేలరాలాయి. దర్పల్లి మండలం వర్షాలతో రైతులు అనేక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. పంట నూర్పిడి చేయించేందుకు వీలు లేకుండా నీరు చేరింది. దీనితో కోత యంత్రాలు పనిచేయలేని పరిస్థితి నెలకొంది. ఈదురుగాలులో ఆదివారం భారీ వర్షం కురియడంతో మొత్తం ధాన్యం చేతికి అందకుండా పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సిరికొండ, కమ్మర్‌పల్లి, తూంపల్లి, చీమన్‌పల్లి, కల్దుర్కి, దర్పల్లి, బోధన్, ఎడవల్లి, రెంజల్ తదితర ప్రాంతాల్లోని రైతులు అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయారు. ప్రభుత్వం బాయిల్డ్ మిల్లులకు తడిసిన



కరీంనగర్‌లో చెరువును తలపిస్తున్న కళ్లాలు

బియ్యం కొనుగోలు చేసి పంపిస్తామని ప్రభుత్వం ప్రకటించినా అధికారులు అమలుచేయడం లేదు. దీనితో తడిసిన బియ్యాన్ని ఏం చేయాలో తెలియని పరిస్థితితో అన్నదాతలు అయోమయానికి గురౌతున్నారు. మెదక్ జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పట్టినట్లు కనిపించినా ఆదివారం రాత్రి నుంచి మళ్లీ కుండపోతగా కురుస్తున్నాయి. రంగంపేట, సంగాయిపేట, పెద్దశంకరంపేట, శివ్వంపేట, హవేలీఘన్‌పూర్ ప్రాంతాల్లోని చేలల్లో మోకాలి లోతు నీరు నిలిచింది. రైతులు ఈ ప్రాంతాల్లో ధాన్యాన్ని ఆరబెట్టగా వర్షం నీటికి ధాన్యం కొట్టుకుపోయి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. పెద్ద శంకరంపేటలో జొన్న పంటలు నేలకొరిగాయి. నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్గొండ జిల్లాల్లో పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఒక్కొక్క ఎకరాకు సుమారు 50 నుంచి 60 వేల రూపాయలు పెట్టుబడి పెట్టారు. చివరకు పంట చేతికి అందే సమయంలో ప్రకృతి అన్నదాతపై కన్నెర్ర చేసింది. కొందరు రైతులు వర్షాలకు ముందే కొనుగోలు కేంద్రాలకు చేరుకున్నా సకాలంలో కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. ఈలోగా వర్షాలు మొదలయ్యాయి. ప్రతి రోజూ ధాన్యం నిల్వలపై టార్పాలిన్లు కప్పడం, కొంత ఎండ వచ్చినా మళ్లీ ధాన్యాన్ని ఆరబెట్టడం జరుగుతోంది. చాలా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం బస్తాల్లో మొలకలు వచ్చాయి. ప్రభుత్వం తమను ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

#GetYourSelfPlaced®

# First Choice
## For the Brightest of Minds

# GALGOTIAS UNIVERSITY

offers edge to its students with **Top-Notch Placements, World Class Research Environment & Academic Excellence**

₹1.5 CRORE — OpenZeppelin




**Suryansh Pratap**
B.Tech, CSE Student

₹44 LACS — Microsoft



**Guru Prakash Singh**
B.Tech, CSE Student

₹36 LACS — AUTODESK



**Tanishk Merothiya**
B.Tech, CSE Student

₹33 LACS — COMMVAULT



**Sakshi Gaur**
B.Tech, CSE Student

We are committed to **carry forward the vision** of our Visionary Honourable Prime Minister **Shri Narendra Modi Ji** of **making India a Vishvaguru** and the dream of our Dynamic Honourable Chief Minister of Uttar Pradesh **Shri Yogi AdityaNath Ji** for making the **State of UP a truly Global Knowledge Superpower.**

**ADMISSION OPEN 2023-24 for CAREER-FOCUSED UG / PG / Ph.D. DEGREES in**

- Computing Science and Engineering
- Electrical Engineering
- Electronics & Communication Engineering
- Mechanical Engineering
- Civil Engineering
- Design
- Education
- Nursing
- Liberal Education
- Media and Communications Studies
- Law
- Agriculture
- Basic & Applied Science
- Finance & Commerce
- Pharmacy
- Medical & Allied Sciences
- Business
- Hospitality & Tourism
- Polytechnic

GALGOTIAS UNIVERSITY
(Under the Uttar Pradesh Private Universities Act No. 12 of 2019)

For the complete list of programmes offered and to apply online visit:
**https://admissions.galgotiasuniversity.edu.in**
**www.galgotiasuniversity.edu.in**

Scan to know more




Plot No.2, Sector 17-A,
Yamuna Expressway, Greater Noida,
Gautam Buddh Nagar, Uttar Pradesh, India.

**Call @ 0120-4370000,**
**+91-97173 00418, +91-95828 47072**
**+91 99710 26125**

## NAAC A+
Accreditation in First Cycle

This makes Galgotias University the **only private university in Uttar Pradesh** with the **highest NAAC score** and the **second highest amongst state private universities in the entire country** with a NAAC score of 3.37 out of 4 awarded by NAAC in the **First Cycle of NAAC Accreditation.**

## Strategic Location
Galgotias University is located in the **midst of a Commercial/Industrial hub** & is located minutes away from upcoming **Noida International Airport.** The strategic location will help students gain access to opportunities as new investments to the tune of **35 Lakh Crore are planned, which shall create over 25 Lakh jobs in the Greater Noida region alone.**

## Record Breaking Placements
Galgotias University has **broken all previous records** for placements with **800+ recruiters** giving Galgotias students multiple job offers: some of the recruiters are Infosys, Cognizant, Wipro and more.

## Research Excellence & Awards
Galgotias University **Ranked Top 5 in India** as per the Indian Patent office Report for Academic Institutes and Universities, **filled 417 patents**

Galgotias University **Ranked in PLATINUM BAND (GRADE A++)** for **Institution of Academic Excellence** OBE Rankings 2022

Grade PLATINUM BAND A++ OBE RANKINGS 2022

Achieves excellence in quality education, & implementation of the latest teaching-learning methodologies, including the outcome-based education models.

The **Highest Benchmark** of **Academic Excellence, Placements & Research** for **Computer Science Engineering, Mechanical Engineering, Electronics & Communications, Engineering, B.Pharm** and **MBA**

NBA NATIONAL BOARD of ACCREDITATION — ACCREDITED Tier 1

Students who graduate in the above mentioned NBA accredited programmes during the validity period of accreditation will be deemed to have graduated with an NBA accredited degree.

Galgotias University **Ranked #59 in India** (Pharmacy Category) by NIRF (National Institutional Ranking Framework) 2022

**#93** Management **#147** Engineering

## TOP RANKED BY INDIA TODAY

Galgotias University **Ranked#1** in India in Academic and Research Excellence as per India Today - **MDRA Best Universities Survey 2022.**



Galgotias University **School of Law Ranked #3** in India in Academic Excellence by **INDIA TODAY-MDRA Survey - July 2022**



Galgotias University has been listed in the Band **"Excellent" for "Innovation & Entrepreneurship Development".** Under University & Deemed to be University (Private / Self Financed) (Technical) in the AIIRA Ranking 2021.

ARIIA — ATAL RANKING OF INSTITUTIONS ON INNOVATION ACHIEVEMENTS

**Ranking#2** in Uttar Pradesh **Ranking#46** in India

**Thank You India!** for **your continuous trust** in us. **Yet another milestone in our glorious success story.**

राष्ट्रीय परीक्षा एजेंसी National Testing Agency

Galgotias University is amongst **top 8 most preferred universities** in the country as per **CUET (Common University Entrance Test) applications.** Galgotias University **received record breaking 399,373 applications.**

School of Business Galgotias University **Ranked#2 in North India by TOP B-Schools Under Private Universities (Zonewise)**

OPEN

Galgotias University has been awarded **IAR-Placement Audit (5 stars) indicating HIGHEST performance capability in placing its students.**

Informerics Analytics & Research

Galgotias University, School of Hospitality & Tourism, India is ranked among the **TOP 50 Best Hospitality and Hotel Management Schools** in the World for 2023 as per CEOWORLD, USA

CEOWORLD Magazine

Galgotias University awarded as the star performing institute in internships with an **All India 6th Rank in AICTE - EduSkills virtual internship programme 2022.**

EduSkills — Nation Building Through Skills

**National Employability Award 2023 (AMCAT Test) for School of Computing Science and Engineering,** Galgotias University on account of students performance being among the top 10% Nationally.


పరిపాలనను అతి కొద్ది మంది చేతులలోను, శాసన నిర్మాణాన్ని అతి ఎక్కువ మంది చేతులలోను ఉంచరాద.

- చార్లెస్ ఇ. హ్యాబ్స్

# అమలు చేయలేని చట్టాలెందుకు?


మాన వ జాతిని పట్టిపీడిస్తున్న ధూమ పానం, మద్యపానాలను పారద్రోలే విషయంలో పాలకులు ఆరాటమే కానీ పోరాటం త్రికరణశుద్ధిగా లేదనే చెప్పాలి. ఈ రెండు వ్యసనాలతో దేశవ్యాప్తంగా ఎన్ని కోట్ల కుటుంబాలు చితికి పోతున్నాయో, రోగగ్రస్తులై మంచానికే పరిమితమై కృంగి కృశించి ఎందరో మరణిస్తున్నారు. చట్టాలు చేస్తున్నారు. ఉపన్యాసాలు ఇస్తున్నారు. కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రకటనల మీద ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ వాటిని త్రికరణశుద్ధిగా అమలు చేసేందుకు ఏమాత్రం ప్రయత్నం చేయడం లేదు.కొందరిని కొంతకాలం మోసం చేయొచ్చు. అందరిని మరికొంతకాలం మోసం చేయొచ్చు.కానీ అందరిని ఎల్లకాలం మోసం చేయాలనుకుంటే అది భ్రమే అవుతుంది. అలా ప్రజలను మోసం చేసి వేధించినవారు ఎందరో చక్రవర్తులు, రాజులు మరెందరో నేతలు చరిత్ర హీనులుగా కాలగర్భంలో కలిసిపోయారు. అలాగే ఎన్నో వ్యయప్రయాసాలకు ఓర్చి ప్రజావసరాలను గుర్తించి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వారి ఆదరాభిమానాలు పొంది, వారి హృదయాల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకున్న నాయకులెందరో ఉన్నారు.మద్యం విషయంలో ఆదాయాన్ని పెంచుకునేందుకు పాలకులు వ్యవహరిస్తున్న తీరు ప్రజాస్వామ్యవాదుల్లో ఆవేదన వ్యక్తమవుతున్నది. మద్యం సరే, సారాను నిషేధించారు. కానీ ఏమాత్రం అమలవుతున్నది? తెలుగు రాష్ట్రాల వరకు తీసుకున్నా, మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉండవచ్చు. కానీ సారా దొరకని గ్రామం లేదు. చీప్ లిక్కర్ పేరుతో రంగులు కలిపిన సారా అమ్ముకుంటూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుకుంటున్నారు. మద్యం పానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే రెండోది పిశాచి. ఇందులో మరోవాదనకు తావులేదు. మద్య పానాన్ని ఆదాయ దృష్ట్యా నియంత్రించలేకపోతున్నారు. ధూమపానం విషయంలో పాలకులు విఫలమవుతున్నారే మోననిపిస్తున్నది. ఊపిరి తిత్తులకేన్సర్, మరెన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువై ఎందరో వైద్యనిపుణుల అధ్యయనంలో తేలింది. ప్రపంచవ్యాప్తంగా నూటయాభై కోట్ల మందికిపైగా ధూమ పానంలో మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబం ధించి ఇరవైకోట్ల మందికిపైగా పొగాకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీలు తాగేవారే అధికం. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. ఇటీవల కాలంలో పదిహేనేళ్లలోపు వయసున్న పిల్లలు కూడా దీనికి అలవాటుపడడం ఆందో ళన కలిగించే అంశం. బీడీ, సిగిరెట్లు తాగేవారి కంటే వారు వదిలే పొగను పీల్చే పక్కనున్నవారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతున్నదని వైద్యనిపుణులే చెబు తున్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకుపైగా ప్రమాదకర విష వాయువులున్నాయని అవి అనేకరోగాలకు కారణాలవుతున్నాయి. అయితే బీడీపరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాదిమందికి బతుకుతెరువు ఇస్తుందనేది కాదన లేని నిజం.అడవుల్లో ఉన్నలక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీరపరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నాలు చేయడం అవివేకమే అవుతుంది. దీంతోవారంతా ఏకమై ఎదురుతిరగడం, వాటికి రాజకీయఒత్తిడి తోడుకావడంతో విరమించుకోవాల్సి వచ్చింది. ఇక బహిరంగప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ పొగాకు ఉత్పత్తుల చట్టం2003 ప్రకారం ఆరోగ్యశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. అయితే బహిరంగ ప్రదేశాల్లో ఏమేమి వస్తాయో వివరించడంలో చట్టంలో లోపాలు చోటుచేసుకున్నాయి. అన్నింటికంటే ప్రభుత్వ నోటీసులో బహిరంగ ప్రదేశాల్లో రోడ్లులేకపోవడం పెద్దలోపం కొట్టొచ్చినట్టు కన్పించింది. దీనికితోడు జరిమానాలు విధించే విధంగా చట్టానికిరూపకల్పన చేశారు. అవి చెల్లించకపోతే ఎవరు ఎలాచర్యలు తీసుకుంటారో స్పష్టతలేదు.ఆ డబ్బు ఎక్కడ జమచేయాలో తెలియని పరిస్థితి. అయితే ఈ ఉత్తర్వులు అమలు చేయడం సాధ్యంకాదని అప్పుడే బీహార్, మహారాష్ట్ర రాష్ట్రాలు తేల్చిచెప్పాయి.ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు గడువును అప్పట్లో పొడిగించుకున్నాయి. చట్టం అయితేచేశారు కానీ అమలుచేసేందుకు అవసరమైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయలేదు. ఏదిఏమైనా దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలు పొగాకు ఉత్పత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దాదాపు నలభైవేల కోట్ల రూపాయలకు పైగా దేశంలో పొగాకువ్యాపారం జరుగుతుందనిఅంచనా. ఇప్పటికీ వేలాది మంది రైతులు పొగాకుపై ఆధారపడి ఉన్నారు.ఒకనాడు పొగాకు సాగును అనేక ప్రోత్సాహాలిచ్చి ప్రభుత్వమే చేయూతనందించింది. పొగాకు రైతుల తోపాటు మరెంతోమంది కూలీలు దానిపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆ కుటుంబాలు వీధిపాలు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపైఉంది.వారికి ముందుగాప్రత్యామ్నాయం చూపించాలి. అవేవీ పట్టించుకోకుండా కాగితాలపై చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు. పాలకులకు చిత్తశుద్ధిఉంటే జీవనోపాధి కోల్పోతున్నవారికి ప్రత్యామ్నాయం చూపిపొగాకు ఉత్పత్తులను,అమ్మకాలను వినియోగాన్ని భూటాన్‌దేశంలో లాగా పూర్తిగా నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది. ధూమపానానికి కొంతవరకైనా ఫుల్‌స్టాప్ పెట్టించినవారవుతారు. అంతేకానీ ఆచరణసాధ్యంకానీ, అమలు చేయలేని చట్టాలుచేస్తే నవ్వులపాలుకాక తప్పదు.

ప్రపంచాన్ని అర్థం చేసుకోవాలనే కోరిక, దాన్ని మార్చాలనే కోరిక ఈ రెండూ మానవ ప్రగతికి ప్రధాన ప్రేరకాలు.



బెర్ట్రాండ్ రస్సెల్

ధనికులను నిర్మూలించినంత మాత్రాన పేదలు అభివృద్ధి చెందుతారనేది ఒట్టిమాట.



అబ్రహాం లింకన్

# ప్రజావాక్కు



### నకిలీ బురద నిజమేనా?

రాష్ట్ర శాసనసభ స్పీకర్‌డిగ్రీ సర్టిఫికెట్‌తోసహా ఇతర సర్టిఫికెట్లు నకిలీవని సమాచార హక్కుచట్టం ద్వారా వాస్తవాలు రాబట్టినట్లు తెలుగుదేశం పార్టీ నేతలు, మీడియా ముందుకు వచ్చారు. అదే విషయం సోషల్ మీడియాలో విస్తృతంగా ట్రోల్ అవుతోంది.గతంలో ఎన్నడూ ఒకశాసనసభ స్పీకర్‌పై ఇలాంటి ఆరోపణలు రాలేదు. స్పీకర్ స్థానం రాజ్యాంగబద్ధమైనది. పవిత్రమైనది. దీనిపై రాష్ట్ర గవర్నర్ విచారించి తగు చట్టబద్ధమైన చర్యలు తీసుకుని స్పీకర్ స్థానం, గౌరవం కాపాడాలి. తప్పు ఎవరు చేసినా శిక్షార్హులే?

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### బెట్టింగ్ మాయలో యువత

వేసవి సెలవుల్లో ఐపిఎల్‌తో దేశమంతా క్రికెట్లో ఊగడం అలవాటే. కానీ ఫాంటసీ ఆప్‌ల రూపంలో బెట్టింగ్ భూతానికి యువత బానిస అవుతుంది. సాక్షాత్ క్రికెట్‌ను నడిపే బిసిసిఐయే ఫాంటసీ ఆప్ డ్రీమ్ 11ను స్పాన్సర్‌గా ఎన్నుకోవడం, విచ్చలవిడిగా మితిమీరిన అడ్వర్టయిజ్‌మెంట్స్‌తో యువత తెలియకుండానే వాటి మాయలో పడిపోతున్నారు. మన తెలుగు రాష్ట్రాల్లో ఫాంటసీ ఆప్‌లు నిషేధించినప్పటికీ ప్రాక్సీ సెట్టింగ్స్ ఉపయోగించి ఆర్థికంగానే కాక మానసికంగా క్షోభపడుతున్నారు. కొంత మంది యువవత ఈ ఆప్‌ల బారిన పడి అప్పులు చేసి, అవి తీర్చలేక ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. మానసికంగా ఎంతో కృంగిపోతున్నారు. చివరకు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే దేశ యువత పెడదారినపడి కుటుంబానికి,సమాజానికిభారంఅయ్యే రోజులు ఎంతో దూరంలో లేవు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని ఫాంటసీ ఆప్స్, బెట్టింగ్‌లను కట్టడి చేయాలి

-దిడ్డి శ్రీకాంత్, జమ్మికుంట

### మంత్రిగారికి ఎన్నికల భయమా?

రాష్ట్రమంత్రి ధర్మానప్రసాదరావు ప్రతి సందర్భంలో అదీ అధికార కార్యక్రమాల్లో కూడా ఓట్లేయాలంటూ ప్రజలను బెదిరించడం పరిపాటి అయింది. ఎప్పుడో సంవత్సరం తర్వాత జరిగే ఎన్నికలకు మంత్రిగారు ఎందుకు అంత కంగారు పడుతున్నారు? సమావేశాలు పెట్టి గేట్లు వేస్తారు. ఎవరైనా గేటు తీస్తే వారిమీద ప్రతాపం చూపిస్తారు! వలంటీర్లను బెదిరిస్తారు. నేతలకు ఇంత దిగజారుడు రాజకీయాలు అవసరమా? ఎన్నికలు అంటే మంత్రిగారికి భయమా? మంత్రులే ఇలా వుంటే పాలన ఎలా ఉంటుందో?

-జి.భారతీదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

### నూతన సచివాలయం

తెలంగాణ రాష్ట్రానికి అన్ని హంగులతో నూతన సచివాలయం నిర్మించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు అభినందనలు. అదే సందర్భంలో అన్నింటిలో వెనుకబడుతున్న ఆంధ్రప్రదేశ్‌కు అక్కడినేతల నిర్వాకంతో రాజధాని కూడా లేని దుస్థితి నెలకొంది. ఈ దుస్థితికి కేంద్ర పెద్దల బాధ్యతారాహిత్యం కూడా ఒక కారణంగా చెప్పాలి. గతంలో అమరావతి రాజధానిగా ప్రధాని శంకుస్థాపన కార్యక్రమానికి అతిధిగా వచ్చిన కేసిఆర్ అమరావతి రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలని ఆశీర్వదించారు.రాజకీయాలు ఎలాఉన్నా బిఆర్ఎస్‌పార్టీ అధినేతగా కెసిఆర్‌అమరావతే రాజధానిగా కొనసాగాలన్న తమ పార్టీ విధానాన్ని ప్రకటించి ఆంధ్రప్రదేశ్ ప్రజల మన్నన చూరగొనాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### విద్యాశాఖపై వింత ప్రయోగాలు

విద్యాశాఖపై ప్రభుత్వాలు వింత ప్రయోగాలు చేస్తూనే ఉన్నాయి.తిలాపాపం తలాపిడికెడు అన్నట్లు జగన్మోహన్‌రెడ్డి ప్రయోగాలు కూడా కొన్ని ఉండడం బాధాకరం. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ప్రాథమిక పాఠశాలలో ప్రజలందరూ కోరుకుంటున్న ఎల్‌కెజి,యూకెజిలతో కూడిన ఇంగ్లీష్‌మీడియం ఎలిమెంటరీ పాఠశాలలో ఎందుకు నెలకొల్పడం లేదు. ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వపాఠశాలలకు పాఠ్యాంశాల్లో, పాఠ్యపుస్తకాల్లో వ్యత్యాసం ఎందుకు కనిపిస్తూ ఉంది? విద్యార్థినీ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలలో వైయుక్తిక బేధాలు ఉంటాయనే విషయం ఎందుకు మరిచిపోతున్నారు. ప్రైవేట్ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలను ఎందుకు ఇమిటేట్ చేయమంటూ ఉన్నారు. మారుతున్న కాలంతో మనమూ మారాలి. విద్యార్థిని విద్యార్థులు అనునిత్యం స్మార్ట్‌ఫోన్లో ఉపాధ్యాయులతో కాంటాక్ట్ అయ్యేలాంటి చర్యలు చేపట్టాలి.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### వేతనాలు పెంచాలి

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య కార్మికులుగా సేవలందిస్తున్న సఫాయి కార్మికుల వేతనాలు పెంచాలి. అలాగే వారు పనులు చేసే క్రమంలో విష పురుగులు కరువొచ్చు లేదా ఏదైనా ప్రమాదం జరగవచ్చు. వీటిని దృష్టిలో ఉంచుకొని వారికి జీవిత బీమా అందచేయాలి. వారి కుటుంబాలను ఆదుకోవాలి. పారిశుద్ధ్య పనులు చేయాలంటేనే చాలా మంది వెనుకాడుతారు. ఆ పనిచేవారికి మాత్రం ఎక్కువ మొత్తంలో వేతనాలు చెల్లించాలి. పారిశుద్ధ్య కార్మికులకు అన్ని వసతులు కల్పించాలి.

-ముక్కపల్లిసాగర్, సిద్ధిపేట జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# రాష్ట్ర విభజన సమస్యలకు పరిష్కారమెప్పుడు?

**విభజన ఉత్పన్నమయ్యే సమస్య పరిష్కారానికి కేంద్రం పదేళ్ల గడువు విధించింది. ఏడాదిలోపు గడువు తీరిపోతుంది. ఈ లోపు సమస్యలన్నీ పరిష్కరించుకోవాలి. పోలవరం విభజన హామీలు, ప్రత్యేక హోదాపై కేంద్ర చర్చ జరపాలి. ఆ చర్చకూడా రాష్ట్ర కేంద్రమైన విజయవాడలోనే జరగాలి. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రత్యేక హోదా రాష్ట్రాభివృద్ధికి కీల కంగా మారింది. విభజన సమయంలో కాంగ్రెస్ ఐదేళ్లపాటు హోదా ఇస్తామంటే, ఐదేళ్లు కాదు పదేళ్లు కావాలని బిజెపికోరింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విద్యాసంస్థలు, ప్రాజెక్టులు ఇలా ఒకటేమిటి నోటికొచ్చినవన్నీ చెప్పింది. దీన్ని రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, వైసిపి ఆహ్వానించాయి.**



కొలనుకొండ శివాజి

రెండువేల పంతొమ్మిది ఎన్నికల తర్వాత అధికార, ప్రతిపక్ష పార్టీలు హోదాను పక్కన బడేశాయి. కోర్టులో అఫిడవిట్ దాఖలు చేయడంతో మరలావైసిపి, టిడిపిహోదా ప్రస్తావన ఎత్తుకున్నాయి. దీంతో హోదా వ్యవహారాన్ని రాజకీయ కోణంలో చూస్తున్నాయి తప్ప రాష్ట్ర ప్రయోజనాల కోణంలో చూడటం లేదు. విభజన ఉత్పన్నమయ్యే సమస్య పరిష్కారానికి కేంద్రం పదేళ్ల గడువు విధించింది. ఏడాదిలోపు గడువు తీరిపోతుంది. ఈ లోపు సమస్యలన్నీ పరిష్కరించుకోవాలి. పోలవరం విభజన హామీలు, ప్రత్యేక హోదాపై కేంద్ర చర్చ జరపాలి. ఆ చర్చకూడా రాష్ట్ర కేంద్రమైన విజయవాడలోనే జరగాలి. ఆంధ్రప్రదేశ్ విభజన అనంతరం ప్రత్యేక హోదా రాష్ట్రాభివృద్ధికి కీలకంగా మారింది. విభజన సమయంలో కాంగ్రెస్ ఐదేళ్లపాటు హోదా ఇస్తామంటే, ఐదేళ్లు కాదు పదేళ్లు కావాలని బిజెపికోరింది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, విద్యాసంస్థలు, ప్రాజెక్టులు ఇలా ఒకటేమిటి నోటికొచ్చినవన్నీ చెప్పింది.దీన్ని రాష్ట్రంలో ఉన్న రెండు ప్రధాన ప్రాంతీయ పార్టీలు తెలుగుదేశం, వైసిపి ఆహ్వానించాయి. 2014లో సిఎంగా ఎన్నికైన చంద్రబాబునాయుడైతే ఏకంగా స్వర్గానికి మెట్టుగా వర్ణించారు. వైసిపి కూడా బిజెపికి వంతపాడింది. కొంతకాలం తరువాత హోదా కాదు ప్యాకేజీ అన్నారు. దీంతో వైసిపి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందేనని పట్టుబట్టి ఆందోళనబాట పట్టింది.కేంద్రం హోదా ఇవ్వడం సాధ్యం కాదని ప్రకటించింది. టిడిపి ఆందోళన బాటపట్టింది. ఈ రెండు పార్టీలూ హోదా విషయంలో బిజెపి ఆడమన్నట్లు ఆడాయి. మినహా రాష్ట్రప్రజల అవసరాలు, ఆర్థికస్థితిగతులపై ఒక నిర్ణయాత్మక వ్యవహారం ఏదీ నడపలేదు.రాష్ట్రం ఆర్థికంగా నష్టపోవడంలోనూ, ఇబ్బందిపడటంలోనూ బిజెపికి కీలకపాత్ర ఉందనడంలో ఏమాత్రం సందేహంలేదు. పూర్తిగా రాజకీయ ప్రయోజనాలు తప్ప ప్రజల ప్రయోజనాలు బిజెపి ప్రభుత్వానికి ప్రధాని మోడీకి పట్టలేదు.ఏ ఎండకాగొడుగు అన్నట్లు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుండా రాష్ట్రప్రజలను నిలువునా మోసం చేసింది. 2014 మార్చిలో జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఎపికి ప్రత్యేక హోదా ప్రతిపత్తి ఇవ్వాలని తీర్మానించారు. హోదా అమలు అసాధ్యం కాదని తేల్చేశారు. 2016 సెప్టెంబర్ 8వ తేదీన అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ యుపిఎ ప్రభుత్వంలో మన్మోహన్‌సింగ్ ఇచ్చిన హామీలను ఎన్‌డిఎ నెరవేరుస్తుందని ప్రకటించారు. హోదావల్ల ఎంత ఆర్థిక లబ్ధి కలుగుతుందో అంతకు సమానమైన ప్రత్యేక ఆర్థికసాయం ఇవ్వాలని నిర్ణయించినట్లూ తెలిపారు.2017 మార్చిలో బుందేల్‌ఖండ్ తరహా ప్యాకేజీ ప్రకటించారు. రాష్ట్రానికి అత్యంత కీలకమైన పోలవరం ప్రాజెక్టు విషయంలో కేంద్రం అడ్డుపుల్ల వేసింది. 2014 మే ఒకటోతేదీన జరిగిన కేబినెట్లో జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారు. పోలవరం ప్రాజెక్టు ఆథారిటీని ఏర్పాటు చేశారు. అప్పటి వరకూ జరిగిన ఖర్చును రాష్ట్ర వాటాగా పరిగణించి అప్పటినుండి కేంద్రం నిధులు వెచ్చిస్తుందని పేర్కొన్నారు. 2020-2011 ఆర్థిక సంవత్సరం నాటికి ప్రాజెక్టువ్యయం 16010కోట్ల రూపాయలుగా ప్రకటించారు.ప్రాజెక్టు వ్యయం ఆయకట్టు అభివృద్ధి, ముంపు బాధితులకు మెరుగైన పరిహారం,తదితరాలన్నీ 203 భూసేకరణ చట్టం ప్రకారం ఎప్పటికప్పుడు పెరుగుతాయని నిర్ణయించారు. 2014 లెక్కల ప్రకారం సవరించిన అంచనాలూ పిపిఏకు పంపాలని కేబినెట్లో తీర్మానించారు. దీని ఆధారంగా సుమారు రూ.54 వేల కోట్లకు ప్రాజెక్టు వ్యయం పెరిగింది. అందులో రూ.34వేల కోట్లు పునరావాసం,



పునర్నిర్మాణం కోసమేనని అంచనా వేశారు. 2017 మార్చి 15వ తేదీన జరిగిన కేబినెట్ సమావేశంలో కేంద్రం నిధులు ఇవ్వదని నిర్ణయించారు. నాలుగేళ్లకూ కలిపి నాబార్డు నుంచి 23,814 కోట్లు తీసుకునేందుకూ అనుమతిచ్చారు. ఇక్కడే కేంద్రం మెలికి పెట్టింది.అప్పటివరకూ జరిగిన ఇరిగేషన్ కాంపోనెంట్‌ను మాత్రమే కేంద్రం భరిస్తుందని తెలిపింది. పునరావాసం, పునర్నిర్మాణం తమ పరిధిలోలేదని, అది రాష్ట్రం పరిధిలోదేనని చెప్పకనే చెప్పేసింది. ఒకవైపు ముంపునకు గురవుతాయని ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపిన కేంద్రం ఆ ఏడుమండలాల్లో ఎంత మంది ఉన్నారు. ఎంత భూమి ఉంది.ఆర్‌అండ్‌ఆర్‌కు ఎంత ఖర్చవుతుంది అనే అంశాలు తెలియకుండా ఉండదు. అయినా పునరావాసం బాధ్యతనుండి తప్పుకుంది.ఈ ప్రాజెక్టులో అతిపెద్ద ఖర్చుఆర్‌అండ్ ఆర్. దీన్ని అప్పటి టిడిపిగానీ, ఇప్పటి వైసిపిగానీ ప్రశ్నించడం లేదు. జూన్ వస్తే వర్షాల సీజన్ మొదలవుతుంది. పునరావాసం పూర్తి చేయకపోతే వందలాదిమంది మరలా వరద ముంపుబారిన పడాల్సివస్తుంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత రాష్ట్రానికి కొత్త రైల్వేజోన్ రావాల్సి ఉంది. పునర్విభజన చట్టం 2014 షెడ్యూలు 13,మౌలిక వసతులు(8)లో రైల్వేజోన్ అంశాన్ని స్పష్టంగా పేర్కొన్నారు. ఐదేళ్ల అనంతరం 2019 ఫిబ్రవరి 27వ తేదీన విశాఖ కేంద్రం సౌత్ కోస్ట్ రైల్వే జోన్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు అప్పటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. కీలకమైన వాల్తేర్ డివిజన్‌ను విడదీసి రాయగడ కేంద్రంగా కొత్త డివిజన్ పెడుతున్నట్లు ప్రకటించారు. నూతన జోన్లో గుంతకల్లు గుంటూరు, విజయవాడ డివిజన్లు మాత్రమే ఉంటాయని వెల్లడించారు. వాల్తేరు డివిజన్లో విశాఖపట్నం మాత్రమే ఉంటుంది. అంతకు మించి ఒక్క అడుగూ ముందుకు పడలేదు.విభజన చట్టంలో పేర్కొన్నఅత్యంత కీలకమైన వాటిల్లో గ్రీన్‌ఫీల్డ్ క్రూడ్ ఆయిల్ రిఫైనరీ, పెట్రోకెమిక్ కాంప్లెక్స్ విభజన చట్టంలో షెడ్యూలు 13లో మౌలిక వసతుల్లో (4)స్పష్టంగా పేర్కొన్నారు.రాష్ట్రంలో ఒక క్రాకర్ యూనిట్ పెట్టాలని నిర్ణయించారు.ఎథెన్,నాఫ్తా, ప్రొఫేస్ గ్యాస్ నిల్వలను ఉపయోగించి దీన్ని నెలకొల్పాలని నిర్ణయించారు. గ్యాస్‌ను రసాయనిక ప్రక్రియలో విభజించి పెట్రో కెమికల్ ఉత్పత్తుల్లా వేర్వేరు అవసరాలకు ఉపయోగిస్తారు. ఇటువంటి వాటిని ప్రపంచవ్యాప్తంగా క్రాకర్ యూనిట్‌గా పిలుస్తున్నారు.రాష్ట్రంలో రూ.32 వేలకోట్లతో ఏడాదికి మిలియన్ మెట్రిక్ టన్నుల కెపాసిటీతో క్రాకర్ యూనిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, కంపెనీలు, ఉపాధి కల్పనా యూనిట్లు అన్నీ కూడా హక్కుగా రావాల్సిఉంది. కేంద్రంలో ఉన్న బిజెపి మాత్రం వాటిని రాజకీయ,వ్యాపార కోణంలో చూస్తూ ఇస్తే ఇస్తాం,లేకపోతే లేదు అనిప్రకటిస్తోంది.దీనిపై ఎవరూ ప్రశ్నించడం లేదు.రాష్ట్రానికి రావాల్సిన చట్టపరమైన హక్కులను సాధించుకోవడం పక్కనబెట్టి వైసిపి,టిడిపి బిజెపితో రాజకీయ డ్రామాలాడుతున్నాయి. 2014-15 ఆర్థిక సంవత్సరంలో సుమారు 16వేల కోట్ల రూపాయల ఆర్థికలోటు ఉందనిలెక్క తేల్చి యేడాదికికొంత చొప్పున తీరుస్తామని కేంద్ర పాలకులు ప్రకటించారు. ఆచరణలో 2014 నుండి ఇప్పటివరకూ సుమారు నాలుగువేల కోట్లు మించి రాలేదు. రుణమాఫీలు, పెన్షన్లు, విద్యుత్ సంస్థల్లో ఆర్థిక వ్యత్యాసాల సర్దుబాట్లు ఇవన్నీకూడా లోటుకాదనీ ప్రకటించారు.రాజ్‌భవన్,హైకోర్టు, సచివాలయం, అసెంబ్లీ భవనాల నిర్మాణాలకు రూ.ఐదువేల కోట్లు కావాలని కోరితే గుంటూరుకు రూ.500 కోట్లు, విజయవాడకు రూ. 500కోట్లు, అమరావతికి రూ.1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారు. వెనుకబడిన జిల్లాలకు బుందేల్ ఖండ్ తరహా ప్యాకేజీ పద్ధతిలో నిధులు ఇస్తామని చట్టంలో పేర్కొన్నారు. వీటి కింద ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలు, రాయలసీమలో నాలుగు జిల్లాలకు కలిపిజిల్లాకు రూ.50కోట్లు చొప్పునయేడాదికి రూ.350 కోట్లు ఇస్తామని వెల్లడించారు. ఇది చట్టంలో పేర్కొన్నఅంశం ఆచరణలో రూ. 1050కోట్లు ఇచ్చారు.అనంతరం హోదా స్థానంలో ప్యాకేజీ ప్రకటించారు.ఇప్పటికీ రాష్ట్రానికి జీవనాడిగా పేర్కొంటున్న పోలవరానికి సంబంధించి సుమారు రూ.3000 కోట్లు కేంద్రం నుండిరావాల్సి ఉంది. అవి పునరావాసం కింద పెట్టినవని, అందువల్ల తాము ఇవ్వలేమనీ కేంద్రం చెబుతోంది. కేంద్రం మంజూరు చేసిన 17 ప్రధాన విద్యాసంస్థలకు సుమారు రూ.9000 కోట్లు రావాల్సి ఉండగా రూ.500కోట్లకు మించి ఇచ్చింది లేదు. కీలకమైన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.1500 కోట్లుఅవసరం ఉందని అంచనా వేస్తే మూడోవంతు కూడా ఇవ్వలేదు. ఉపాధి కల్పనా సంస్థఊసేలేదు.కడప ఉక్కుకర్మాగారం తమ పార్టీ నిర్ణయమని చెప్పిన బిజెపి అనంతరం తప్పుకుంది.దుగరాజపట్నంపోర్టు, కడపలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ప్రకటించి ఆచరణలో సాధ్యంకాదని తెలిపారు. రాష్ట్ర విభజన సమస్యలు పరిష్కారంమవ్వాలంటే రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావాల్సి ఉంది. ●

(రచయిత: ఎఐసిసి సభ్యులు)

# పర్యావరణ సమతౌల్యం పెంపొందించాలి

ముఖేష్ వీరంటి

దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో జనావాసం పెరిగిపోవడంతో నివాసయోగ్యం కోసం అనేక ఆహ్లాదకర మొక్కలు, చెట్లు నరుకుతూ ఆకాశ నిర్మాణాలు చేపడుతున్నారు. భూతాపం పెరిగిపోవడంతో అన్ని దేశాలు గగ్గోలుపెడుతున్నాయి. భూతాపాన్ని నిలువరించి పర్యావరణ సమతౌల్యం పెంపొందించడానికి అనేక చట్టాలు చేశారు. ఈ ప్రపంచ జీవవైవిధ్య సదస్సులో ఐక్యరాజ్యసమితి సమావేశంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు హెచ్చరికలు జారీ చేసింది. గత దశాబ్దకాలంలో భారత్‌లో పలు అడవులు, చిత్తడి నేలలు అంతరించిపోతున్నాయి. ఉత్తరాఖండ్ వరదలు, కేరళ తుఫాన్లు, జన ఆస్తి నష్టం చవిచూశాం.దీన్ని పరిశీలించిన పర్యావరణ శాస్త్రవేత్తలు దేశంలోని చాలా రాష్ట్రాలను హెచ్చరించడం జరిగింది. పలు రాష్ట్రాలు ఆగమేఘాల మీద హరితహారం, పచ్చదనం కోసం మొక్కలు నాటడం, గ్రీన్ చాలెంజ్ చేయడం జరిగింది. ఇది ఒక శుభ పరిణామమే కానీ వేగంగా ఫలితాలు రావాలనే సంకల్పంతో ప్రజలకు తద్వారా జీవ వైవిధ్యానికి ఉపయోగపడే మొక్కలు పెంచడం లేదు. దాని స్థానంలో జీవ వైవిధ్యాన్ని తుంచే మొక్కలు కోనోకార్పస్ లాంటి విషం వేదజల్లే మొక్కలు విరివిగా పెంచుతున్నారు. వీటివల్ల అనేక అనారోగ్య సమస్యలు పొంచి ఉన్నాయని అంతేకాకుండా మానవాళి వినాశనం హేతు మొక్కలుగా వీటికి పేరు అని, ఇవి రాష్ట్రంలో అనేక నగరాల్లో పెరుగుతున్నాయి.శరవేగంగా అభివృద్ధిలోకి వెళుతూ హరితహారం, గ్రీన్‌ఛాలెంజ్‌లతో ఎదుగుతున్న తెలంగాణలో ప్రతి మున్సిపల్ నగరాల్లో ఈ మొక్కలు దర్శనం ఇస్తున్నాయి. శంఖు రూపంలో పచ్చగా,అందంగా ఆకర్షణీయంగా కనిపించే కోనోకార్పస్ మొక్కలు లేదా చెట్లు రహదారుల వెంబడి డివైడర్లలో ఎక్కువగా కనిపిస్తుంటాయి. నగరాల్లో పచ్చదనాన్ని పెంచేందుకు వివిధదేశాలు గుబురుగా పెరిగే ఈచెట్లను ఆదరించాయి.భారత్, పాకిస్థాన్, అరబ్, మధ్యప్రాచ్యదేశాల్లో వేడితాపాన్ని తగ్గించడం కోసం ఈమొక్కలను రహదారులు,గార్డెనింగ్, కమ్యూనిటీ అవెన్యూ ప్లాంటేషన్లలో భాగంగా విస్తృతంగా పెంచారు. కోనోకార్పస్ పర్యావరణ, ఆరోగ్య సమస్యలకు కారణం అవుతోందని వృక్ష పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. ఇవి వేర్లను చాలా లోతుగా దూరంగా వ్యాపింపచేయడంతో భూగర్భజలాలు అంతరించిపోతున్నాయి. అంతేకాకుండా అతి తక్కువస్థాయిలో కార్బన్ డైఆక్సైడ్ పీల్చుకుంటాయి. చిన్నపిల్లలు, వృద్ధులు అనారోగ్యంతో ఉన్నవారు ఈచెట్లగాలి తీసుకున్నా శ్వాసకోశ వ్యాధులు అధికంగావచ్చే ప్రమాదం పొంచిఉంది. ఈ కారణంగా కోనోకార్పస్ మొక్కలపట్ల వ్యతిరేకత ప్రారంభమైనది.కోనోకార్పస్ అమెరికాఖండాల్లోని తీరప్రాంతానికి చెందిన మొక్క.ఇది ప్రధానంగా ఉత్తర అమెరికాలోని ఫ్లోరిడా సముద్ర తీర ప్రాంతంలో పెరిగే మాంగ్రూస్ జాతిమొక్క. వేగంగా,ఎత్తుగా,పచ్చగా పెరుగుతుంది.అరబ్, మధ్యప్రాచ్య దేశాల్లో ఎడారినుంచి వచ్చే దుమ్ము, ఇసుక తుఫాన్లకువేగంగా వీచేవేడి గాలులకు అడ్డుగోడగా పనిచేస్తుందని మొదట్లో ఈ మొక్కలను విస్తృతంగా నాటారు. ఏపుగా ఒక కోన్‌షేప్‌లో పెరుగుతుంది కాబట్టి ఆప్రాంతాలను సందర్శించిన నర్సరీల నిర్వాహకులు, ప్లాంటేషన్ ఎక్స్‌పర్ట్ దీన్ని భారత దేశానికి తీసుకు వచ్చారు.ఇక్కడ ముఖ్యంగా మున్సిపాలిటీలు, అరబ్ ఏరియాల్లో నాటారు.మనప్రాంతానికి చెందిన మొక్కకాదు కాబట్టి ఇది పర్యావరణ సంబంధ దుష్ప్రభావాలను కలిగిస్తుంది. అంతేకాకుండా శ్వాససంబంధ వ్యాధులు,అనేకరకాల ఎలర్జీలకు కోనోకార్పస్ కారణం అవుతుందని ప్రొఫెసర్లు తెలిపారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హరితవనం నర్సరీల్లో కోనోకార్పస్‌ను పెంచవద్దని తెలంగాణ ప్రభుత్వం ఇటీవల లిఖితపూర్వక ఆదేశాలు జారీ చేసింది. వీటిస్థానంలో వేప, గానుగ, ఇతర పూల మొక్కలను పెంచాలని చెప్పారు. ●

# అన్నదాతలను ఆదుకోవాలి

మేకిరి దామోదర్

ప్రకృతి కన్నెర్ర చేసినా, పాలకులు ఉదాసీనత ప్రదర్శించినా నేలతల్లిని, శ్రమను నమ్ముకొని అన్నదాతలు కుటుంబ సమేతంగా రాత్రింబవళ్లు ఆరుగాలం కష్టపడి పంట పండించి భారత జాతికి పట్టెడు అన్నం పెడుతున్నారు. నేడు పంట చేతికి వచ్చే వేళ, అకాల వర్షాలు, వడగండ్ల బీభత్సం మూలంగా రెక్కల కష్టం కళ్లముందే చూస్తుండగానే కొట్టుకుపోతుందని కన్నీరు మున్నీ రై రోధిస్తున్నారు. ఇలా రైతుల పరిస్థితి హృదయ విదారకరంగా మారడంతో వీరు దయనీయస్థితిని అనుభవిస్తున్నారు. దీనికితోడు గత మార్చినెలలో 16నుంచి 21వ తేదీవరకు వడగళ్ల వానలు పెద్దఎత్తున పడ్డాయి. ఆ వేళ ఆయా జిల్లాల్లో ముఖ్యమంత్రి పర్యటించి, ఎకరానికి పదివేల రూపాయల సాయం ప్రకటించారు. వారి ఆదేశాల మేరకు వ్యవసాయశాఖ నాడు 1,30,968 మంది రైతులు, 151,645 ఎకరాల విస్తీర్ణంలో పంటను కోల్పోయినట్లు నివేధించారు. రూ.151 కోట్ల విడుదలకు నిర్ణయం తీసుకుంది. ఈ సాయం బాధితులకు పంపిణీ చేయకముందే, మళ్లీ భారీగా వడగళ్ల బీభత్సం సృష్టించడంతో అన్నదాతలు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇలా అకాల వర్షాలు వరుసగా కురుస్తూ ప్రకృతి సృష్టించే బీభత్సం అన్నదాతల బతుకులపై దెబ్బ మీద దెబ్బ తీయడంతో ముల్లేనక్కపై తాటిపండులా యే యేడాదికి ఆయేడాది దుర్భరంగా మారడం బాధాకరం. ఈ బీభత్సం వల్ల విరిగిన చెట్ల వలన దారి పొడవునా ఇబ్బందులు, విద్యుత్ స్తంభాలు విరిగి పడడం వల్ల పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అంతేకాదు భారీవర్షం వలన కొనుగోలు కేంద్రాల్లో, మార్కెట్ యార్డుల్లో అరకొర వసతుల మూలంగా నీటి ప్రవాహంలో పండించిన ధాన్యం కొట్టుకపోవడం జరిగింది. పిడుగులు పడటంతో మనుషులు, పశువులు చనిపోయారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 27 జిల్లాల్లో విడవకుండా నాలుగు రోజులు ఊహించనిరీతిలో అకాల భారీ వర్షాల విపత్తు నుండి రైతుల పంట ఉత్పత్తులకు రక్షణ కల్పించడం కష్టంగా మారింది. ప్రాథమిక అంచనాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా 27 జిల్లాల్లో సుమారు 2,36,184 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. అందులో అత్యధికంగా 1.60 లక్షల ఎకరాల్లో వరిపైర్లకు నష్టం వాటిలినట్లు వ్యవసాయశాఖ అంచనాకు వచ్చినట్లు తెలుస్తుంది. ఈ అకాల వడగళ్ల వర్షబీభత్సంతో దెబ్బ తిన్న పంటలు వరి,మిరప, అరటి, మొక్కజొన్న, కూరగాయలు, పెసలు,జొన్న, పొద్దుతిరుగుడు లాంటి పంటలకు నష్టం వాటిల్లింది. అలాగే మామిడి,నిమ్మ, బొప్పాయి తదితర పండ్ల తోటలకు నష్టం వాటిల్లింది. ఇదే క్రమంలో పంట నష్టం అత్యధికంగా జరిగిన జిల్లాలు జగిత్యాల, సూర్యాపేట, కరీంనగర్, జనగాం,



పెద్దపల్లి, హనుమకొండ, సిద్ధిపేట, మహబూబ్‌బాద్,వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో అత్యధికంగా, మిగతా జిల్లాల్లో కూడా ఇదే మేర పంటనష్టం జరిగినట్లు తెలుస్తోంది. ఇలా ప్రాథమికంగా తేలడంతో ప్రభుత్వం సమగ్ర సర్వే చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. ఈ యాసంగి సీజన్లోనే అకాల వర్షాలతో రైతులు పంటనష్టం పోవడం రెండోసారి కావడంతో మానవతా దృక్పథంతో వ్యవహరిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం సాయం అందించాలి. కమిటీలు, సర్వేలు, నివేదికల పేరుతో కాలయాపన చేయకుండా వెంటనే క్షేత్రస్థాయిలో సహాయక చర్యలు చేపట్టాలి. పంట దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలి. ఈ నష్టపరిహారం అన్నదాతల కష్టానికి,నష్టానికి పూర్తిస్థాయి లబ్ధి చేకూర్చనప్పటికీ, వారికి కష్టకాలంలో కొంతమేరకు అండగా మేమున్నామనే ధైర్యం ఇచ్చినట్లుగా ఉంటుందని ప్రభుత్వాలు భావించాలి. రైతులు నష్టపోయారు అంటే? ఆ ప్రభావం అన్ని వ్యవస్థలపై, అన్ని వర్గాలపై పడుతుందనేది కాదనలేని నిజం. ఏడున్నర దశాబ్దాల స్వాతంత్య్రం తర్వాత కూడా ప్రతి యేటా ఇలా అన్నదాతలు శ్రమకోర్చి పండించిన పంటను అకాలవర్షాలు నట్టేట ముంచడంతో అప్పులు తీర్చుకోలేక,ఆర్థికభారం మోయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్న దారుణాలు చూస్తున్నాం. ఈ రైతు ఆత్మహత్యలను ఇన్నాళ్ల స్వాతంత్ర్య పాలనలో కూడా ఆపలేమా? దీనికి పాలకుల విధానాల లోపం లేదా ఏదిఏమైనా ముందస్తు ప్రణాళికలు, సహాయక చర్యలతో వీరిని ఆదుకోవాల్సిన విధానాలను ప్రభుత్వాలు మెరుగుపరుచుకోవాలి. వారికి భరోసా కల్పించాలి. ఇలా ప్రకృతి విపత్తుల నుండి అన్నదాతలను ఆదుకోవడానికి ఉద్దేశించిన పంటల బీమా పథకం ఏ దశలోనూ రైతాంగానికి బీమా ఇవ్వలేని పరిస్థితులను ప్రభుత్వం సమీక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ దేశాల్లో ప్రకృతి బీభత్సాల మూలంగా పంట నష్టపోయిన వారికి బీమా రూపంలో తక్షణ సాయం అందిస్తున్న విధానాలను అమలు చేయాలి.పంటల బీమా,మద్దతుధర లాంటికీలక అంశాలపై స్వామినాథన్ మేలిమి సిఫారసులకు ఇకనైనా కార్యరూపం దాల్చాలి. అన్న దాతలు ఏ దశలోనూ నష్టపోకుండా జాతీయ రక్షణ చట్టాన్ని కేంద్రం రూపొందించాలి. పంట నష్టం అంచనాలకు ఉండే పరిమితులైన 33శాతం దెబ్బతింటేనే పరిహారం, నెలల వ్యవధిలోరెండుసార్లు పంటనష్టానికి గురైతే ఒక్కసారి మాత్రమే పరిహారమిచ్చేలా ఉన్న నిబంధనలు సవరించాలి. అన్నదాత భద్రతే ఈ దేశ ఆహార భద్రత అనేలా పాలనసాగాలి.నేడు మనరాష్ట్రంలో అకాల వర్షాలకు నష్టపోయిన అన్నదాతలు ఆందోళన చెందవద్దు. ప్రభుత్వంఅండగా ఉంటుందనే ప్రకటనలతో ఓదార్చడం కాకుండా వెంటనే క్షేత్రస్థాయిలో నష్టం జరిగి వడగండ్ల వరుస బీభత్సాలను అంచనా వేసి అన్నదాతలు అందరికీ తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికా రుల వైఫల్యం లేకుండా పారదర్శకంగా నష్టపోయిన ప్రతి అన్న దాతకు నష్టపరిహారం అందించేలా యుద్ధప్రాతి పదికన చర్యలు చేపట్టాలి.అన్నదాతలకు భరోసా కల్పించి పాలకులు వారి రుణం తీర్చుకోవాలి. అన్నదాతల భద్రత అంటే అది మన భద్రత అని భావించాలి. ●

# కర్ణాటక ఓటర్లకు బిజెపి హామీల కుమ్మరింత

● నిరుపేద కుటుంబాలకు సాలీనా మూడు సిలిండర్లు ఉచితం ● 30వేల కోట్లతో అగ్రిఫండ్, 3వేల కోట్లతో నదులు, చెరువుల్లో పూడికతీత ● మేనిఫెస్టో విడుదల చేసిన బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా



**బెంగళూరు,మే 1:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతాపార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసింది. బెంగళూరులో జరిగిన పార్టీ కార్యక్రమంలో భారీ ఎత్తున హామీలను కుమ్మరించింది. నిరుపేదలందరికీ మూడు వంటగ్యాస్ సిలిండర్లను ఉచితంగా అందిస్తామని వెల్లడించింది. విజన్ డాక్యుమెంట్ పేరిట బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఈ మేనిఫెస్టోను విడుదలచేసారు. ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పలు సమక్షంలో మేనిఫెస్టో విడుదలయింది. మొత్తం 16 వాగ్దానాలు ఇచ్చిన బిజెపి ప్రతి నిరుపేద కుటుంబానికి అరలీటరు నందిని పాలు, ఐదు కిలోల శ్రీ అన్నశ్రీ ధాన్య అంటే చిరుధాన్యాలు నెలవారీ రేషన్‌కిట్లు అందచేస్తామని ప్రకటించింది. ఈ పథకానికి పోషణ పేరు పెట్టింది. కర్ణాటక మిల్క్ సమాఖ్యను అమూల్‌తో విలీనం చేయడంపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు వెల్లువెత్తించిన తర్వాత బిజెపి నందిని పాలగురించి ప్రకటించింది. ఉగాది, గణేశ్ చౌతి, దీపావళి పండుగలకు అందరు నిరుపేద కుటుంబాలకు బిపిఎల్‌కార్డు దారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీచేస్తామని వెల్లడించింది. ప్రతి వార్డులోను అటల్ ఆహార కేంద్రాలను ప్రారంభిస్తామని అందుబాటు ధరల్లో అందరికీ ఆహార ఉత్పత్తులు సరఫరాచేస్తామని వెల్లడించింది. ఆటో, క్యాబ్‌డ్రైవర్లతోపాటు ఉత్పత్తుల డెలివరీ వ్యక్తులకు కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు. హెల్త్‌కేర్‌పరంగా బిజెపి ప్రభుత్వంరా మౌలికవసతులను మరింత పటిష్టంచేస్తామని, మిషన్ స్వాస్థ్య కర్ణాటక ద్వారా నమ్మక్లినిక్‌లు ఏర్పాటుచేస్తామని, వాటన్నింటిలోనూ డయాగ్నస్టిక్ సౌకర్యాలుంటాయన్నారు. ప్రతి వార్డులోను నమ్మక్లినిక్‌లుంటాయన్నారు. సీనియర్ సిటిజన్లకు వార్షిక హెల్త్‌చెకప్‌లుఏర్పాటుచేసామన్నారు. రాష్ట్ర రాజధాని ప్రాంతంగా బెంగళూరును అభివృద్ధిచేస్తామని బెంగళూరు వృద్ధి ఉన్న నగరంగా మరింత తీర్చిదిద్దుతామని వివరించారు. సుబర్‌బన్‌రైల్, రవాణా నెట్వర్క్‌లతో బెంగళూరును డిజిటల్ ఇన్నోవేషన్ డిజిటల్ హబ్‌గా మారుస్తామని బిజెపి ప్రకటించింది. రైతులకు రెట్టింపు రాబడులు తెస్తామని ప్రకటించిన బిజెపి వెయ్యికిపైగా కొత్త ఉత్పత్తి సంఘాలను ఏర్పాటుచేస్తామని, వాటిలో 200వరకూ మత్స్యశాఖలో ఏర్పాటువుతాయన్నారు. ఐదు అగ్రిక్లస్టర్ పరిశ్రమలను ఏర్పాటుచేస్తామని, మూడు ఆహార శుద్ధి పార్కులను రాష్ట్రంలోప్రారంభిస్తామని వెల్లడించింది. మూడువేల కోట్లతో 17 నదుల్లో పూడికతీత, 500 చెరువుల్లో పూడికతీత చేపడతామని వివరించిన బిజెపి రైతులకు ఈ చర్యలు ఎంతోమేలుచేస్తాయన్నారు. 30వేల కోట్లరూపాయలు అగ్రిఫండ్‌గా ఏర్పాటుచేసి కర్ణాటకలోని వివిధప్రాంతాల్లో మైక్రోస్టోరేజ్ సౌకర్యాలను వృద్ధిచేస్తామని వెల్లడించింది. ప్రభుత్వరంగంలో నూరుశాతం ఉద్యోగాల భర్తీ, బిఎంటిసి బస్సులను విద్యుత్ బస్సులుగా మార్చి ఇవి ఛార్జింగ్‌స్టేషన్ల ఏర్పాటు. 1500 కోట్లతో కళ్యాణ్ కర్ణాటక అభివృద్ధి, ఉమ్మడి పౌరస్మృతి అమలు, నిర్వాసితులకు పదిలక్షల ఇళ్లస్థలాలు, కర్ణాటక రెసిడెన్షియల్ వెల్ఫేర్ కన్స్ట్రక్టివ్‌కమిటీని ఏర్పాటు, విశ్వేశ్వరయ్య విద్యాస్కీం ప్రారంభం, 2025 నాటికి 5జి ఇంటర్నెట్ అమలు తెస్తామని, 1800 కోట్లతో వరదనియంత్రణ ప్రణాళిక, కర్ణాటక చిత్రపరిశ్రమకు ఇండస్ట్రీహోదా, మతపెద్దేషాలు అరికట్టేందుకు కర్ణాటక పోలీస్‌శాఖలో ప్రత్యేక విభాగం వంటి వాటిని అమలుచేస్తామని బిజెపి హామీ ఇచ్చింది.



## పరాగ్వే అధ్యక్ష ఎన్నికల్లో శాంటియాగోపే విజయం


**అసన్సియాన్(పరాగ్వే), మే 1:** పరాగ్వేలో నిర్వహించిన అధ్యక్ష ఎన్నికల్లో కన్సర్వేటివ్ కొలరాడో పార్టీ విజయం సాధించింది. ఓట్లలో అన్ని బ్యాలెట్లను లెక్కించిన తర్వాత శాంటియాగో పెనా ఎన్నికయ్యారు. 42శాతం ఓట్లను సాధించినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఆర్థికవేత్తగా పేరున్న శాంటియాగోపేకు ప్రజల్లో మంచి ఆదరణ లభించింది. జాతీయ సంకీర్ణ కూటమి అభ్యర్థిగా పోటీచేసిన ఎఫ్రెయిన్ అలెగ్రేకు 28శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి. దీనితో ఆయన ఓటమిని అంగీకరిస్తున్నట్లు వెల్లడించారు. దక్షిణ అమెరికా దేశంలో సుమారు 70 ఏళ్లపాటు కొనసాగిన రాజకీయ చిత్రాన్ని మొత్తం కొలరాడోపార్టీ మార్చి వేసింది. ఆదివారం అధ్యక్ష ఎన్నికల విజేతను ఒకే రౌండ్ ఓట్ల లెక్కింపులో నిర్ధారణ అయింది. 44 ఏళ్ల పెనా మాట్లాడుతూ కొలరాడో విజయం పట్ల ధన్యవాదాలు తెలిపారు. ఈ విజయం పరాగ్వే ప్రజల విజయంగా చెప్పారు. భవిష్యత్తులో మనం ఎంతోచేయాల్సి ఉందని, ఆర్థికప్రతిష్టంభనను అధిగమించాలని, ఆర్థికలోటును భర్తీచేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఇది కేవలం ఏ ఒక్క వ్యక్తివల్లో లేదా ఒక పార్టీ వల్లనోసాధ్యం కాదని, సమిష్టికృషితోనే సాధ్యమని తెలిపారు. విపక్షనేతగా ఉన్న అలెగ్రేమాట్లాడుతూ ప్రజల అభ్యున్నతికి మా కూటమి ఎంతోచేసిందని, అయితే ఎన్నికల ఫలితాలు ఈక్వెటి వాలదని తేటతెల్లం చేసాయన్నారు. పెరుగుతున్నఆర్థికలోటుభర్తీకి ఆయన ప్రచారంలో అనేక పరిష్కారాలను కూడా సూచించారు.అంతేకాకుండా అవినీతిని సమూలంగా నిర్మూలిస్తామని హామీలు ఇచ్చారు. తైవాన్‌తో ఉన్న సుదీర్ఘ సంబంధాలను కటీఫ్‌చేసుకుని చైనాతో ముందుకుపోతామని ప్రకటించారు. తైవాన్‌తో సంబంధాలున్న 14 దేశాల్లో పరాగ్వే కూడా ఒకటిగా ఉంది. ప్రస్తుతం ఎన్నికైన కొలరాడోపార్టీ తైవాన్, ఇజ్రాయిల్‌దేశాలతో సంబంధాలు కొనసాగించాలని నిర్ణయించింది.

# కర్ణాటక ఎన్నికలు మోడీ కోసం కాదు

## కన్నడ ప్రజల భవిష్యత్తు, శ్రేయస్సుకోసం: తుమకూరు ర్యాలీలో రాహుల్ గాంధీ



**బెంగళూరు,మే 1:** కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు ప్రధాని మోడీ కోసం కాదని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ప్రధాని తన ఎన్నికల ప్రసంగాల్లో 91సార్లు తనను నిందించారన్న వ్యాఖ్యలపై రాహుల్ స్పందిస్తూ కర్ణాటకలో ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ప్రధాని మోడీ కోసం కాదని ప్రజలకు సుస్థిర పాలన అందించే ప్రభుత్వం కోసమని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం కర్ణాటక భవిష్యత్తు కార్యాచరణను ప్రశ్నించిన రాహుల్ ఎన్నికలు ప్రధాని మోడీ కోసమా లేక ప్రజలకు సుస్థిరపాలన అందించడంకోసమా అని ప్రశ్నించారు. కర్ణాటక ఎన్నికల ప్రచారంకోసం కర్ణాటకలో పర్యటిస్తూ కర్ణాటక శ్రేయస్సు,అభివృద్ధి గురించి మాట్లాడటం మాని కేవలం తన వ్యక్తిగతంపై మాట్లాడటం మోడీ అనుసరించిన రాజనీతికి నిదర్శనమని ఎద్దేవా చేసారు. గడచిన మూడేళ్లలో కర్ణాటకకు మీరేం చేసారన్నది చెప్పాలన్నారు. వచ్చే ఐదేళ్లకాలంలో మీరు ఏంచేస్తారన్న అంశాలను స్పష్టంచేయాలని, యువత, విద్య, ఆరోగ్యం రంగాలకు ఏమేమి చేస్తారో చెప్పాలని, అవినీతినిరోధానికి చర్యలు ఏమిటన్నది వివరించాలని రాహుల్ పట్టుబట్టారు. తుముకూరు జిల్లాలో జరిగిన ఎన్నికల సభలో రాహుల్ మాట్లాడుతూ ఈఎన్నికలు మీకోసం కాదు. కర్ణాటకప్రజల భవిష్యత్తు, శ్రేయస్సు కోసమని, కాంగ్రెస్ మిమ్మల్ని 91 సార్లు తిట్టిందని చెప్పారని, కానీ మీరు ఎప్పుడూ కర్ణాటకకు ఏంచేసారో చెప్పలేదని అన్నారు. మీ తదుపరి ప్రసంగాల్లో అయినా కర్ణాటకకు మీరేంచేస్తారన్నది చెప్పాలన్నారు. కర్ణాటకకు ఎప్పుడు పర్యటనకు వచ్చినా మా పార్టీ నాయకులు సిద్ధరామయ్య, డికె శివకుమార్‌లు వారిపనిపైనే మాట్లాడతారని, మా నేతలందరి పేర్లను వల్లిస్తారని, కానీ మీ ప్రసంగాల్లో ఎప్పుడూ మీ ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, మాజీ సిఎం బిఎస్ యెడియూరప్పల పేర్లు ఎందుకు ప్రస్తావించరని ప్రశ్నించారు. ఒకటిరెండుసార్లు మీరు వారిపేర్లను ప్రస్తావిస్తే వారుసైతం సంతోషిస్తారన్నారు. కర్ణాటక ఎన్నికలు ఏ ఒక్క వ్యక్తి కోసమో కాదని, నరేంద్రమోడీ కోసమో కాదని కర్ణాటక ప్రజల భవిష్యత్తు శ్రేయస్సు కోసమని రాహుల్ వెల్లడించారు. 200 యూనిట్లవరకూ ఉచిత విద్యుత్, మహిళలకు గృహలక్ష్మికింద నెలవారీ రెండువేల ఆర్థికసాయం, పదికిలోల బియ్యం ఉచిత పంపిణీ నిరుద్యోగ పట్టభద్రులకు నెలవారీ మూడువేలు, డిప్లొమా హోల్డర్లకు 1500 చొప్పున ఇస్తామని, 25 ఏళ్లలోపు వారికి ఈ నిధి అందుతుందని, మహిళలకు ప్రభుత్వ రంగ రవాణాలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని, సఖిపేరిట ఈ సదుపాయం అందుతుందన్నారు. గడచిన మూడేళ్లలో కర్ణాటకలో భారీ ఎత్తున అవినీతిచోటు చేసుకుంటున్నదని, అన్ని ప్రభుత్వ పనుల్లోను 40శాతం కమీషన్ డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాశ్రేయస్సును మరిచారని, నేతలు తమ శ్రేయస్సును చూసుకుంటున్నారని రాహుల్ ఆరోపించారు. సామాన్య మానవుల జేబునుంచే ఇవన్నీ దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ప్రధానికి ఈ 40శాతం కమీషన్ గురించి తెలియనిది కాదని, అన్నీ ఆయనకు అవగాహన ఉందని, మూడేళ్లపాటు జరిగిన ఈ లూటీపై మీరెందుకు చర్యలు తీసుకోవడంలేదని, మీరు కర్ణాటక ప్రజలకు జవాబు చెప్పాలని రాహుల్ డిమాండ్ చేసారు.



## టోక్యో వర్సిటీ విజిటింగ్ ప్రొఫెసర్‌గా జాక్‌మా

**టోక్యో,మే 1:** చైనా ఇకామర్స్ దిగ్గజం ఆలిబాబా గ్రూప్ సహవ్యవస్థాపకుడు జాక్‌మా టోక్యోకళాశాలలో ప్రొఫెసర్ అవతారం ఎత్తారు. టోక్యో వర్సిటీ పర్యవేక్షణలో నడుస్తున్న కళాశాల పరిశోధన సంస్థలో విజిటింగ్ ప్రొఫెసర్‌గా కొనసాగేందుకు నిర్ణయించారు.సుస్థిరవ్యవసాయం, ఆహార ఉత్పత్తిరంగంలో జాక్‌మా పరిశోధనలకు నాయకత్వం వహిస్తారని టోక్యో వర్సిటీ ప్రకటించింది. జాక్‌మాకు సొంతంగా జాక్‌మా ఫౌండేషన్‌కూడా ఉంది. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు వాణిజ్య, వ్యాపార, పారిశ్రామికరంగాల్లో తన అనుభవాలను వివరించడంతో పాటు వారిని ఉన్నతస్థాయి ఇతీర్చిదిద్దడంలో తన వంతు కృషిచేయడం కూడా ఇష్టమని పేర్కొన్నారు. అంతేకాకుండా కార్పొరేట్ యాజమాన్యం, సృజనాత్మక ఒరవడులను కూడా విద్యార్థులకు బోధిస్తారు. ఇటీవలి టెక్నాలజీ, ఇంటర్నెట్ కంపెనీలపై వేసిన ఉక్కుపాదం పరంగా జాక్‌మాపైనా చైనా ప్రభుత్వం ఉగ్రరూపం ప్రదర్శిస్తోంది. ఆలిబాబా ఫైనాన్షియల్ అనుబంధ సంస్థ యాంట్‌గ్రూప్ భారీ ఐపిఓకు సైతం బ్రేకులు వేసింది. దానితో చైనా ప్రభుత్వ నియంత్రణ సంస్థల తీరుతెన్నులపై ఆయన విమర్శలుచేసారు. షాంఘైలో జరిగిన ఒక సదస్సులోప్రసంగిస్తూ ఆర్థికవ్యవస్థల లోపాలను ఎత్తిచూపించారు. దీనితో ఆంక్షలు వెల్లువెత్తడంతో అత్యంత నిరాడంబరంగా కొన్నేళ్లపాటుకొనసాగారు. చైనాకు వచ్చేముందు విదేశాల్లోనే ఎక్కువ కాలం గడిపారు. ఇపుడు తాజాగా టోక్యో వర్సిటీకి విజిటింగ్‌ప్రొఫెసర్‌గా నియమిస్తున్నట్లు ఆయన నియామకం అక్టోబరు చివరినుంచి అమలుకు వచ్చినా సోమవారంనుంచే ఆయన బాధ్యతలు చేపడతారని వెల్లడించింది. 2019లో స్థాపించిన టోక్యోకళాశాల టోక్యో వర్సిటీకి అనుబంధంగాపనిచేస్తోంది. పరిశోధకులు, విదేశీ సంస్థలు అనుబంధంగా ఉంటాయి. కాలేజ్ డి ఫ్రాన్స్‌కూడా టోక్యో కళాశాలతోకలిసి పనిచేస్తుంది. డిజిటల్ విప్లవంపైనా దేశంలోను, బయటిప్రాంతంలోను ఉన్న తీరుతెన్నులపై అధ్యయనం చేస్తుంది. 2050నాటికి జీవనశైలిలో వచ్చే మార్పులపైనా కూడా పరిశోధనలను జాక్‌మా పర్యవేక్షిస్తారని టోక్యో వర్సిటీ ప్రకటించింది.

## ఏప్రిల్ జిఎస్టీ వసూళ్లు 1.87 లక్షల కోట్లు



**న్యూఢిల్లీ, మే 1:** జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్‌నెలలో 12శాతంపెరిగాయి. వార్షిక పద్ధతిన వృద్ధిచెంది ఏప్రిల్‌నెల వసూళ్లు 1,85,035 కోట్లువరకూ వచ్చాయని కేంద్ర ఆర్థికశాఖ ప్రకటించింది. మొట్టమొదటిసారిగా జిఎస్‌టి స్థూల వసూళ్లు 1.75 లక్షలకోట్ల మార్క్‌ను దాటేసాయి. స్థూల జిఎస్‌టి రాబడులు ఏప్రిల్ నెలలో చూస్తే సిజిఎస్‌టి 38,440 కోట్లు, ఎస్‌జిఎస్‌టి 47,412 కోట్లు, ఐజిఎస్‌టి 89,158 కోట్లు వరకూ వసూలయ్యాయని తెలిపింది. ఐజిఎస్‌టిలో 34,972 కోట్లరూపాయలు దిగుమతి ఉత్పత్తులపైనే వచ్చిందని, సెస్‌రూపంలో 12,025 కోట్లువచ్చిందని ఆర్థికశాఖ వివరించింది. దిగుమతులపైనా సుంకాలరూపంలో 901 కోట్లు వసూలు చేసినట్లు వివరించింది. గత ఏడాది ఇదే నెలలో వచ్చిన వసూళ్లకంటే 12శాతంపెరిగాయని పరోక్షపన్నులబోర్డు వివరించింది. దేశీయ లావాదేవీలు కూడా 16 శాతం పెరిగాయి. వరుసగా రెండోసారి కూడా వసూళ్లుపెరిగాయి. కేంద్రం ఫిబ్రవరిలో 1.49లక్షలకోట్లు వసూలుచేస్తే 1.60 లక్షలకోట్లు మార్చి నెలలో వసూలు చేసింది. తాజాగా 1.87 లక్షలకోట్ల రూపాయలు జిఎస్టీరూపంలో వసూళ్లు చేసిందని ఆర్థికశాఖ వివరించింది.

# ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్‌ను హతమార్చాం

## టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్



**అంకారా, మే 1:** సిరియాలోని ఐఎస్ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్ అల్‌ఖురేషీని తాము హతమార్చామని టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్ ప్రకటించారు. తుర్కిష్ నేషనల్ ఇంటెలిజెన్స్ ఆర్గనైజేషన్ నిర్వహించిన ఆపరేషన్‌లో ఇస్లామిక్ స్టేట్ చీఫ్ చనిపోయాడని ఎర్డోగాన్ తెలిపారు. తమ ఇంటెలిజెన్స్ అతని కోసం ఎంతోకాలంగా వెతుకుతోందని ఆయన పేర్కొన్నారు. ఐఎస్ చీఫ్ హతమైన విషయాన్ని సిరియాలోని స్థానిక ప్రభుత్వ వర్గాలు కూడా ధ్రువీకరించాయి. ఉత్తర సిరియాలోని జందారిస్ పట్టణంలో చేపట్టిన ఆపరేషన్‌లో ఐఎస్ చీఫ్‌ను టర్కీ దళాలు మట్టుబెట్టాయని తెలుస్తోంది. టర్కీ నేతృత్వంలోని రెబెల్స్ ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ యేడాది ఫిబ్రవరి 6న వచ్చిన భూకంపంలో ఆ ప్రాంతం తీవ్రంగా దెబ్బతిన్నది. అయితే, ఐఎస్ చీఫ్ హత్యపై సిరియన్ నేషనల్ ఆర్మీ ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. నేషనల్ ఆర్మీకి రష్యా,ఇరాన్ మద్దతు ఇస్తున్నాయి. సిరియాపై ఆధిపత్యం కోసం నేషనల్ ఆర్మీ ఓవైపు, టర్కీ నేతృత్వంలోని రెబెల్స్ మరోవైపు, ఐఎస్ఐఎస్ ఇంకో వైపున ఇప్పటివరకూ పోరాడుతూ వచ్చాయి. జందారిస్‌లో టర్కీ చేపట్టిన ఆపరేషన్ సందర్భంగా దాదాపు గంటసేపు ఏకధాటిగా కాల్పులు జరిగాయని, ఆ తర్వాత ఓ పెద్ద పేలుడుజరిగిందని స్థానికులు తెలిపారు. ఆ ప్రాంతాన్ని టర్కీదళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ దాడిలో ఐఎస్ చీఫ్ అబుహుస్సేన్ అల్‌ఖురేషీ చని పోయినట్లు తేలింది.అయితే, అతడు తనను తాను ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. **సిరియాలో ఐఎస్ పాత్ర:** అబుహుస్సేన్ అల్‌ఖురేషీ 2022నవంబర్‌లో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థ బాధ్యతలు చేపట్టాడు. అప్పటివరకు ఆ స్థానంలో ఉన్న అబుహసన్ అల్‌హాస్మీ అల్‌ఖురేషీని దక్షిణసిరియాలో చేపట్టిన ఓ ఆపరేషన్‌లో అమెరికా మట్టుపెట్టింది. 2014లో అబుబకర్ అల్‌బాగ్దాదీ నేతృత్వంలోని ఇస్లామిక్ స్టేట్ ఉగ్రసంస్థ ఇరాక్, సిరియాల్లోని కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంది. ఆ తర్వాత అమెరికా చేపట్టిన ఆపరేషన్‌లో భారీగా నష్టపోయింది. మిగిలిన కొద్దిపాటి ఉగ్రవాదులు చెల్లాచెదురయ్యారు. మరోవైపు రష్యా మద్దతుతో సిరియా ప్రభుత్వదళాలు కూడా ఐఎస్ ఉగ్రవాదుల్ని మట్టుపెట్టాయి.



## పోస్టర్లు, ఫ్లెక్సీలు పెడితే ముఖ్యమంత్రి కాలేరు!

### అజిత్‌పవార్ పోస్టర్లపై సిఎం ఏక్‌నాథ్ షిండే

**ముంబయి, మే 1:** పోస్టర్లు, ఫ్లెక్సీలు భారీ ఎత్తున ఏర్పాటుచేసినంతమాత్రాన ఎవ్వరూ ముఖ్యమంత్రి కాలేరని, ఎవరు సిఎం కావాలన్నది ప్రజలే నిర్ణయిస్తారని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే పేర్కొన్నారు. తాము ప్రజలకు సేవలకులమని చెపుతూ విపక్షంలో సీఎం పదవికోసం పోటీ మొదలైందని, తమను తట్టుకోవడం వారివల్ల కాదని ఏక్‌నాథ్‌షిండే సెటైర్లువేసారు. మహారాష్ట్రలో తాజా రాజకీయాల నేపథ్యంలో ప్రకంపనలు కొనసాగుతున్నాయి. రాన్నున కాలంలో ఎన్‌సిపి నాయకుడే మహారాష్ట్ర ముఖ్యమంత్రి అవుతాడని ఎన్సీపీ రాష్ట్ర అధ్యక్షుడు జయంత్‌పాటిల్ వ్యాఖ్యలుచేయడం ఆపై వివిధప్రాం తాల్లో అజిత్‌పవార్ ముఖ్యమంత్రికావాలని కోరుతూ పలు ప్రాంతాల్లో ఫ్లెక్సీలు పోస్టర్లను ఆయన మద్దతు దారులుఏర్పాటుచేయడం జరిగాయి. వీటిపైనే షిండే స్పందిస్తూ పోస్టర్లు, ఫ్లెక్సీలతో ముఖ్యమంత్రి అయితే ఇప్పటికే చాలామంది నేతలు అయ్యేవారన్నారు. అజిత్‌పవార్ బిజెపి హైకమాండ్‌తో చర్చలు జరిపారని, ఎన్‌సిపి రానున్న కాలంలో అతిపెద్ద పార్టీగా అవతరించబోతున్నదని, మహారాష్ట్రను పాలించేది ఎన్‌సిపి నాయకుడేనని, ఎన్‌సిపినుంచే ముఖ్యమంత్రి అవుతారన్న జయంత్‌పాటిల్ వ్యాఖ్యలు ఇపుడు మహారాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. శరద్‌పవార్ నేతృత్వంలో ఎమ్మెల్యేలంతా ఏకం అయ్యారని సిఎం పదవి తమ పార్టీకే ఖాయమని ఆయన వ్యాఖ్యలు చేసారు. అయితే తాను ఎట్టిపరిస్థితుల్లోను పార్టీని మారడం లేదని అజిత్‌పవార్ ఈ పుకార్లను కొట్టివేసారు.

## మ్యూజిక్ మ్యాస్ట్రో రెహమాన్ కచేరి నిలిపివేత



**పూణె, మే 1:** ఆస్కార్ విజేత సంగీతకారుడు ఎఆర్‌రెహమాన్ సంగీత కచేరిని నిబంధనలకు అనుగుణంగా లేదని మహారాష్ట్ర పూణె నగరంలో నిలిపివేసారు. పదిగంటలు తర్వాత ఈ కచేరి నిర్వహించడానికి వీలులేదని ముందుగానే పోలీసులు ఉత్తర్వులు జారీచేసారు. ముందురోజు నిర్వహించిన ఈ కచేరి విడియో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఒక పోలీస్ అధికారి వేదికపైకి వెళ్లి రహమాన్ ఇతర కళాకారులు, నిర్వాహకులను మ్యూజిక్ షో వెంటనే నిలిపివేయాలని, పది గంటలు దాటినతర్వాత అనుమతులు లేవని స్పష్టంచేయడం విడియోల్లో కనిపించింది. మ్యూజిక్‌మ్యాస్ట్రో రెహమాన్ కచేరికి హాజర య్యేందుకు వేలాదిగా అభిమానులు వచ్చారు. పూణెలోని రాజ్ బహద్దూర్ మిల్స్ ఆవరణలో ఈకచేరిని ఏర్పాటు చేసారు. రాత్రి పది గంటలు దాటినందున నిబంధనలమేరకు షో కొనసాగించవద్దని మేం కోరామని పోలీసులు తెలిపారు. మేం సూచించిన నిబంధనలమేరకే వారు కచేరిని నిలిపివేసారని పోలీస్ అధికారులు తెలిపారు. బందర్‌గార్డెన్‌పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సంతోష్‌పాటిల్ మాట్లాడుతూ ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, మేం చేసిన విజ్ఞప్తి మేరకు రెహమాన్ షోను నిలిపివేసారని తెలిపారు.

# రాజద్రోహ చట్టంపై విచారణను వాయిదా వేసిన సుప్రీంకోర్టు

## కేంద్రం అభ్యర్థనతో నిర్ణయం

**న్యూఢిల్లీ, మే 1:** రాజద్రోహ చట్టంపై విచారణను సుప్రీంకోర్టు ఆగస్టు రెండో వారానికి వాయిదావేసింది. ఈ చట్టం పునఃపరిశీలన కీలకదశలో ఉన్నదని, పూర్తి చేయడానికి మరింత గడువు కావాలని కేంద్రం కోరడంతో అందుకు అంగీకరించింది. భారతీయ శిక్షాస్మృతి(ఐపిసి)లోని సెక్షన్ 124ఎ నిబంధనపై కేంద్రం పునఃసమీక్ష ప్రక్రియ ప్రారంభించిందని కేంద్రం తరపున అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి సుప్రీంకోర్టుకు తెలిపారు. ప్రస్తుతం దీనిపై నిపుణులతో చర్చలు కీలక దశలో ఉన్నాయని పేర్కొన్నారు. అవి పూర్తయిన తర్వాత నివేదికను పార్లమెంట్‌కు పంపించనున్నట్లు తెలిపారు. అందువల్ల ఈకేసుపై విచారణను పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తర్వాత చేపట్టాలని అటార్నీ జనరల్ కోరారు. కేంద్ర అభ్యర్థనను పరిగణనలోకి తీసుకున్న చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఈ అంశంపై విచారణను ఆగస్టు రెండో వారానికి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. బ్రిటీష్ కాలంనాటి ఈ రాజద్రోహ చట్టం అమలును నిలిపివేస్తూ గతేడాది మే 11న సుప్రీంకోర్టు చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ చట్టంపై కేంద్రం పునఃసమీక్ష జరిపి తదుపరి నిర్ణయంతీసుకునేంతవరకు అమలును నిలిపివేస్తున్నట్లు పేర్కొంది.అప్పటివరకు సెక్షన్ 124ఎ కింద కొత్త కేసులు నమోదు చేయొద్దని ఆదేశించింది. ఇప్పటికే ఎఫ్ఐఆర్‌లు నమోదైన కేసుల్లోనూ కఠిన చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ అంశంపై ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేయాలని సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ కోరగా..సుప్రీంకోర్టు తిరస్కరించింది. దానికన్నా ముందు ఈ అంశంపై ఐదుగురు సభ్యుల ధర్మాసనం విచారించాల్సి ఉందని తెలిపింది.


# ఢిల్లీ రెజ్లర్ల దీక్షకు నవ్‌జ్యోత్‌సింగ్ సిద్దూ మద్దతు



**న్యూఢిల్లీ,మే 1:** బ్రిజ్‌భూషణ్‌శరణ్‌సింగ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకుడు మాజీ క్రికెటర్ నవ్‌జ్యోత్‌సింగ్ సిద్దూ డిమాండ్‌చేసారు. ఢిల్లీలో ధర్నా చేస్తున్న రెజ్లర్లకు మద్దతు తెలిపిన సిద్దూ బ్రిజ్‌భూషణ్ ఏ తప్పు చేయకపోతే ధైర్యంగా ఎందుకు విచారణ ఎదుర్కొనడంలేదని ప్రశ్నించారు. చట్టం పెద్ద వ్యక్తులకు చుట్టంగా మారుతుందా అని సిద్దూ ప్రశ్నించారు. ఎఫ్ఐఆర్ ఎందుకు ఆలశ్యం అయింది, ఎఫ్ఐఆర్‌ను ఎందుకు బయటపెట్టడంలేదు,అసలు ఫిర్యాదును పోలీసులు పట్టించుకున్నా బ్రిజ్‌భూషణ్‌ను రక్షించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.సోమవారం ఆయన దీక్షాశిబిరాన్ని సందర్శించి రెజ్లర్లకు సంపూర్ణ మద్దతుప్రకటించారు. వారి డిమాండ్లు న్యాయబద్ధ మైనవని వాటిని పరిష్కరించడంలో ఎందుకు తాత్సారం జరుగుతోం దన్నారు. పోక్సో చట్టంకింద నమోదయిన కేసులు నాన్‌బెయిలబుల్ అని అయినా ఇప్పటివరకూ ఎందుకు అరెస్టులుచేయలేదన్నారు. పెద్దవారికి ఒకన్యాయం, బాధితులకుమరో న్యాయమా అని నవ్‌జ్యోత్‌సింగ్ సిద్దూ ప్రశ్నించారు. వారం రోజులుగా రెజ్లర్ల సమాఖ్య చీఫ్‌ను అరెస్టు చేయాలని, ఆయన్ను పదవినుంచి తొలగించాలని భారీ ఎత్తున డిమాండ్లు వివిధ రంగాలనుంచి వస్తున్నా పాలకపక్షం ఎంపి అయినందువల్లనే ఆతడిని అరెస్టు చేయడం లేదని సిద్దూ ఆరోపించారు.

# వివాదాస్పద ఫ్యాక్టరీల చట్టం ఉపసంహారణ

## మేడే వేడుకల్లో సిఎం స్టాలిన్ వెల్లడి



**చెన్నై, మే 1:** వివాదాస్పదంగా మారిన పనిగంటల సవరింపు చట్టాలను ఉపసంహరించుకునేందుకు తమిళనాడు డిఎంకె ప్రభుత్వం నిర్ణయించింది. ఫ్యాక్టరీల సవరణ బిల్లు 2023ను ఉపసంహరిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ వెల్లడిం చారు. గతనెల 24వ తేదీ ముఖ్య మంత్రి ఈ బిల్లును పెండింగ్‌లో ఉంచారు. రాజకీయ పార్టీలనుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. డిఎంకె మిత్రపక్షాలు సైతం ఈ బిల్లును వ్యతిరేకించాయి. అన్ని ట్రేడ్‌యూనియన్లు కూడా ఈ బిల్లును వెంటనే ఉపసంహరింపచేయాలని డిమాండ్‌చేసాయి. మేడే వేడుకల సందర్భంగా ఈ వివాదాస్పదంగా భావిస్తున్న పనిగంటల సవరణకోసం తెచ్చిన ఫ్యాక్టరీలచట్టం సవరణ బిల్లును ఉపసంహరిస్తున్నట్లుప్రకటించారు. ఈ బిల్లు కేవలం ఒక విభాగానికి చెందిన పరిశ్రమలకోసమే తెచ్చామని, అన్ని రంగాలకోసం కానేకాదన్నారు. అయితే ఈబిల్లును వివిధ రాజకీయపక్షాలు, ట్రేడ్‌యూనియన్లు వ్యక్తంచేసిన ఆందోళనలమేరకు ప్రస్తుతం పెండింగ్‌లో ఉంచుతున్నట్లు తెలిపారు. ఈ బిల్లు ఉపసంహారణ సమాచారం అసెంబ్లీ స్పీకర్ ఎం అప్పావు కార్యాలయం నుంచి నిర్దేశిత సమయంలో ఎమ్మెల్యేలందరికీ పంపిణీచేయడం జరుగుతుందని సిఎం స్టాలిన్ వెల్లడించారు.

# ప్రపంచదేశాల్లో 68.71 కోట్లకు పెరిగిన బాధితులు

## 68.63 లక్షలకు చేరిన మరణాలు

**జెనీవా, మే 1:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లోను ద్వీపకల్పదేశాల్లోను వెలుగులోకి వస్తున్న కరోనా ఉప వేరియంట్లు, ఇన్ఫ్లుయేంజా కేసులు ఆదేశాలప్రజలను మరింత కలవరపెడుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 68.71 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.63 లక్షలమంది చనిపోయారు. మరో 39,303 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 65.96 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.88 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.51 లక్షలమంది చనిపోయారు. మరో 6415 మందిపరిస్థితి విషమించింది. రవకిరీలు 24.46 కోట్లకుపైగా నమోదు కాగా మరో 21.35 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.61 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.27 లక్షలమంది చనిపోయారు. మరో 6537 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 12.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 25.92 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తూనే ఉన్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.65కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,572 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,142 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,58,752 మందిపరిస్థితి విషమంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,719 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,75,792 మందిపరిస్థితి ఇప్ప టికీ ఆందోళనకరంగానే ఉంది. 19 ద్వీపకల్పదేశాల పరంగా చూస్తే మొత్తం 1.41కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 27,243 మంది చని పోయారు. రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదు కాగా మరో 1,36,544 మంది పరిస్థితి ఇప్పటికీ ఆందోళనక రంగానే ఉన్నట్లు ఆదేశాలు హెల్త్‌బులి టెన్లు విడుదల చేసాయి.



## ఒక్కరోజులో కరోనా కేసులు 4276, మృతులు 8

### దేశంలో మొత్తం బాధితులు 4,49,49,671

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసా గుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 4276 కేసులు నమోదయ్యాయి. మృతి 8 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,49,671కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,70,878 మంది కోలుకోగా 47,246 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,547చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.70 శాతంగా ఉంది.దేశంలో కరోనాకారణంగా మరణాల రేటు1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,65,891కి చేరగా, 80,13,372మంది వరకు కోలుకున్నారు. 1,48,514మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,95,530కి చేరింది.అందులో 68,12,969మంది కోలుకున్నారు.71,831మంది మరణించారు.కర్ణాటకలో పాజిటీవ్ కేసుల సంఖ్య40,86,405కిచేరింది.అందులో40,44,628మంది కోలుకున్నారు.

నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
(రాష్ట్ర చట్టం క్రింద స్థాపించబడిన విశ్వవిద్యాలయం)
ఫోన్: 040-23489000 / 9244-040-23396552, ఫ్యాక్స్: 040-23310076, పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ,వెబ్‌సైట్: www.nims.edu.in
Ref-RC.No.36/2022-23 Dt:21.04.2023.
నిమ్స్ క్యాంపస్‌లో సెక్యూరిటీ కార్యాలయం దగ్గర సంపుకు ఒక నీటి సరఫరా పైప్‌లైన్ ఫీడింగ్ యొక్క పునః స్థాపన కొరకు నమోదిత సంస్థలు/కాంట్రాక్టర్లు, ఉత్పత్తిదారుల నుండి టెండర్లు కోరబడుతున్నవి. టెండరుదారులు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా పాల్గొనవచ్చును. ఇ-ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ www.eprocurement.gov.in నుండి టెండరు షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్ స్వీకరణకు చివరి తేది: 05.05.2023 మ. 03.00గం.ల వరకు.
సం/-.మెడికల్ సూపరింటెండెంట్.
DIPR.No.225-DP/CL/Advt/1/2023-24 తేది:01.05.2023

## 12 నుంచి కామన్ పిజి ప్రవేశపరీక్ష దరఖాస్తులు

### నోటిఫికేషన్ విడుదల చేసిన కన్వీనర్

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 7 సాంప్రదాయక యూనివర్సిటీలతోపాటు జేఎన్‌టీయూలోనూ పీజీ, పీజీ డిప్లమా కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్-2023కు మే 12 నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు సీపీజీఈటీ-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి తెలిపారు. కామన్ పీజీ ఎంట్రన్స్ టెస్ట్‌ను ఈసారి కూడా ఉస్మానియా యూనివర్సిటీనే నిర్వహించనుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను సోమవారం తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో చైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి వివిధ యూనివర్సిటీల వీసీలు విడుదల చేశారు. మే 12 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. జూన్ 11 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరిస్తారు. అపరాధ రుసుం రూ. 500తో జూన్ 18 వరకు.. రూ. 2000 అపరాధ రుసుంతో జూన్ 20 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. పరీక్షలను జూన్ చివరి వారంలో నిర్వహించాలని నిర్ణయించారు. ఉస్మానియా, కాకతీయ, మహాత్మాగాంధీ, శాతవాహన, పాలమూరు, తెలంగాణ, తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం, జేఎన్‌టీయూలోని పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీని నిర్వహిస్తున్నారు. వీటిలో ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ, ఎంసీజీ, ఎంఎల్ఐబీఎస్సీ, ఎంఈడీ, ఎంపీఈడీ, పీడీ డిప్లమా కోర్సులు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం సీపీజీఈటీ పరీక్షను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

## ఒకే కాన్పులో ముగ్గురు శిశువులు జననం

### ఆర్థికంగా ఆదుకోవాలని తల్లిదండ్రుల వినతి



ముగ్గురు శిశువులతో తల్లి

**పెద్దేముల్, మే 1, ప్రభాతవార్త:** ఒకే కాన్పులో ముగ్గురు పిల్లల సంతా నం కలిగిన సంఘటన పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. పెద్దేముల్ మం డలం లోని నాగులపల్లి గ్రామానికి చెందిన కుర్వ మమత, కుర్వ బాల్‌రాజ్ దంపతులకు రెండవ కాన్పులో ఒకేసారి ముగ్గురు కుమారులు జన్మించారు. తల్లి పిల్లలు క్షేమంగా ఉన్నారు. మమ త బాల్‌రాజ్ దంపతులకు మొదటి సంతానంగా ఒక పాప ఉంది. వీరు నిరుపేద కుటుం బానికి చెందినవారు. వీరి ఆర్థికపరిస్థితి బాగాలేనందున ప్రభు త్వం ఆర్థికంగా ఆదుకోవాలని పిల్లల తల్లిదండ్రులు, మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రధానకార్యదర్శి పొట్టిపల్లి శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## 6న టిఎస్ఆర్‌జెసి ప్రవేశపరీక్ష

### 59,340 మంది దరఖాస్తులు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ గురుకుల (రెసిడెన్షియల్) జూనియర్ కాలేజీల్లో 2023-24 విద్యా సంవత్సరానికి ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ఆర్‌జేసీ సెట్-2023 పరీక్షను ఈ నెల 6న నిర్వహించనున్నారు. పరీక్షను ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నట్టు సొసైటీ కార్యదర్శి రమణకుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంలో రాష్ట్రంలోని 35 ప్రభుత్వ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీల్లో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించిన విషయం తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 59,340 మంది విద్యార్థులు టీఎస్ఆర్‌జేసీ ప్రవేశపరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్నట్టు ఆయన తెలిపారు. సోమవారం నుంచే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు తెలిపారు. ఈ యేడాది ఏప్రిల్‌లో 10వ తరగతి పరీక్షలకు హాజరైన విద్యార్థులు కూడా పరీక్ష రాయడానికి అర్హత కల్పించినట్టు రమణకుమార్ తెలిపారు. విదార్థులు అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

## ఆరోతేదీ వరకు ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బిఎడ్ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023కి దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువును మరోసారి పెంచారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా మే 6 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్టు ఎడ్‌సెట్- 2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఎ రామకృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎడ్‌సెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 25 వరకు, తరువాత మే 1 వరకు ఉన్న అవకాశాన్ని 6వ తేదీ వరకు పొడిగించినట్టు కన్వీనర్ తెలిపారు. డిగ్రీ ఫైనల్ సెమిస్టర్, ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసిన వారు ఎడ్‌సెట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పెంచిన గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని కన్వీనర్ సూచించారు. ఇప్పటి వరకు ఎడ్‌సెట్-2023కి 22వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. అయితే ఎడ్‌సెట్ ధరఖాస్తులు 9 పట్టణాల్లో ఎక్కువ సంఖ్యలో రావడంతో ఆయా పట్టణాల్లోని సెంటర్లను బ్లాక్ చేసినట్టు అధికారులు తెలిపారు. వాటిలో భద్రాద్రికొత్తగూడెం, హైదరాబాద్ వెస్ట్, మహబూబ్‌నగర్, నల్గొండ, సిద్ధిపేట, సంగారెడ్డి, నిజామాబాద్, ఆదిలాబాద్, కర్నూల్ పట్టణాలు ఉన్నాయి.

## థాయిలాండ్‌లో డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అరెస్టు

సంగారెడ్డి బ్యూరో, మే 1, ప్రభాతవార్త: ఉమ్మడి మెదక్ జిల్లా (డిసిసిబి) జిల్లా సహకార కేంద్ర బ్యాంకు అధ్యక్షులు చిట్టి వేవేందర్‌రెడ్డి అరెస్టు అయినట్లు విశ్వసనీయ సమాచారం. చీకోటి ప్రవీణ్ గ్యాంగ్‌తోకలిసి క్యాసినో అడుతున్న ముఠాను ఆరెస్టు చేసిన వారిలో చిట్టి దేవేందర్‌రెడ్డి ఉన్నట్లు సమాచారం. ఈముఠా సోమవారం థాయిలాండ్‌లో ఆరెస్టు అయినట్లు సమచారం. అరెస్టు అయిన వారిలో చైర్మేన్‌తో పాటు జిల్లాకు చెందిన మరోకరిని అరెస్టుచేసినట్లు తెలిసింది. తెలంగాణకు చెందిన కొందరు వారం రోజులుగా అక్కడే మకాంవేసి ఆడుతున్నట్లు తెలిసింది. అక్కడి దేశ నిభంధనలు ఉల్లంచి క్యాసినో పాల్గోనగా, అక్కడి పోలీసులు ఆరెస్టు చేసినట్లు సమాచారం. అక్కడ అడిన మొత్తం సోమ్ము రాష్ట్రానికి సంబందించిన వారిది వంద కోట్ల వరకు ఉన్నట్లు తెలిసింది.! ఆడుతున్న జిల్లా, రాష్ట్ర వాసులపై వారం రోజులుగా నిఘా పెట్టిన స్థానిక పోలీసులు ఇద్దరిని అరెస్టు చేసినట్లు తెలిసింది. చీకోటి ప్రవీణ్ క్యాసినో వ్యహారంలో ఆరోపణలు ఎదుర్కోన్న చిట్టి దేవేందర్‌రెడికి, అప్పట్లో ఈడి నోటీసులు వచ్చినట్లు ప్రచారం జరిగింది.

### అసెంబ్లీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు

# కర్ణాటకకు పూర్తిగా సహకారం అందించండి

- దక్షిణాది రాష్ట్రాల సిఎస్‌లతో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ విడియో కాన్ఫరెన్సు




సోమవారం ఆరు దక్షిణాది రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, డిజిపిలతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్రపాండే, అరుణ్‌గోయల్ విడియో కాన్ఫరెన్సు నిర్వహిస్తున్న దృశ్యం

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీన కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీకి పోలింగ్ జరగనున్నాయి. ఆ రాష్ట్రంతో పాటు ఆరు దక్షిణాది రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, డిజిపిలతో చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్‌కుమార్, ఎన్నికల కమిషనర్లు అనూప్ చంద్రపాండే, అరుణ్‌గోయల్ సోమవారంనాడు వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు కర్ణాటకకు పూర్తి సహకారం అందించాలని, సరిహద్దు రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, గోవా, కేరళ, తమిళనాడు ప్రధాన కార్యదర్శులు, డిజిపిలను, సీఈసి ఆదేశించారు. ప్రతి సరిహద్దు రాష్ట్రం ద్వారా స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా పోలింగ్ జరిగేందుకు చేసిన ఏర్పాట్లను ఈసిఐ సమీక్షించింది. సరిహద్దు రాష్ట్రాల నుంచి అక్రమ తరలిస్తున్న నగదు, మద్యం, డ్రగ్స్ తదితరాలను అరికట్టేందుకు చెక్‌పోస్టులను పెంచాలని, పెట్రోలింగ్ పెంచాలని ప్రధాన కార్యదర్శులు, డిజిపిలను ఆదేశించింది. ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, మొబైల్ స్క్వాడ్‌లను కూడా ఏర్పాటు చేయాలి. బోగస్ ఓటర్ల పరిశీలన చేపట్టాలని, ముఖ్యంగా పోలింగ్‌కు మందు చివరి 72గంటల సమయంలో కర్నాటకకు ఆనుకుని ఉన్న సరిహద్దు జిల్లాల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉ న్నం దున గట్టి నిఘా ఉంచా లన్నారు. సరి హద్దుల్లో నగ దు, అక్రమ మద్యం, మాదక ద్రవ్యాలు, ఇతర వస్తువుల తరలింపును నిరోదించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఎన్నికల సంఘం సభ్యులకు వివరించారు. కర్నాటక ప్రభుత్వంతో రాష్ట్రన ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతుందని, ఆ రాష్ట్రంలోనూ స్వేచ్ఛగా నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని సిఎస్ హామి ఇచ్చారు. కర్నాటక సరిహద్దు జిల్లాల నుంచి తెలంగాణోకి వ్యక్తుల రాకపోకలు, సామాగ్రి తరలింపును పర్యవేక్షించడానికి పోలీసు, ఎక్సైజ్ శాఖల చెక్‌పోస్టులను పెంచుతామని, నిగా నిర్వహించబడుతుందన్నారు. డిజిపి అంజనీకుమార్, సిఈఓ వికాస్‌రాజ్, సెక్రటరీ జిఏడి శేషాద్రి, హోంశాఖ కార్యదర్శి జితేందర్, అదనపు డిజి స్వాతి లక్రా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న ఎంసెట్ దరఖాస్తు గడువు

- 3.20 లక్షలకుపైగా దరఖాస్తులు
- అదనంగా కేంద్రాలు ఏర్పాటు చేసిన అధికారులు
- 10 నుంచి 14 వరకు పరీక్షలు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రం నిర్వహిస్తున్న ఎంసెట్-2023కి దరఖాస్తు చేసుకోవడానికి నేటి(మంగళవారం)తో గడువు ముగియనుంది. అపరాధ రుసుం లేకుండా గత నెల 10తో గడువు ముగియగా.. ప్రస్తుతం రూ. 5,000 అపరాధ రుసంతో దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అది కూడా నేటితో ముగియ నుంది. ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 3.20లక్షలకుపైగా దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఏప్రిల్ 30 నుంచే విద్యార్థులు వారి హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవడానికి అకాశం కల్పించారు.
సోమవారం సాయంత్రం వరకు ఇంజినీరింగ్ విద్యార్థులు 1,63,196 మంది అగ్రికల్చర్, ఫార్మసీ విద్యార్థులు 74,335 మంది తమ హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని ఎంసెట్-2023 కోకన్వీనర్ ప్రొఫెసర్ విజయ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఎంసెట్-2023కి గత యేడాది కంటే ఎక్కువ దరఖాస్తులు రావడంతో.. ఈ యేడాది అదనంగా పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శుక్రవారం సాయంత్రం వరకు 3,20,310 మంది దరఖాస్తు చేసుకున్నారు. అపరాధ రుసుంతో ఇప్పటి వరకు 8,394 మందికిపైగా దరఖాస్తు చేసుకున్నట్టు అధికారులు తెలిపారు. గత యేడాది అపరాధ రుసుంతో కలిపి దరఖాస్తు గడువు ముగిసే నాటికి 2,66,714 మంది దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఇప్పటికే 3,20,310 మంది దరఖాస్తు చేసుకు న్నారు. గత యేడాది కంటే శుక్రవారం నాటికే అద నంగా 53,596 మంది అదనంగా దరఖాస్తు చేసుకున్నారు. గత ఏడాది ఇంజనీరింగ్‌కు 108 కేంద్రాలను, అగ్రికల్చర్‌కు 86 కేంద్రాలను ఏర్పాటు చేయగా.. ఈ ఏడాది ఇంజనీరింగ్‌కు 135 పరీక్షా కేంద్రాలను.. అగ్రికల్చర్‌కు 113 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో సెషన్‌కు 26,800 మంది పరీక్షకు హాజరు కానున్నారు. ఎంసెట్-2023లో అగ్రికల్చర్, ఫార్మసీ పరీక్షలను మే 10, 11 తేదీల్లో నిర్వహించనుండగా.. ఇంజనీరింగ్ పరీక్షలను మే 12 నుంచి 14 వరకు రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. పరీక్షల అనంతరం మూడు వారాల్లోగా ఫలితాలను వెల్లడించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చరిత్రాత్మకం

### సిఎం కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపిన మంత్రి సబిత ఇంద్రారెడ్డి

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** విద్యా శాఖలోని 3,897 కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ చారిత్రాత్మకమైన నిర్ణయమని విద్యా శాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావును కలిసి క్రమబద్ధీకరణ నిర్ణయంపై మంత్రి సబిత ధన్యావాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో గతంలో కాంట్రాక్ట్ లెక్చరర్లకు వేతనాలు పెంచిన విషయాన్ని గుర్తు చేశారు. అదేవిధంగా ఏడాదికి 10 నెలల వేతనాలు ఇవ్వగా.. సీఎం కేసీఆర్ దానిని కాస్త 12 నెలలకు వేతనాలు ఇచ్చేవిధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. చరిత్రలోనే రెగ్యులర్ ఉద్యోగులోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా పీఆర్‌సీని వర్తింపచేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని మంత్రి సబిత కొనియాడారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు-41

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 1:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 41 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,684పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4859 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,88,02,383మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,39,255 మంది కోలుకోగా (99.48శాతం) సోమవారం 54 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 318కు చేరింది. సోమవారం జిహెచ్ఎంసి పరిధిలో 29 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

## బిసి, ఎంబిసి కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకోవాలి

- గురుకుల విద్యార్థులకు మెరుగైన ఫలితాలు రావాలి
- బిసి సంక్షేమ శాఖపై మంత్రి గంగుల ఉన్నతస్థాయి సమీక్ష



సోమవారం బిసి సంక్షేమ శాఖ పనులపై ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహిస్తున్న మంత్రి గంగుల కమలాకర్

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ, ఎంబీసీ కార్పొరేషన్ల ద్వారా అందించే సంక్షేమ పథకాలకు సంబంధించిన యాక్షన్‌ప్లాన్ అమలుకు అధికారులు చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ ఆదేశించారు. సోమవారం బీసీ సంక్షేమ శాఖ పనులపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్షను నిర్వహించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు వేల కోట్ల విలువైన స్థలాల్లో నిర్మిస్తున్న బీసీ _ ఆత్మగౌరవ భవనాల నిర్మాణ పురోగతిపై మంత్రి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బీసీ _ ఆత్మగౌరవ భవనాలు సకల హంగులతో _ ఆయా కులాల _ ఆత్మగౌరవం ప్రతిఫలించేలా నిర్మించాలని మంత్రి_ ఆదేశించారు. మౌలిక వసతుల కోసం ఎలక్ట్రిసిటీ, హెచ్ఎండీఏ, వాటర్ వర్క్స్ శాఖల అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వేగంగా పనులు జరిగేలా చూడాలన్నారు. బీసీ, ఎంబీసీ కార్పొరేషన్ల ద్వారా అందించే రూ. 603 కోట్లకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ విధివిధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. బీసీ గురుకుల విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనబరచి జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించారని.. వారికి తదుపరి అడ్వాన్స్‌డ్‌కు సంబంధించిన శిక్షణను అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి గంగుల కమలాకర్ అధికారులను ఆదేశించారు.



జ్ఞాపికను అందిస్తున్న ఐజిపి చంద్రశేఖర్‌రెడ్డి

### విధినిర్వహణలో నిరంతర అప్రమత్తతే

## సిద్దిపేట పోలీసుల ప్రత్యేకత

### ఐజిపి చంద్రశేఖర్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, మే 1, ప్రభాతవార్త :** విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి సమస్య వచ్చినా సునాయాసంగా చేధించడం సిద్దిపేట పోలీసుల ప్రత్యేకతని ఐజీపీ మల్టీజోన్-1 ఎస్. చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట సాయుధ దళాల వార్షిక పునరుచ్చరణ డి మొబిలైజేషన్, స్పోర్ట్స్ మీట్స్ ముగింపు సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడారు. సిద్దిపేట పోలీసుల పనితీరు అమోఘం అభినందనీయమన్నారు. ప్రతి యేటా డి మొబిలైజేషన్ స్పోర్ట్స్ నిర్వహించుకొని అరోగ్య పరిరక్షణకు పాటుపడడం ముఖ్యమన్నారు. అరోగ్యమే మహాభాగ్యం ప్రతి ఒక్కరూ అరోగ్య పరిరక్షణ కోసం స్పోర్ట్స్, రన్నింగ్, యోగ, వాకింగ్ చేస్తూ అరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. అరోగ్య పరిరక్షణ కోసం ప్రతి 3 నెలలకోమారు మెడికల్ టెస్ట్‌లు చేయించకోవాలన్నారు. పోలీసు శాఖలో ఫిట్నెస్ చాలా ముఖ్యమన్నారు. అనంతరం పోలీసు కమిషనర్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సిద్దిపేట రూరల్ పోలీసు స్టేషన్‌ను చంద్రశేఖర్‌రెడ్డి సందర్శించారు. పోలీసుల పనితీరు పట్ల అయన సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి మెమోంటోస్, మెడల్స్, చిరు కానుకలు సీపీ శ్వేతతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు సందెపొగు మహేందర్, రామ్‌చందర్‌రావు, సుభాష్‌చంద్రబోస్, దేవారెడ్డి, రమేష్, చంద్రశేఖర్, రఘుపతిరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, ధరణికుమార్, రాజశేఖర్‌రెడ్డి, రామకృష్ణ, రవికుమార్, భానుప్రకాష్, జానకీరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వామపక్షాల ఆఫీసుల్లో ఘనంగా మే డే వేడుకలు

- ప్రధాని ప్రజల మన్‌కీ బాత్ వినాలన్న సిపిఎం
- ఎర్ర జెండాలతోనే ప్రజల హక్కులు సాధించబడుతున్నాయన్న సిపిఐ

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ప్రపంచ కార్మికదినోత్సవం సందర్భంగా సీపీఐ, సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యాలయాల్లో సోమవారం ఘనంగా మేడే వేడుకలను నిర్వహించారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో ఎర్రజెండాను పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి జ్యోతి ఆవిష్కరించారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయం ముగ్ధూమ్ భవన్‌లో రాష్ట్రన కార్యదర్శిర్గ సభ్యులు ఈటీ నరసింహం ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు టి జ్యోతి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తన మనసులోని మాటలను మన్‌కీ బాత్ పేరుతో చెబుతున్నారని.. కానీ వాస్తవంగా ప్రజల మనసులో ఉన్న మన్‌కీ బాత్‌ను ప్రధాని వినాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశానికి ఒలింపిక్ పతకాలు తెచ్చిన రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేయడం సిగ్గు చేటన్నారు.
పోరాడి సాధించుకున్న హక్కులకు మోడీ ప్రభుత్వం తిలోదకాలిస్తుందని మండిపడ్డారు. కార్మికుల హక్కులను కాలరాస్తోందన్నారు. 8 గంటల పనివిధానాన్ని పెంచుతూ.. మళ్లీ వెట్టిచాకిరి విధానాన్ని అమలు చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తుందన్నారు. రెజ్లర్లు జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తున్నా ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై ఆరోపణలు వస్తున్నా చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పోడు భూములు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సూచించారు. మేడే స్ఫూర్తితో సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ప్రశ్న నుంచే చికాగోలో ఉద్యమం మొదలై మేడే పుట్టిందని సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎర్రజెండా ప్రభావంతోనే ప్రపంచంలో అన్ని వర్గాలకు హక్కులు సాధించబడుతు న్నాయని అన్నారు. చరిత్రను తిరిగి వెనక్కి తిప్పడానికి దేశంలో కుట్ర జరుగుతోందన్నారు. అదే క్రమంలో సాధించుకున్న హక్కులు, చట్టాలను కాలరాయాలని, సాధించుకున్న ప్రభుత్వరంగాన్ని కూలద్రోయాలని, రాజ్యాంగంలో పొందుపర్చిన అంశాలకు విఘంతం కలిగిస్తూ రాజ్యాంగ విధ్వంసానికి పాల్పడుతున్న శక్తులకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. భారతదేశంలో అన్ని ఎర్రజెండాలు ఒక్కటై దేశానికి మార్గం చూపెట్టాల్సిన అవసరం ఉందన్నారు.

## 6 నుంచి టిఎస్ సెట్ సర్టిఫికెట్ వెరిఫికేషన్

### 9 వరకు వెరిఫికేషన్ కొనసాగింపు

### 40,128 మంది పరీక్షకు హాజరు.. 2857 మంది అర్హత

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** యూనివర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల అర్హత కోసం నిర్వ హించే.. తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష(టీఎస్ సెట్)-2023 ఫలితాలను వెల్లడించిన నేపథ్యం లో అర్హత సాధించిన అభ్యర్థులు ఈ నెల 6 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించ నున్నారు. ఈ నెల 6 నుంచి 9 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ కొనసాగనుందని టిఎస్ సెట్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ మురళీ కృష్ణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెట్ పరీక్షలను రాష్ట్రవ్యాప్తంగా 30 కేంద్రాల్లో నిర్వహించిన విషయం తెలిసిందే. టీఎస్ సెట్-2023ను మొత్తం 29 సబ్జెక్టులకు నిర్వహించారు. సెట్ పరీక్షకు 50,256 మంది దరఖాస్తు చేసుకోగా వారిలో 40,128 మంది పరీక్షకు హాజరయ్యారు. పరీక్షకు హాజరైన వారిలో 2857 మంది అర్హత సాధించారు. అర్హత సాధించిన వారికి ఉస్మానియా యూనివర్సిటీలోని పీజీఆర్ఆర్ సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్‌లోని ఆన్‌లైన్ కౌన్సెలింగ్ సెంటర్‌లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను ప్రతి రోజూ రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. ఉదయం 9 గం టల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఉదయం సెషన్.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు మధ్యాహ్నం సెషన్ కొనసాగ నుంది. అభ్యర్థులు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు వచ్చే సమయంలో తప్పకుండా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని మెంబర్ సెక్రటరీ స్పష్టం చేశారు.

# హక్కుల కోసం సంఘటితంగా పోరాటం చేద్దాం

- కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించుదాం
- సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు : చాడ వెంకటరెడ్డి




ఎఐటియుసి అధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్మికుల ర్యాలీని ప్రారంభిస్తున్న చాడ వెంకటరెడ్డి

**సిద్దిపేట రూరల్, మే 1, ప్రభాతవార్త :** శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా 8 గంటల పనివిధానం దిన సరి వేతనం పెంపు కోసం కార్మిక శక్తులు సంఘటితమై మహోద్యమం సాగించి అమరుల రక్తతర్పణంతో ఏర్పడిన దినమే (మే డే) ప్రపంచ కార్మిక దినోత్సవం అని సీపీఐ జాతీయ కార్య వర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం ఏఐటీయూసి అధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో పాల్గొని జెండాను అవిష్కరించి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం అయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం మే డే స్ఫూర్తితో సంఘటితంగా పోరాటాలు చేయాలన్నారు.
ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరా డితే పోయేదేమి లేదు బానిస సంకెళ్లు తప్ప అన్న నినాదాలు ప్రతిధ్వనించిన రోజు మే డే అని గుర్తుచేశారు. మే డే స్ఫూర్తితో ప్రపంచవ్యాప్తంగా కార్మిక లోకం పోరాటాలు నిర్వహించిదన్నారు. దేశంలో 8 గంటల పనిదినం ఉద్యోగ భద్రత, సమాన పనికి సమాన వేతనం, పెన్షన్ వంటి అనేక హక్కులను తొలి కార్మిక సంఘం ఏఐటీయూసి నేతృత్వంలో సాధించు కోవడం జరిగిందన్నారు. 1920 నుంచి నేటీ వరకు కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసి అనేక పోరాటాలు, త్యాగాలు చేస్తుందన్నారు. మే డే స్ఫూర్తితో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మోడీ ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు.
మోడీ ప్రభుత్వం దేశంలో కార్మికుల హక్కులను పూర్తిగా కాలరాస్తుందన్నారు. కార్మిక వ్యతిరేక బిజెపిని గద్దె దించే వరకు పోరాటం చేద్దామన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, ఏఐటీయూసి జిల్లా కార్య దర్శి కిష్టాపురం లక్ష్మణ్, సీపీఐ నాయకులు కనకుంట్ల శంకర్, జేరిపోతుల జనార్దన్, శేషు, రాజయ్య, పిట్ల మల్లేశం, బెక్కంటి సంపత్, నరసింహులు, ఐలయ్య, రాజు, హమాలి, భవన, బీడీ, ఆర్టీసి రంగాల కార్మికులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో రైతులకు తీరని నష్టం







## నీట మునిగిన బొమ్మకల్ ఐకెపి సెంటర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త :** అకాల వర్షాల కారణంగా కరీంనగర్ జిల్లాలో రైతులకు తీరని నష్టం వాటిల్లుతుంది. వరుసగా గత నాలుగు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలు రైతులకు నిద్రలేకుండా చేస్తున్నాయి. ఒకవైపు వరి పంట పొలాల్లో నీట మునగడంతో పాటు మరోవైపు కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం నీట మునగడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమవుతున్నారు. జిల్లాలోని చాలా ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం ఆదివారం కురిసిన భారీ వర్షాల కారణంగా కొట్టుకు పోయింది. మరి కొన్ని చోట్ల నీట మునిగి తడిసి ముద్దయ్యింది. కరీంనగర్ జిల్లా రైరల్ మండలం బొనకల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రం ఐకేపీ సెంటర్ భారీ వర్షం కారణంగా నీట మునిగి ఏకంగా చెరువును తలపిస్తుంది. అందులో ఉన్న ధాన్యం కుప్పలు నీట మునగడంతో మోటార్లతో నీటిని రైతులు ఎత్తిపోస్తున్నారు. ఈ సంఘటన అందరిని కలచివేస్తుంది. జిల్లాలోని పలు ప్రాంతాల్లో అమ్మకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం వర్షానికి తడిసి మొలకలు రావడంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక రైతులు ఆందోళన చెందుతున్నారు. రైతులు పండించిన పంటను వర్షానికి తడవకుండా కాపాడేందుకు అనేక ప్రయత్నాలు చేస్తున్నప్పటికి భారీ వర్షాల కారణంగా ప్రయోజనం లేకుండా పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం పంట చేతికొచ్చే సమయంలో కూడా ఇదే తరహాలో భారీ వర్షాలు కురవడంతో రైతులు పంటలు నీట మునిగి తీవ్రంగా నష్టపోయారు. ప్రస్తుతం ఈ పంట అయిన చేతికి వస్తే పోయిన సారి జరిగిన నష్టాన్ని కొంత వరకు అయినా పుడ్చవచ్చని భావించిర రైతులకు మళ్ళీ ఈసారి కూడా అకాల వర్షాలు తీరని నష్టంతో పాటు శోకాన్ని మిగిల్చాయనే చెప్పుకోవచ్చు. ప్రకృతి కన్నెర్ర చేయడంతో ఈ సారి రెండు పంటలు చేతికే వచ్చే సమయంలో అకాల వర్షాలు, ఈదురు గాలులతో రైతులకు నిరాశే మిగిలింది. కరీంనగర్ జిల్లాలోని బొమ్మకల్, దుర్శేడ్, గట్టుదుద్దేనపల్లి, చింతకుంట, గంగాధర, చిగురుమామిడి ప్రాంతాల్లో అత్యధిక వర్షపాతం కురియడంతో రైతులు భారీగా నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు వరి పంటతో పాటు మరోవైపు మామిడికాయలు నేల రాలడం, మొక్కజొన్న, నువ్వు పంటలు అత్యధికంగా దెబ్బతినడంతో రైతులు ఈ సంవత్సరం రెండు పంటలు నష్టపోయినట్లు నష్టం అవుతుంది. పంట నష్టాన్ని అంచనా వేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు. కానీ గడిచిన మూడు సంవత్సరాలు రైతులు నష్టపోయిన పంటలను అధికారులు పరిశీలించి ప్రభుత్వానికి నివేదికలు పంపినప్పటికి ఎటువంటి నష్టపరిహారం ఇంతవరకు రైతులు అందలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ సారి అయిన పంట పోయిన రైతులకు నష్టపరిహారం కట్టిస్తుందేమో ఇక వేచి చూడాల్సిందే మరి.

**వర్షపాతం వివరాలు:** ఆదివారం ఉదయం నుండి సోమవారం ఉదయం వరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 47.06 సెంటీమీటర్‌ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అందులో కరీంనగర్ పట్టణంలో 91.8 మిల్లీమీటర్లు, కరీంనగర్ రూరల్ మండలం దుర్శెడ్‌లో 86.8 మిల్లీమీటర్‌లు, మనకొండూరు మండలం గట్టుదుద్దెనపల్లిలో 64.8 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలియజేశారు. అదేవిధంగా సైదాపూర్ మండలం వెంకిపల్లిలో, మనకొండూర్ మండలం పోచంపల్లిలో 0.5 మిల్లీమీటర్ల అతి తక్కువ వర్షపాతం నమోదైందని, జిల్లాలోని మిగిలిన మండలాల్లోని గ్రామాల్లో మోస్తరు, తక్కువ వర్షపాతం నమోదైనట్లు అధికారుల గణాంకాలు తెలియజేస్తున్నాయి.

## తెలంగాణ పల్లె ప్రకృతి వనం భేష్

### సామాజిక రంగంలో నీతి అయోగ్ గుర్తింపు!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:** తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లో చేపట్టిన పల్లె ప్రకృతి వనాలకు నీతి అయోగ్ గుర్తింపు లభించింది. 2023 సంవత్సరానికి సామాజిక రంగంలో నీతి అయోగ్ ప్రకటించిన 75 ఉత్తమ విధానాల్లో పల్లె ప్రకృతి వనాలకు స్థానం దక్కింది. పర్యావరణ విభాగంలో తెలంగాణ పల్లె ప్రకృతి వనాలకు చోటు దక్కింది. పల్లె ప్రకృతి వనాలతో జీవవైవిధ్యం పెరిగిందని నీతి అయోగ్ ప్రశంసించింది. పక్షులు, పురుగులు,సీతాకోక చిలుకలు పెరిగాయని నీతి అయోగ్ పేర్కొంది. కార్బన్ ఫిక్షేషన్,భూమిలోనూ కార్బన్ నిల్వలు పెరిగాయని నీతి అయోగ్ తెలిపింది. భూమి,నీటి పరిరక్షణ చర్యలకు తోడ్పతున్నాయని చెప్పింది. ఉత్తమ బయోహార్వెస్టింగ్ నిర్మాణాలు మారాయని తెలిపింది. ఇదిలా ఉండగా, తెలంగాణ ప్రభుత్వం పల్లెల అభివృద్ధి కోసం పాటుపడుతున్నది, సిఎం కెసిఆర్ పల్లెలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో పల్లె ప్రకృతి వనాలకు శ్రీకారం చుట్టారని ప్రభుత్వం తెలిపింది. పట్టణాల్లో పార్కులు ఏర్పాటు చేసి కాలనీవాసులు సాయంత్రం వేళలో సేద తీరేలా వెసులుబాటు కల్పించారు. గ్రామ పంచాయతీ నిధుల ఆధారంగా పిల్లలు ఆడుకోవడానికి క్రీడా సామాగ్రిని సైతం ఏర్పాటుచేశారు. మొక్కల సంరక్షణబాధ్యతలను వన సంరక్షణ సేవలకు అప్పగించారు.కూర్చోవటానికి బెంచీలు ఏర్పాటు చేశారు. మొక్కలు, ప్రకృతి వనాల వివరాలు తెలిపేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు.

## 66 మంది జూనియర్ సివిల్ జడ్జీల బదలీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:** రాష్ట్రంలోని మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టుల్లో పనిచేస్తున్న 66 మంది జూనియర్ సివిల్ జడ్జీలను బదిలీ చేస్తూ రాష్ట్ర హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇబ్రహీంపట్నం ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ కమ్ 15వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌గా యశ్వంత్ సింగ్, చౌటుప్పల్ జూనియర్ సివిల జడ్జిగా తాడూరు మహతీ వైష్ణవ్, హైదరాబాద్ మొబైల్ కోర్టు (ఎంవీ యాక్ట్),4వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్‌గా సుమన్ గ్రేవల్, సికింద్రాబాద్ సిటీ సివిల్ కోర్టు 9వ అసిస్టెంట్ జడ్జిగా హిమబిందు గొల్ల, కరీంనగర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా షరీనా మహ్మద్,జగిత్యాల ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా శ్రీనిజా కోహిర్కర్,మహబూబ్‌నగర్ 3వ అదనపు జూనియర్ సివిల్ జడ్జిగా నీహారికా జూట్టూర్,కామారెడ్డి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగా తిరుచునాపల్లి ఎస్సీ భార్గవి, నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జిగా శ్రీధర్ మంథాని, మహబూబాబాద్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జిగా మౌనికా పొన్నపల్లి బదిలీ అయ్యారు.

## మహారాష్ట్రలో ఏ పార్టీతోనూ పొత్తు ఉండదు

### మహారాష్ట్ర నేతలకు సిఎం కెసిఆర్ దిశానిర్దేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:** మహారాష్ట్రలో భారత్ రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) విస్తరణకుగానూ ఈనెల 5వ తేదీ నుంచి జూన్ 5 వరకు కార్యాచరణ రూపొందించినట్లు ఆ పార్టీ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్‌లో మహారాష్ట్రకు చెందిన పలువురు నేతలతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలువురు నేతలు బిఆర్ఎస్‌లో చేరారు. వారికి బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మహారాష్ట్రలో బిఆర్ఎసన విస్తరణపై వారితో కెసిఆర్ చర్చించారు. మహారాష్ట్రలో అవినీతి రహిత పాలన అందించడమే బిఆర్ఎస్ లక్ష్యం అని, అక్కడ ఏ పార్టీతోనూ పొత్తు ఉండబోదని కెసిఆర్ స్పష్టం చేశారు. గ్రామ కమిటీతో పాటు 9 అనుబంధ కమిటీలు వేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. మరాఠీలో పాటలు,ప్రచార సామాగ్రి సిద్దంగా ఉన్నాయని మహారాష్ట్రలో బిఆర్ఎస్ ప్రభంజనం సృష్టించబోతోందని ధీమా వ్యక్తం చేశారు. మహారాష్ట్రలో పరిపాలన రోజురోజుకి దిగజారి పోతోందని కెసిఆర్ ఆరోపించారు.

## మోడీ విద్యా విధానంపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

### సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 1 ప్రభాతవార్త:** దేశ ప్రధాని నరేంద్ర మోడీ విద్యావ్యవస్థలో తీసుకొస్తున్న ఆర్ఎస్ఎస్ భావజాలాన్ని యావత్ విద్యార్థి లోకం తిప్పికొట్టాలని,అలాగే అప్రమత్తంగా ఉండాలని సిపిఐ జాతీయ కార్యదర్శి డా॥కె.నారాయణ పిలుపునిచ్చారు.అఖిల భారత విద్యార్థి సమాఖ్య పార్టీ వింగ్ జాతీయ స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు తిరుపతిలో 10 రోజుల పాటు జరగనున్నాయి.ఈ తరగతుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నారాయణ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శాస్త్రీయ విద్యా విధానాన్ని దూరం చేస్తూ,మతోన్మాద హిందుత్వ పోకడలను విద్యా విధానంలో చొప్పించేందుకు మోడీ ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు.పక్కా ఆర్ఎస్ఎస్ వాదిగా గాడ్సే నోటి నుండి ఊడిపడి మోడీ..పాఠ్యాంశాల్లో సిలబస్ మొత్తం మార్చివేసి మనువాదాన్ని తీసుకొస్తున్నారంటూ మండిపడ్డారు.మోడీ అధికారంలోకి వచ్చాక ప్రపాథమిక హక్కులను కాలరాస్తున్నారని,రాజ్యాంగ వ్యవస్థలను సైతం తన గుప్పిట్లో పెట్టుకుని వాటిని నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.రైతు పంట పండించేందుకు లక్ష రూ॥లు రుణం తీసుకుంటే ముక్కు పిండి వసూలు చేస్తున్నారని,10 లక్షల కోట్లు రుణాలను ఎగ్గొట్టిన వారిని కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు.13 లక్షల కోట్ల రూ॥లు కార్పొరేట్ సంస్థలకు చెందిన రుణాలను మాఫీ చేసిన ఘనత మోడీకే దక్కుతుందని ఎద్దేవా చేశారు.మోడీ అనుసరిస్తున్న విద్యార్థి,యువజన ప్రజా వ్యతిరేక విధానాలపై చైతన్యవంతులు కావాలని,అలాగే బలమైన విద్యార్థి ఉద్యమాలను నిర్మించాలని కోరారు.అందుకు విద్యార్థులకు నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణా తరగతులు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. తరువాత ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి విక్కీ మహేశ్వర్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చరిత్రను వక్రీకరిస్తూ సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తోందని,వారు చెప్పిందే నిజమైన చరిత్ర అని ప్రజలను మభ్యపెడుతున్నారని,దీనిని విద్యార్థుల నుండి మేధావుల వరకు గ్రహించాలన్నారు.పాఠ్యాంశాలలో జరుగుతున్న మార్పులను ప్రతి ఒక్కరు గ్రహించాలని,మనువాద భావజాలంపై పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జాతీయ విద్యా విభాగం కన్వీనర్ అని రాజీంవాలే, యుగల్ రాయల్,కృష్ణ పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

### తడిసిన ధాన్యం సేకరణకు వీలుగా 1.28 ఎల్ఎంటిల బాయిల్డ్ ఉత్తర్వులు

### నిధుల కొరత లేదు, వేగంగా చెల్లింపులు: అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం సేకరణపై మంత్రి గంగుల కమలాకర్ సమీక్ష



**హైదరాబాద్, మే 1 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా కురుస్తున్న అకాల వర్షాలతో ధాన్యం సేకరణ జరుగుతున్న తీరును మంత్రి గంగుల కమలాకర్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. సోమవారం సచివాలయంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామన్నారు. వర్షాలతో తడిసిన ధాన్యం కొనుగోలు చేసేందుకు బాయిల్డ్ చేయడానికి జిల్లాలకు ఆదేశాలు జారీ చేసామన్నారు. మొత్తం 1.28లక్షల మెట్రిక్ టనున్నల ధాన్యానికి అత్యవసర బాయిల్డ్ ఉత్తర్వులు ఇచ్చామన్నారు. కామారెడ్డి, సిద్దిపేట, పెద్దపల్లి, సూర్యాపేట, కొత్తగూడెం జిల్లాలకు 14076 మెట్రిక్ టన్నులు, నిజామాబాద్‌లో 14700, కరీంనగర్‌లో 7350, యాదాద్రి, జగిత్యాలలో 5000 మెట్రిక్ టన్నుల చొప్పున బాయిల్డ్ రైస్ కొనుగోలు ఆర్డర్ ఇచ్చామన్నారు.

ఇప్పటి వరకు గత సంవత్సరం యాసంగి కంటే రెండున్నర రెట్లు అధికంగా ధాన్యం సేకరణ చేశామన్నారు. గత యేడాది ఇదే రోజు 3.23 ఎల్ఎంటిలు మాత్రమే కొనుగోలు చేయగా ప్రస్తుతం 7.51 లక్షల మెట్రిక్ టన్నుల సేకరించామన్నార. ప్రతి కూల పరిస్థితులలోనూ ధాన్యం కొనుగోళ్లు చురుకుగా చేస్తున్నామన్నారు. రోజుకు 80 వేల మెట్రిక్ టన్నులకు పైగా సేకరిస్తున్నామని ఇప్పటి వరకు 5000 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 40వేల మంది రైతుల నుంచి 95 వేల లావాదేవీల ద్వారా 7.51లక్షల మెట్రిక్ టన్నులు సేకరించామన్నారు. వీటి విలువ రూ.1543కోట్లని, నిధులకు ఎలాంటి కొరత లేదన్నారు ఈ సమావేశంలో కమిషనర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

ఆత్మగౌరవ భవనాల నిర్మాణం వేగవంతం

తెలంగాణ ప్రభుత్వం వెనుకబడిన వర్గాలకు వేల కోట్ల విలువైన స్థలాల్లో నిర్మిస్తున్న బిసి ఆత్మగౌరవ భవనాల నిర్మాణ పురోగతిపై మంత్రి సమీక్షించారు. బిసి సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రావెంకటేశం, ఎంజెసి సెక్రటరీ మల్లయ్యభట్టులు పాల్గొన్నారు. బిసి ఆత్మగౌరవ భవనాలు సకల హంగులతో ఆయా కులాల ఆత్మగౌరవం ప్రతిఫలించేలా నిర్మించాలన్నారు. బిసి ఎంబిసి కార్పోరేషన్ల ద్వారా అందించే రూ.603కోట్లకు సంబంధించి ఆక్షన్ ప్లాన్ విధి విధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎంజెసి విద్యార్థులు అత్యత్తుమ ప్రతిభ కనపరుస్తున్నారని, జెఈఈ, మెయిన్స్ క్వాలిపై అయిన విద్యార్థులకు తదుపరి అడ్వాన్స్ శిక్షణ అందించాలన్నారు.

# నిధుల సమీకరణపై ఫోకస్

### హామీల అమలుకే ప్రాధాన్యత

### సొంత ఆదాయం పెంపుపై కసరత్తు

### కేంద్ర సాయంపై ఆశలు వదులుకున్న సర్కార్

### ముందుగానే 2023-24 బడ్జెట్ నిధుల ఖర్చు

### సచివాలయ కొత్త భవనంలో ఆర్థిక శాఖ కీలక నిర్ణయాలు

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2023-24లో నిధుల సమీకరణపై తెలంగాణ సర్కార్ ఫోకస్ పెట్టింది. ఈ ఏడాది అసెంబ్లీకి ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు నిధులు అత్యవసరం కానున్నాయి. మరోపక్క అప్పులను సమకూర్చుకునే విషయంలో కేంద్ర ఆర్థిక ఆంక్షలు, గ్రాంట్లలో కోత వంటి వాట్టితో రాష్ట్ర సర్కార్‌ను ఇబ్బందులపాల్చేసేవిగా ఉన్నాయి. దీంతో రాష్ట్రానికి ఆర్థిక సహాయం అందించే విషయంలో కేంద్రంపై ఆశలు వదులుకుంది. వీటన్నింటి దృష్ట్యా నిధుల సమీకరణకు సంబంధించి సర్కార్ ప్రత్యమ్నాయ మార్గాలపై దృష్టి సారించనుంది. సచివాలయ కొత్త భవనంలో ఆర్థిక శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. సాధారణ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే వార్షిక బడ్జెట్‌లో వివిధ పథకాలకు జరిపిన కేటాయింపులను ఖర్చు చేయాలని నిర్ణయించింది. అసెంబ్లీ ఎన్నికల నాటికి కీలకమైన దళిత బంధు, గృహలక్ష్మి, గొర్రెల పంపిణీ, వ్యవసాయ రుణాల మాఫీ, కొత్త పెన్షన్ల మంజూరు, డబుల్ బెడ్ రూం ఇళ్లు తదితర పథకాలను పూర్తి స్థాయిలో అమలు చేసేందుకు అవసరమైన నిధులను ప్రత్యమ్నాయ మార్గాల ద్వారా సమకూర్చునేందుకు కసరత్తు చేయాలని భావిస్తోంది. అలాగే కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక సాగర్ తదితర సాగు నీటి ప్రాజెక్టుల పనులను కొంత వరకూ అయినా చేపట్టాల్సి ఉంటుంది. గత ఎన్నికల్లో ఇచ్చిన లక్ష రూపాయల వరకూ పంట రుణాల మాఫీ ఇప్పటి వరకూ పూర్తి చేయలేకపోయింది. ఇప్పటికే దీనిపై విమర్శలు ఎదుర్కొనాల్సి వస్తోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల లోపుగా పూర్తి చేయాలని భావిస్తోంది. అయితే వార్షిక బడ్జెట్‌లో రుణ మాఫీకి కేవలం 6,385 కోట్ల రూపాయలనే కేటాయించింది. ఇది రుణ మాఫీకి మూలకూ సరిపోదు. పూర్తి స్థాయిలో రుణ మాఫీ కావాలంటే దాదాపు 20 వేల రూపాయల వరకూ అవసరం ఉంటుందని అంచనా. అలాగే దళిత బంధు పథకాన్ని 118 నియోజకవర్గాల్లోని 1.30 లక్షల మంది లబ్దిదారులకు అమలు చేయాలంటే భారీగా నిధులు అవసరం ఉంది. ఇందుకు బడ్జెట్‌లో దాదాపు 13 వేల కోట్ల రూపాయలను కేటాయించింది. అంతేకాకుండా సొంత జాగా ఉన్నవారికి ఇండ్లు కట్టుకునేందుకు గృహలక్ష్మి మరోపక్క పీఆర్సీ విషయంలో విద్యుత్ ఉద్యోగులు, ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించి రాష్ట్ర ఖజానాకు మరింత నిధుల అవసరం ఏర్పడింది. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2,90,396 కోట్ల రూపాయలతో వార్షిక అంచనా బడ్జెట్‌ను తీసుకొచ్చింది.

ఇందులో పన్నుల ద్వారా 1,52,499.49 కోట్ల రూపాయల మేర ఆదాయం వస్తుందని అంచనా వేసింది. 2022-23 ఆర్థిక సంవత్సరం కంటే తక్కువ మొత్తాన్ని ప్రస్తుత కొత్త వార్షిక బడ్జెట్ ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్ఆర్ఎంబి) రుణంగా ప్రతిపాదించింది. కేంద్రం నుండి ఇప్పటి వరకూ ఆశించిన గ్రాంట్లు రానప్పటికీ మరోమారు 41 వేల కోట్ల రూపాయలను అంచనా బడ్జెట్‌లో పేర్కొంది. నేపథ్యంలో అందుకు అనుగుణంగా నిధులను సమకూర్చు కోవడంపై ఆర్థిక శాఖ దృష్టిసారించినట్లు ఆర్థిక శాఖ అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

# లక్నోసూపర్ జెయింట్స్‌పై బెంగళూరు రాయల్ విక్టరీ

### 18పరుగుల తేడాతో లక్నోజట్టు ఓటమి

**లక్నో:** ఐపిఎల్ 2023సీజన్‌లో 43వ మ్యాచ్‌గా జరిగిన లక్నోసూపర్ జెయింట్స్, రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు జట్లమధ్య జరిగిన రసవత్తర పోరులో బెంగళూరు జట్టు 18 పరుగుల తేడాతో విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్‌లో రాహుల్‌కు గాయం కావడంతో కెప్టెన్ వెంటనే మైదానాన్ని వీడాల్సి వచ్చింది. మార్కస్ స్టొయినిస్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్ చివరి బంతిని ఆర్సీబీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ కవర్స్ దిశగా ఆడగా బంతిని ఆపేక్రమంలో కిందపడిన రాహుల్ కుడికాలికి దెబ్బతగిలింది. వెంటనే ఫిజియో వచ్చి పరీక్షలుచేసి రాహుల్‌ను మైదానంనుంచి తరలించారు. టాస్ గెలిచి ముందు బ్యాటింగ్ ఎంచుకున్న బెంగళూరు జట్టు 20 ఓవర్లలో తొమ్మిది వికెట్ల నష్టానికి 126 పరుగులుచేసింది. విరాట్‌కోహ్లీ 30 బంతుల్లో 31, డుప్లెసిస్ 40 బంతుల్లో 44 పరుగులు చేసి తొలివికెట్‌కు తొమ్మిది ఓవర్లలో 62 పరుగులు జోడించారు. పిచ్‌బౌలింగ్‌కు అనుకూలించడంతో ఆర్సీబీ బ్యాటర్లు పరుగులుచేసేందుకు ఎంతో కష్టపడాల్సివచ్చింది. ఈ సీజన్‌లో తీవ్రంగా నిరాశపరుస్తున్న ఆర్సీబీ లోయర్ ఆర్డర్ ఈ మ్యాచ్‌లోనూ చేతులెత్తేసింది. చివరి ఐదు ఓవర్లలో 34 పరుగులు మాత్రమే చేసిన బెంగళూరు ఐదు వికెట్లు నష్టపోయింది. కోహ్లీ ఔట్ అయ్యాక 11 ఓవర్లలో 64 పరుగులు మాత్రమేచేసిన బెంగలూరు చివరికు 9 వికెట్లనష్టానికి 126 పరుగులకు మాత్రమే పరిమితం అయింది. తదనంతరం బ్యాటింగ్‌చేపట్టిన లక్నోజట్టు కెప్టెన్‌కు గాయం కావడంతో జట్టు మొత్తం నిస్తేజం ఆవహించింది. అయినప్పటికీ ఇతర బ్యాటర్లు 108 పరుగులుమాత్రమే చేయగలిగారు. ఒకదశలో ఆర్సీబీ బ్యాటింగ్ 15.2 ఓవర్ల తర్వాత వర్షం రావడంతో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేసారు. వర్షంతో నిలిచిపోయే సమయానికి ఆర్సీబీ 93 పరుగులుచేసింది. ఇక లక్ష్యఛేదనలో ముందునుంచే తడబడుతూ వచ్చిన లక్నో వరుసక్రమంలో వికెట్లు కోల్పోయింది. 108 పరుగులకే ఆలౌట్ అయింది. స్వల్ప లక్ష్యాఇన్న విజయవంతంగా డిఫెండ్‌చేసిన ఆర్సీబీ 18 పరుగులతేడాతో విజయం సాధించింది. లక్నో ఇన్నింగ్స్‌లో కృష్ణప్ప గౌతమ్ 23, టాప్ స్కోరర్‌గా నిలువగా ఆర్సీబీ బౌలర్లలో కర్ణ్‌శర్మ, హేజిల్‌వుడ్ తలో రెండు వికెట్లు, సిరాజ్, మ్యాక్స్‌వెల్, హసరంగ, హర్షల్‌పటేల్ తలోవికెట్ తీసారు. ఇద్దరు రనౌట్ అయ్యాడు. చివరిలో బ్యాటింగ్‌కు దిగిన కెఎల్‌రాహుల్ లక్నోను గెలిపించేక్రమంలో బంతి క్యాచ్‌పరంగా పడిపోవడంతో కుడికాలుకు గాయం తగిలి మ్యాచ్‌నువీడాడు. దీనితో లక్నోజట్టు 108 పరుగులకే ఆలౌట్ అయింది.




## బిఎస్‌పి ఎంపి అఫ్జల్ అన్సారీపై అనర్హత వేటు

### ఉత్తర్వులు జారీ చేసిన లోక్‌సభ సెక్రటేరియట్



**న్యూఢిల్లీ, మే 1:** మరో ఎంపీపై అనర్హత వేటు పడింది. బిఎస్‌పి లోక్‌సభ సభ్యుడు అఫ్జల్ అన్సారీపై లోక్‌సభ సెక్రటేరియట్ అనర్హత వేటు వేసింది. కిడ్నాప్, హత్య కేసుల్లో 4 యేళ్ల శిక్షపడినందున ఈ నిర్ణయం తీసుకుంది. న్యాయస్థానం దోషిగా తేల్చిన నేపథ్యంలో ఘజియా పూర్ లోక్‌సభ స్థానానికి ప్రాతినిధ్యం వహిస్తున్న అఫ్జల్ అన్సారీ ఎంపి పదవికి అనర్హుడయ్యారు. 29 ఏప్రిల్ 2023 నుంచి ఇది వర్తిస్తుంది అని లోక్‌సభ సెక్రటేరియట్ తన నోటిఫికేషన్‌లో పేర్కొంది. **ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది.** ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న అఫ్జల్‌కు అక్కడి ఎంపి, ఎమ్మెల్యే న్యాయస్థానం 4 యేళ్ల జైలుశిక్ష విధిస్తూ శనివారం తీర్పు వెల్లడించిన విషయం తెలిసిందే. అఫ్జల్ తమ్ముడు ముక్తార్ అన్సారీకి 10 యేళ్ల జైలుశిక్ష విధించింది. గ్యాంగ్‌స్టర్ నిరోధక చట్టం కింద అన్సారీ సోదరులపై 2007లో కేసు నమోదైంది. 1996లో విహెచ్‌పి నాయకుడు నంద కిషోర్ కిడ్నాప్, 2005లో బిజెపి ఎమ్మెల్యే కృష్ణానంద్‌రాయ్ హత్య కేసుల్లో అన్సారీ సోదరులు దోషులుగా తేలారు. వీరిపై 2007లో కేసులు నమోదు కాగా, యుపి కోర్టు ఇటీవలే తీర్పు వెల్లడించింది.

## మరో 14 మొబైల్ యాప్‌లపై నిషేధం

### ఉగ్రవాదాన్ని ప్రోత్సహించడం వల్లే..



**న్యూఢిల్లీ, మే 1:** ఉగ్రవాదుల సమాచార వ్యవస్థపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ క్రమంలో జమ్ముకాశ్మీర్‌లోని ఉగ్రవాదులకు పాక్ నుంచి వారి బాస్‌లు కోడెడ్ సందేశాలు పంపుతున్న 14 మొబైల్ యాప్స్‌ను కేంద్రం బ్లాక్ చేసింది. పాకిస్థాన్‌లోని ఉగ్రవాదులు కాశ్మీర్‌లో క్షేత్రస్థాయిలో పనిచేసే తమ కార్యకర్తలు, ఆపరేటివ్‌లకు సూచనలు, సందేశాలు పంపేందుకు వీటిని వినియోగిస్తున్నట్లు తేలింది. జాతీయ భద్రతకు ముప్పుగా మారిన మొబైల్ అప్లికేషన్లపై కేంద్రం కొన్నేళ్లుగా చర్యలు తీసుకుంటోంది. కేంద్రం తాజాగా బ్లాక్ చేసిన వాటిలో క్రిప్‌వైజర్, ఎనిగ్మా, సేఫ్‌వైజ్, వికర్‌మి, బ్రియార్, బీఛాట్, నాండ్‌బాక్స్, కొనియాన్, ఐఎంఒ, ఎలిమెంట్, సెకండ్‌లైన్, జంగీ, త్రిమా ఉన్నాయి. దేశంలోని ఇంటెలిజెన్స్ ఏజెన్సీల సిఫారసులమేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ యాప్స్ భారత చట్టాలను ఉల్లంఘించడంతో పాటు జాతీయ భద్రతకు ముప్పుగా మారాయి. కాశ్మీర్‌లోని క్షేత్రస్థాయి ఉగ్ర వాదుల కదలికలు, వారి సమాచార మాధ్యమాలపై ఏజెన్సీలు దృష్టిపెట్టాయి. కొన్ని యాప్‌లకు దేశీయంగా ఒక్క ప్రతినిధి కూడా లేని విషయం బయటపడింది. ఇలాంటి వాటిలో జరిగే కార్యకలాపాలు గుర్తించడం చాలా కష్టం అని ఓ అధికారి పేర్కొన్నారు. ఇప్పటికే కేంద్రం దాదాపు 250 చైనా యాప్‌లను నిషేధించింది. దేశ సార్వభౌమాధికారం, సమగ్రతను కాపాడేందుకు వాటిపై నిషేధం విధించినట్లు కేంద్రం అప్పట్లో తెలిపింది. వాటిలో టిక్‌టాక్, షేరిట్, వీఛాట్, హెలోలాంటి పాపులర్ మొబైల్ అప్లికేషన్లున్నాయి.

## 8న ప్రియాంకగాంధీ తెలంగాణకు రాక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే1:** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారైంది. మే 8వ తేదీన ప్రియాంక గాంధీ హైదరాబాద్‌కు రానున్నారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె సరూర్ నగర్‌లో తెలంగాణ కాంగ్రెస్ నిర్వహించనున్న నిరుద్యోగ నిరసన ర్యాలీలో పాల్గొననున్నారు. ఈనెల 5వ తేదీనే ప్రియాంకగాంధీ తెలంగాణకు వస్తారని ఇటీవల కాంగ్రెస్ నేతలు ప్రకటించారు. అయితే ప్రియాంక ప్రస్తుతం కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజిబిజీగా ఉన్నారు. దీంతో ఎఐసిసి తెలంగాణ కాంగ్రెస్ ప్రకటించిన షెడ్యూల్‌ను మార్చింది. ఎఐసిసి మార్చిన షెడ్యూల్ ప్రకారం ఈనెల 8వ తేదీన ప్రియాంక గాంధీ తెలంగాణకు రానున్నారు.

## టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం

### చైర్మన్ జనార్ధన్ రెడ్డిని ప్రశ్నించిన ఇడి

**హైదరాబాద్, మే 1, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పేపర్ లీక్ స్కాంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్ట రేట్ (ఈడీ) అధికారులు విచారణ వేగవంతం చేశారు. ఈ స్కాంలో 38 లక్షల రూపాయలకు పైగా నగదు లావాదేవీలు జరిగినట్లు పోలీసు శాఖ జరిపిన విచారణలో తే లడం తెలిసిందే. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి 19 మందిని పోలీసులు అరెస్టు చేయగా ఇందులో టిఎస్‌పిఎస్‌సికి చెందిన ఉద్యోగులు ప్రవీణ్, రాజశేఖర్‌లు కీలకంగా వ్యవహరించడం తెలిసిందే. ఈ కేసులో ఓవైపు పోలీసు శాఖ ఏర్పాటు చేసిన సిట్ విచారణ కొనసాగుతుండగానే మనీలాండరింగ్ కోణంలో ఈడీ విచారణను చే యసాగడం గమనార్హం. ఇందులో భాగంగా ఈడీ అధికారులు మొదట టిఎస్‌పిఎస్‌సి సెక్షన్ ఆఫీసర్ శంకర లక్ష్మిని, ఈ కేసుపై పోలీసులకు ఫిర్యాదు చేసిన మరో సెక్షన్ అధికారి సత్యనారాయణలను ఇప్పటికే విచారించి వారి వాంగ్మూలం తీసుకోవడం తెలిసిందే. ఆ తరువాత చంచల్‌గూడ జైల్లో వున్న ప్రవీణ్, రాజశేఖర్‌లను కోర్టు అనుమ తితో నాలుగు రోజుల పాటు జైల్లోనే విచారించారు. ఇలా టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో నలుగురిని విచారించి వారి నుంచి వివరాలు సేకరించిన ఈడీ అధికారులు సోమవారం నాడు కమిషన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, కార్యదర్శి అనితా రామచంద్రన్‌లను ఎనిమిదిన్నర గంటలకుపైగా విచారించారు. మొదట ఇద్దరు అధికారులకు సమా చారం అందించి బషీర్‌బాగ్‌లోని తమ కార్యాలయానికి మధ్యాహ్నం 12 గంటల సమయంలో విచారణకు పిలిపించారు. అనంతరం వీరిని రాత్రి ఎనిమిదిన్నర గంటల వరకు విచారించారు. ఈ సందర్భంగా జనార్దన్ రెడ్డి, అనితా రామచంద్రన్‌లపై అనేక అంశాలపై ఈడీ అధికారులు ప్రశ్నల వర్షం కురిపించారు. వీరిద్దరిని టిఎస్‌పిఎస్‌సి నిబంధనల గురించి ప్రశ్నించినట్లుగా తెలిసింది. టిఎస్‌పిఎస్‌సిలో నిబంధనల గురించి జనార్దన్ రెడ్డి, అనితా రామచంద్రన్‌లు ఈడీ అధికారులకు వివరించగా నియమాలు ఇంత కఠినంగా వున్న క్రమంలో ఒకేసారి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ సహా మరికొన్ని పరీక్షలకు సంబంధించిన ప్రశ్నా పత్రాల ఎలా బయటకు వచ్చాయని ఈడీ అధికారులు మళ్లీ ప్రశ్నించినట్లు తెలిసింది. ఈ గోల్‌మాల్‌లో కీలకంగా వున్న ప్రవీణ్‌తో పాటు రాజశేఖర్ సహా మరో ఇద్దరు గ్రూప్ వన్ పరీక్షలు ఎలా రాశారు...? ఇందుకు టిఎస్ పిఎస్ సిలో వున్న నిబంధనలు ఏమిటీ...? అని ఈడీ అధికారులు జనార్దన్ రెడ్డి, అనితా రామచంద్రన్‌లను ప్రశ్నించారని సమాచారం. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాం ఎక్కడ ఎలా మొదలయ్యింది...? ఏ దశలో వెలుగు చూసింది...? ఇందులో కుట్రదారులు ఎవరు...? ఇంకా ఎవరైనా వున్నారా...? ఈ గోల్‌మాల్‌లో నగదు చేతులు మారింది ఎంత...? ఎలా చేతులు మారింది...? హవాలా ద్వారా మారిన మాట నిజమేనా...? అనే అంశాలపైనా ఈడీ అధికారులు జనార్దన్ రెడ్డి, అనితా రామచం ద్రన్‌లను ప్రశ్నించారని సమాచారం. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీక్ స్కాంలో వ్యక్తి గతంగా మీ ఇద్దరి వైఫల్యం ఎంతమేర వుంది...? ఇలా ఎందుకు జరిగింది...? మీరు వి ధులు స క్రమంగా నిర్వహించలేదా...? నిర్వహించినా కుట్ర కారణంగా పేపర్ లీక్ అయ్యిందా...? అని ఈడీ అధికారులు ఇద్దరిని ప్రశ్నించినట్లు సమాచారం. ఈ కేసు లో అవసరం అయితే మరోసారి విచారణకు హాజరు కావాల్సి వుంటుందని జనార్దన్ రెడ్డి, అనితా రామచంద్రన్‌లను ఈడీ అధికారులు కోరినట్లు సమాచారం.

## ఎపి సిఎం జగన్‌తో యుఎఇ రాయబారి అబ్దుల్‌నాసర్ అల్షాలి భేటీ

**విజయవాడ,మే1,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం కార్యాలయంలో సోమవారం ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌ను భారత్‌లో యూఏఈ రాయబారి అబ్దుల్‌నాసర్ అల్షాలి కలుసుకున్నారు. ఇరువురు కొద్ది సేపు బేటీ అయార్యరు.ఏపీలో పెట్టుబడులు, అవకాశాలపై చర్చించారు. ఎలాంటి సహకారాలు అం దించడానికైనా పెటుబడులు పెట్టాడానికి ముందుకు వస్తే రాష్ట్రం తరపున సహకరిస్తామని సీఎం జగన్ తెలిపారు.

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
స్వల్పకాలిక వేలం ప్రకటన

లేఖ సంఖ్య: 1412/2022/ఎస్6, తేదీ: 29.04.2023

అటవీశాఖ నిర్మల్ జిల్లాలో దిమ్మదుర్తి రేంజ్ పరిధిలో తుర్కం చెరువు మరియు దాని చుట్టుప్రక్కల సమగ్ర అభివృద్ధి కోసం కన్సల్టెంట్‌ని నియమించడం కోసం కొటేషన్ (RFQ) కోసం గాను ఆసక్తి గల కాంట్రాక్టర్స్/సంస్థల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడుతున్నవి. ఈ కార్యాలయములో సమర్పించే తేదీ: 02.05.2023 నుండి 10.05.2023 వరకు కార్యాలయపు పని వేళలలో టెండర్ పత్రం స్వీకరించగలరు. మిగతా వివరములకు మరియు నిబంధనల కొరకు జిల్లా అటవీ అధికారి, నిర్మల్ కార్యాలయము నందు లేదా ఫోన్ నెంబరు యందు సంప్రదించగలరు. (9346679091).

సం/-. జిల్లా అటవీఅధికారి, నిర్మల్

DIPR.No.222-DP/CL/Advt/1/2023-24 తేదీ:01.05.2023


న్యూ ఫొటో లుక్: అషూరెడ్డి

# బాలకృష్ణ సినిమాతోనే మోక్షజ్ఞ అరంగేట్రం

'నందమూరి' నట వారసుడు మోక్షజ్ఞ. ఎంట్రీ కోసం అభిమానులలో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ఇప్పటికే విదేశాల్లో నటన పై కోర్సులు చేస్తున్నారట ఆయన.. కాగా మోక్షజ్ఞ తొలి చిత్రానికి ముహూర్తం కుదిరిందని టాక్.. ఈచిత్రానికి బోయపాటి శ్రీను దర్శకుడు అంటున్నారు.. ఈచిత్రం లో మోక్షజ్ఞ మెయిర్ లీడ్ కాద.. త్వరలో బాలయ్య తో బోయపాటి శ్రీను చేయబోయే సినిమా నవంబర్ నుంచి సెట్స్‌పైకి వెళ్లనుంది.. అఖండ2గా రాబోతున్న ఈచిత్రంలో మోక్షజ్ఞకు కూడ స్పెషల్ రోల్ రాశారని తెలిసింది. బోయ పాటితో అయితేనే మోక్షజ్ఞ ఎంట్రీ ఓ రేంజ్‌లో ఉంటుందని బాలకృష్ణ భావిస్తున్నారని తెలిసింది.. అదే జరిగితే ఫ్యాన్స్‌కు పండగే ఇది.. మరో వైపు బాలయ్య సినిమాతోనే మోక్షజ్ఞ ఎంట్రీ ఉంటే బాగుం టుందని నందమూరి ఫ్యాన్స్ అభిప్రాయం వ్యక్తంచేస్తూ ఆనందంలోఉన్నారు.



# 'భోళాశంకర్' వింటేజ్ మాస్ లుక్

మెగాస్టార్ చిరంజీవి, మెహర్ రమేష్, అనిల్ సుంకర మెగా మాసివ్ మూవీ భోళాశంకర్. నుంచి చిరంజీవి వింటేజ్ లుక్ పోస్టర్లను తాజాగా విడుదల చేశారు... మెగాస్టార్ చిరంజీవి స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర అత్యంత ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్‌లో హై అక్టేస్ ఇంటర్వెల్ ఎపిసోడ్‌ను పూర్తిచేశారు. దీంతో 80శాతం షూటింగ్ పూర్తయింది... మేడే సందర్భంగా చిరంజీవి వింటేజ్ మాస్ లుక్‌లో కన్పించే మూడు కొత్త పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో మెగాస్టార్ గ్రే కలర్ యూనిఫాంలో టాక్సీడ్రైవర్‌గా కన్పిస్తున్నారు.. ఓ పోస్టర్‌లో టీ




టైమ్‌ని ఆస్వాదిస్తూ కన్పించారు. చార్మింగ్ స్టైల్‌తో యంగ్ అండ్ డైనమిక్‌గా కన్పిస్తున్నారు మెగాస్టార్.. చిరంజీవి, తమన్నా, కీర్తిసురేష్, వెన్నెల కిశోర్ ఇతరులతో కూడిన ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించనున్న ఈ చిత్రం తదుపరి షెడ్యూల్ కోల్‌కతాలో ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత చిరంజీవి తమన్నాపై ఓ పాటను చిత్రీకరించేందుకు యూరప్ వెళ్లనున్నారు.. మహతి స్వరసాగతర్ రాకింగ్ నెంబర్‌ను స్కోర్ చేశారు. యూరప్ నుంచి తిరిగి వచ్చిన తర్వాత కొంత టాకీ పార్ట్ క్లైమాక్స్ షూట్, భారీ సెట్ సాంగ్ చిత్రీకరిస్తారు. దీంతో జూన్ నెలాఖరుకు సినిమా షూటింగ్ మొత్తం పూర్తవుతుంది.. సినిమాకు సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు కూడ శరవేగంగా జరుగుతున్నాయి.. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న ఈ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌లో ఎమోషన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ మరియు యాక్షన్ సముపాళ్లలో ఉండనున్నాయి..తమన్నా హీరోయిన్‌గా, కీర్తిసురేష్ చిరంజీవికి సోదరిగా నటిస్తున్నారు.. సుశాంత్ ఈసినిమాలో లవర్‌బాయ్ పాత్రలో కన్పించనున్నారు. భోళాశంకర్ ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'మోసగాళ్లకు మోసగాడు' రీరిలీజ్

సూపర్‌స్టార్ కృష్ణ జయంతి పురస్కరించుకుని మే 31న అభిమానుల కోరిక మేరకు 'మోసగాళ్లకు మోసగాడు' చిత్రాన్ని మళ్లీ విడుదల చేస్తున్నామని ప్రముఖనిర్మాత ఘట్టమనేని ఆదిశేషగిరిరావు తెలిపారు.. పద్మాలయ సంస్థకు పునాది మోసగాళ్లకు మోసగాడు.. చిత్రం... ఎన్నో విజయవంతమైన చిత్రాలు తీసినప్పటికీ మాకుఎప్పటికీ గుర్తుండిపోయేలా చిత్రం అన్నారు. అభిమానుల కోరిక మేకరకు కృష్ణగారి జయంతిని పురస్కరించుకుని మే 31న ఈచిత్రాన్ని అన్ని హంగులతో 4కేలో మళ్లీ విడుదల చేస్తున్నామని తెలిపారు. ఈమేరకు సోమ వారం మీడియాతో మాట్లాడారు. కార్యక్రమంలో ప్రముఖ నిర్మాత అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, దర్శకుడు బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ఆ రోజుల్లో ఈసినిమాను తీయటానికి మాకు స్ఫూర్తి ఎన్టీఆర్‌గారే అన్నారు. అయన ఎన్‌ఎటి ద్వారా ఎన్నో విజయవంతంమై చిత్రాలు తీశారన్నారు. మనం కూడ సంస్థను




స్థాపించి చిత్రాలు తీయాలనే కోరికతో స్థాపించబడ్డ సంస్థ పద్మాలయ అన్నారు. మోసగాళ్లకు మోసగాడు తర్వాత పండంటి కాపురం, దేవుడు చేసిన మనుషులు, అల్లూరి సీతారామరాజు, పాడిపంటలు, చిత్రాలు జూబ్లీలు ఆడాయన్నారు. కృష్ణగారి జయంతి సందర్భంగా మే31న మోసగాళ్లకు మోసగాడు చిత్రాన్ని ఎంచుకోవటానికి కారణం కృష్ణగారి అభిమానులు అన్నారు. మళ్లీ థియేటర్‌లో విడుదల చేయమని కోరారని తెలిపారు.. అభిమానుల కోరిక మేరకు కృష్ణగారికి ఘనమైన నివాళిగా ఈచిత్రాన్ని మళ్లీ విడుదల చేయనున్నామని తెలిపారు.. అదే విధంగా కృష్ణగారు నటించిన అల్లూరి సీతారామరాజు విడుదలై నేటికి 49 ఏళ్లు పూర్తయిం దన్నారు. వచ్చే ఏడాది 50 ఏళ్లు పూర్తి అవుతుందన్నారు. కార్యక్రమంలో అశ్వనీదత్, తమ్మారెడ్డి భరద్వాజ, బి.గోపాల్, రామలింగేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

# 'రామబాణం' గ్యారెంటీ హిట్: గోపీచంద్

లక్ష్యం, లౌక్యం వంటి హిట్ సినిమాల తర్వాత గోపీచంద్, డైరెక్టర్ శ్రీవాస్ కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియాఫ్యాక్టరీ బ్యానర్‌లో రూపొందుతోంది.. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. డింపుల్ హాయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రం వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు.. గోపీచంద్ మాట్లాడుతూ, ఇంత మంచి కథను అందించిన భూపతిరాజాగారికి ధన్యవాదాలు అన్నారు. కమర్షియల్ ఫార్మాట్‌లో ఒక ఫ్యామిలీ ఎమోషన్ ఉంటే ఎంత బాగుంటుందో ఈ కథ అంత బాగుంటుందన్నారు. ఈ కథను వాసు అద్భుతంగా తెరకెక్కించారని తెలిపారు. మా గత చిత్ర లక్ష్యం, లౌక్యం మాదిరిగానే ఎంటం ర్టైన్‌మెంట్, ఎమోషన్స్ ఉంటాయన్నారు. డింపుల్ హాయతి బాగా చేసిందని, ఆమెకు మంచి




భవిష్యత్ ఉంటుందన్నారు. ఖుష్బుగారితో కలిసి నటించటం ఆనందంగా ఉందన్నారు. ఈసినిమా మే5న ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. అందరినీ కచ్చితంగా అలరిస్తుందని అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, ఈసంస్థ నిర్మాతలు, హీరో ఎపుడూ పాజిటివ్‌గా ఉంటారని అన్నారు. భూపతిరాజాగారు మంచి కథను అందించారన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి మరో మంచి విజయం దక్కాలని కోరుకుం టున్నానని అన్నారు. కార్యక్రమంలో హీరోయిన్ డింపుల్ హాయతి, సహనిర్మాత వివేక్ కూచిభొట్ల, రచయిత, నిర్మాత కోన వెంకట్, దర్శకుడు మారుతి, దర్శకుడు సంపత్‌నంది, నటుడు ఆలీ, సప్తగిరి, భూపతిరాజా, స్క్రీన్ ప్లే రచయిత అబ్బూరి రవి, రచయిత మధు, గీత రచయిత రామజోగయ్య శాస్త్రి, గీత రచయిత భాస్కరభట్ల మాట్లాడారు.

# 'బలగం' సంగీత దర్శకుడికి ఫాల్కే పురస్కారం



సూపర్‌డూపర్ బ్లాక్‌బస్టర్ హిట్ అయిన సినిమా బలగం.. బంధాలు, బంధుత్వాల గురించి మనసులను తాకి మరీ చెప్పిన చిత్రమిది.. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు.. హర్షిత్‌రెడ్డి, హన్షిత ఫ్యాషన్‌తో నిర్మించారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు ఈసినిమాను సమర్పిం చారు. కుటుంబ కథాచిత్రంగా ప్రేక్షకులను ఆకట్టుకుంది.. తెలంగాణ ఆత్మ, తెలంగాణ సంస్కృతి, తెలంగాణలో బంధాలు, బంధుత్వాలు, విలువలు మట్టివాసనను చెప్పిన బలగం చిత్రాన్ని ఎన్నో అవార్డులు వచ్చాయి.. తాజాగా 13వ దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లోనూ ఈ సినిమా పేరు మార్మోగుతోంది.. బలగం సంగీత దర్శకుడు భీమ్స్‌సిసిరోలియోకు ఉత్తమ సంగీత దర్శకుడిగా ఈవేదిక మీద అవార్డు దక్కింది. టీమ్‌తోపాటు నిర్మాత హర్షిత్‌రెడ్డి కూడ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకున్నారు. దాదాపు 780పైగా సినిమాలు ఈపోటీలో పాల్గొన్నాయి. 81 దేశాల నుంచి సంగీత దర్శఉకలు పోటీపడ్డారు. బలగం సంగీత దర్శకుడు బీమ్స్‌ను వరించిం ది.. ప్రియదర్శి పులికొండ హీరోగా నటించారు.. కావ్య కల్యాణ్‌రామ్ హీరోయిన్‌గా నటించింది..

# 'విమానం'లో అనసూయ లుక్

విలక్షణ నటుడు దర్శక, రచయిత సముద్రఖని ప్రధాన పాత్రలో వస్తున్న చిత్రం 'విమానం'.. అంగవైకల్యంతో బాధపడే మధ్య వయస్కుడిగా భార్య లేకపోయినా కొడుకుని అల్లారు ముద్దుగా పెంచే తండ్రి వీరయ్య పాత్రలో సముద్రఖని నటిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య అనుబంధం ఆ కుమారుడి విమానం ఎక్కాలన్న కోరిక చుట్టూ సినిమా సాగుతుంది.. ఈచిత్రంలో అనసూయ భరధ్వాజ్ పాత్ర ప్రత్యేకంగా ఉండబోతున్నట్టు తెలిసింది. తాజాగా విమానం చిత్రం మేకర్స్ మేడే సందర్భంగా అనసూయ భరద్వాజ్ లుక్‌తోకూడిన పోస్టర్‌ను విడుదల చేశారు. అందులో అనసూయ చీర ధరించి కన్పించింది.. ఈ లుక్‌న చూస్తుంటే ఆమెపాత్ర ప్రత్యేకంగా ఉంటుందని తెలుస్తోంది.. ఈచిత్రం జూనన 9న విడుదల కాబోతోందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



# రాజ్‌తరుణ్ 'పురుషోత్తముడు'

రాజ్‌తరుణ్ హీరోగా శ్రీ శ్రీదేవి ప్రొడక్షన్స్ అనే నూతన నిర్మాణ సంస్థ 'పురుషోత్తముడు' అనే చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో మేడే రోజున ఘనంగా ప్రారంభించారు.. రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా ప్రారంభించారు. రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి రామ్ భీమన దర్శకత్వం వహిస్తున్నారు. ముంబైకు చెందిన హాసిని సుధీర్ హీరో యిన్‌గా పరిచయం అవుతోంది.. పూజా కార్యక్రమాల అనంతరం తొలిసన్నివేశానికి ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణ కెమెరా స్విచ్చాన్ చేయగా, ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ క్లాప్ ఇచ్చారు. దర్శకుడు వీరశంకర్ గౌరవ దర్శకత్వం వహించారు. ఛాంబర్ ప్రెసిడెంట్ దామోదర ప్రసాద్, స్వామినాయుడు, రాజా రవీంద్ర, సూర్యకిరణ్, చేతన్ చీను, దాసరి కిరణ్‌కమార్, మధు మాదాసు తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరై యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. దర్శకుడు రామ్ బీమన మాట్లాడుతూ, కోవిడ్ తర్వాత సమయం తీసుకుని మంచి స్పాన్ ఉన్న




కథను రాసుకున్నానని తెలిపారు. ఆకతాయి చిత్రం తర్వాత చేస్తున్న సినిమా మంచి కథ కుది రిందన్నారు. ముంబైలో సెటిల్ అయిన తెలుగువారైన నిర్మాత రమేష్ తేజావత్, ప్రకాష్ తేజా వత్ నేను చెప్పిన కథను విని మన మూలాలను మర్చిపోకుండా కథను అంగీకరించా రన్నా రు.. గోపీసుందర్ సంగీతం అందిస్తున్నారని తెలిపారు. హైదరాబాద్, రాజమండ్రి, కేరళలో ఓ పాటను విదేశాల్లో తీయబోతున్నామని తెలిపారు జూన్ 1 నుంచి రెగ్యులర్ సూటింగ్ జరుగు తుందని తెలిపారు. రాజ్‌తరుణ్ మాట్లాడుతూ, దర్శకుడు కథ చెప్పగానే కొత్తగా అన్పించిం దన్నారు. చక్కటి ఫ్యామిలీ డ్రామా, అన్ని రకాల ఎమోషన్స్ ఉంటాయన్నారు. కార్యక్రమంలో గీత రచయిత రామజోగయ్యశాస్త్రి, సంగీత దర్శకుడు గోపీసుందర్, నిర్మాత రమేష్ తేజావత్, మరో నిర్మాత ప్రకాష్ తేజావత్, హీరోయిన్ హాసిని, సినిమాటోగ్రాఫర్ పిజి విందా మాట్లాడారు.

# 'మామా మశ్చీంద్ర' ఫస్ట్ సింగిల్

నైట్రో స్టార్ సుధీర్‌బాబు క్రేజీ ప్రాజెక్టు మామా మశ్చీంద్ర. లో త్రిపాత్రాభినయంలో కన్పించనున్నారు. యాక్టర్ ఫిల్మ్ మేకర్ హర్షవర్ధన్ దర్శకత్వం వహిస్తున్నారు.. ఈచిత్రాన్ని శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్‌ఎల్‌పిపై సునీల్ నారంగ్, పుస్కూర్ రామ్మోహన్‌రావు నిర్మించారు. ఇటీవల విడుదల చేసిన టీజర్ కు మంచి స్పందన వచ్చింది.. తాజా గా మొదటి సింగిల్ 'గాలుల్లోన...' లిరికల్ వీడియోను మే 4న విడుదల చేయను న్నారు. చైతన్ భరద్వాజ్ ఈచిత్రానికి సంగీతం అందిస్తు న్నారు.. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో సుధీర్‌బాబు, దుర్గా, డిజే గెటప్స్‌లో కన్పించారు.. మిర్నాలిని రవి డీజే వైపుచూస్తూ ఉండగా, ఈషారెబ్బా చేతిలో బర్గర్ పట్టుకున్న దుర్గాతో సెల్ఫీ తీసుకుంటుంది.. తెలుగు, హిందీ భాషల్లో రూపొందుతున్న ఈచిత్రాన్ని సృష్టి సెల్యులాయిడ్ సోనాలి నారంగ్ , సృష్టి సమర్పిస్తున్నారు.



# శరవేగంగా 'ఉస్తాద్ భగత్‌సింగ్' పనులు

గబ్బర్‌సింగ్ వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ , స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ మరో మాస్ ఎంటర్‌టైనర్ 'ఉస్తాద్ భగత్‌సింగ్' కోసం చేతులు కలిపారు.. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు.. ఈ చిత్ర నిర్మాణం పనులు శరవేగంగా జరుగు తున్నాయి.. ఇప్పటికే చిత్రీకరణ ప్రారంబ మైంది.. పది రోజులపాటు జరిగిన మొదటి షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరిం చారు మొదటి షెడ్యూల్‌కు సంబంధించిన ఎడిటింగ్ పనులు కూడ ఇప్పటికే మొదలయ్యాయి. తాజాగా మ్యూజిక్ సిట్టింగ్స్ కూడ మొదల వ్వటం విశేషం..పవన్, హరీశ్‌శంకర్ కలయిలో గబ్బర్‌సింగ్ ఎంతటి ఘనవిజయం సాధించిందో తెలిసిందే.. కాగా ఉస్తాద్ భగత్‌సింగ్ మ్యూజిక్ సిట్టింగ్స్ మొదలయ్యాయని తెలుపుతూ మేకర్స్ తాజాగా ఓ ప్రత్యేక వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో దేవిశ్రీ, హరీశ్‌శంకర్ ఎంతో హుషారుగా కన్పించారు.. మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామి మేకర్స్ తెలిపారు.



# 'సెల్ఫిష్' కోసం కొత్తగా ప్రయత్నిస్తున్నాం: దిల్‌రాజు

యంగ్ హీరో ఆశిష్, నూతన దర్శకుడు కాశీ విశాల్ దర్శకత్వంలో సుకుమార్ రైటింగ్స్‌తో కలిసి ప్రముఖ నిర్మాత దిల్‌రాజు, శిరీష్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న యూత్‌ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్ సెల్ఫిష్‌తో రాబోతున్నారు. పోస్టర్‌లో ఆశిష్ మాస్ క్యారెక్టర్, నిర్లక్ష్య ధోరణి వైఖరిని మనం ఇప్పటికే చూశాం.. సోమవారం ఫస్ట్‌సింగిల్‌ను లాంచ్ చేశారు. ఇది హీరో పాత్ర తాలూకా మరోకోణం చూపుతుంది.. ఇది సెల్ఫిష్ దిల్ కా ఫస్ట్ బీట్ ,..దిల్ ఖుష్ అనే పాటలో హీరోయిన్ పాత్ర పోషించిన ఇవానాని ఆరాధించే హీరో ఆనం దాన్ని



ప్రజెంట్ చేస్తుంది. పాటను తెలుగు, హిందీ పదాల అందమైన అల్లికతో రామజోగయ్య శాస్త్రి రాశా రు. మిక్కీ జే మేయర్ సంగీతం అందించారు. నిర్మాత దిల్ రాజు మాట్లాడుతూ, అందరూ కష్టపడి మంచి సాంగ్ చేశారన్నారు.కొత్తదనంతో తీసిన చిత్రాలు ప్రేక్షకులను మెప్పిస్తున్నాయ న్నారు.కొత్తదనం లేకపోతే చూడటానికి ప్రేక్షకులు రెడీగా లేరన్నారు..ఆశిష్, విశాల్ కాశీ, రామ జోగయ్యశాస్త్రి మాట్లాడారు. హర్షిత్‌రెడ్డి, హన్షిత రెడ్డి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. ఈచిత్రానికి అశోక్ బండ్రెడ్డి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.. షూటింగ్ హైదరాబాద్‌లో జరుగుతోంది.

# లవ్, సైకలాజికల్ థ్రిల్లర్ 'అన్వేషి'

ఓ యువకుడు డిటెక్టివ్ అవ్వాలనుకుంటాడు. అదే సమయంలో ప్రేమలో పడతాడు.. నచ్చిన అమ్మా యితో సంతోషంగా ఉంటాడు. అయితే అనుకోకుండా అతని జీవితం అనుకోని మలుపు తిరుగుతుంది..మా కథకు ఉన్న సంబంధం ఏంటినేది తెలియాలంటే అన్వేషి సినిమా చూడా ల్సిందే అంటున్నారు నిర్మాత టి.గణపతిరెడ్డి.. విజయ్ ధరణ్ దాట్ల, సిమ్రాన్ గుప్తా, అనన్య నాగళ్ల హీరోహీరో యిన్లుగా రూపొందుతున్న లవ్ అండ్ సైకలాజికల్ థ్రిల్లర్ అన్వేషి... రుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై విజె ఖన్నా దర్శ కత్వంలో టి.గణపతిరెడ్డి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. టీజర్ సోమవారంప్రముఖ నిర్మాత డి.సురేష్‌బాబు లాంచ్ చేశారు.



# వేసవిలో రీహైడ్రేట్ అవ్వాలంటే..



వేసవిలో బయటికి వెళ్లాలంటేనే భయమేస్తుంది. చిన్ని పిల్లల్ని, పెద్దవాళ్లని కంటికి రెప్పలా కాపాడుకోవాలి. బయటికెళ్లొచ్చిన వెంటనే రీహైడ్రేట్ అవ్వాలంటే కొన్ని చిట్కాలను పాటిస్తే సరి అవేంటంటే...

**నీళ్లు ...** శరీరాన్ని హైడ్రేట్ చేసే నీటితో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**కాఫీ, టీ..** మితమైన మోతాదులో కాఫీ, టీలతో శరీరానికి శక్తి వస్తుంది. అలాగే బాదంపాలు, టీలో దాల్చినచెక్క, లెమన్‌గ్రాస్, జాజికాయ వంటివి చేర్చడం ద్వారా హైడ్రేట్ అవొచ్చు.

**లోఫ్యాట్ మిల్క్...** పాలల్లో అధిక ఎలక్ట్రోలైట్ ఉంటాయి. ఇవి శరీరంలోని నీటి నిల్వలను సమతుల్యం చేయడానికి ఉపయోగపడతాయి.

**పండ్లు కూరగాయలు..** కొన్ని పండ్లు, కూరగాయల్లో 80-90 శాతం నీరు ఉంటుంది. డీహైడ్రేట్ అయ్యేటప్పుడు పండ్ల రసాలవల్ల ఉపశమనం పొందొచ్చు. విటమిన్ సి ఉన్న పండ్లు కూరగాయలకు ప్రాధాన్యతనిస్తే సత్వర ఫలితాన్ని పొందుచ్చు.

**ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్ ...** సమస్య ఎక్కువై వాంతులు విరేచనాలు వంటివి వస్తే.. ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్ వినియోగించాలి. ఇందులో ఎక్కువ శాతం సోడియం, క్లోరైడ్, ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల అలసట, నీరసం తగ్గుతాయి. ❑

# రోబోటిక్స్‌తో ప్రయోగాత్మక పాఠాలు

చెవులతో విన్న దాని కంటే కళ్లతో చూసిందే మనకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది. పిల్లలూ చిన్నతనం నుంచే ఇలాంటి ప్రయోగాత్మక పద్ధతుల్లో పాఠాలు వింటే ఆ కాన్సెప్ట్‌ను ఇక వారు మర్చి పోయే ప్రసక్తే ఉండదు. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొనే రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రయోగాత్మకంగా పిల్లలకు పాఠాలు చెబుతున్నారు చెన్నైకి చెందిన ఇద్దరు అక్క చెల్లెళ్లు అదితి, దీప్తి, శాస్త్ర సాంకేతిక రంగాల్లో అమ్మాయిల ప్రాతినిధ్యం పెంచడానికి. పాఠశాల దశ నుంచే బాలికల్లో ఈ దిశగా ఆసక్తి రేకెత్తించేందుకు ఏకంగా ఓ సంస్థనే నెలకొల్పారు. ఈ వేదికగా అక్కడి స్కూళ్లలో విభిన్న బోధనా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఎంతోమంది బాలికల ఉన్నత భవిత కోసం పాటు పడుతున్నారీ సోదరీమణులు. ఇంటా, బయటా టెక్నాలజీని వేదికగా చేసుకుంటే అమ్మాయిలు తమ సమస్యల్ని పరిష్కరించుకోవడం సులభమవు తుందంటోన్న ఈ టెకీ సిస్టర్స్ గురించి తెలుసుకుందాం.

పైకి విసిరిన బంతి తిరిగి కిందే ఎందుకు పడుతుంది? నీళ్లు పల్లానికే ఎందుకు ప్రవహిస్తాయి? విమానం ఆకాశంలో ఎలా ఎగరగలుగు తుంది? మనలో చాలామందికి చిన్న వయసులో ఇలాంటి ప్రశ్నలు తలెత్తే ఉంటాయి. వీటికి వివరణాత్మక సాధానం తప్ప ప్రయోగాత్మక సమాధానం దొరికింది మనలో చాల తక్కువ మందికే అని చెప్పచ్చు. కానీ తన తండ్రి పోత్సాహంతో అదితి దీప్తి మాత్రం ఇలాంటి ఎన్నో ప్రశ్నలకు ప్రయోగాత్మకంగా సమాధానం తెలుసు కోగలిగారు. తద్వారా విషయమ పరిజ్ఞానమే కాదు. శాస్త్ర సాంకేతికత పైనా పట్టు పెంచుకోగలిగారు.

**ఆ చర్చలే బీజం వేశాయి!** ఎంచుకున్న కెరీర్‌లో రాణించాలంటే పాఠశాల దశలోనే దానికి సంబంధించిన బీజం పడాలంటు న్నారు అదితి, దీప్తి. చిన్న వయసులో ఏ సందేహమొచ్చినా నాన్న మాకు ప్రయోగాత్మకంగా వివరించేవారు. ఇక వారాంతాలో పత్రికల్లో వచ్చిన వార్తల గురించి మరింత లోతుగా చర్చించే వాళ్లం దీనివల్ల చుట్టూ ఉన్న ప్రపంచం గురించి సమగ్ర అవగాహన ఏర్పడింది. ఈ ఆసక్తితోనే ప్రతి అంశం గురించి లోతు పరిశోధించి తెలుసుకునే వాళ్లం. అంటున్నారీ అక్కచెల్లెళ్లు.



ఇలా తండ్రి ప్రోత్సాహంతో తమకు నచ్చిన రంగాల్లో ఉన్నత విద్యను అభ్యసించారీ ఇద్దరు సోదరీ మణులు. ఈ క్రమలో నార్త్ కరోలినా చాపెల్ హిల్ యూని వర్సిటీ' నుంచి న్యూరో సైన్స్ విభాగంలో పిహెచ్‌డి పూర్తిచేసిన దీప్తి ఆపై కొన్నాళ్ల పాటు న్యూరోసైన్స్ టెక్నాలజీకి సంబంధించిన పలు స్టార్టప్స్‌లో పని చేసింది. ఇక సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ నుంచి పబ్లిక్ పాలసీ విభాగంలో మాస్టర్స్ పూర్తిచేసిన అదితి.. కొన్నేళ్ల పాటు లీగల్ ఇంటర్న్‌గిగా, రీసెర్చ్ ఫెలోగా కొనసాగింది.

**బాలికల బంగారు భవితకు...** విదేశాల్లో చదువు పూర్తిచేసి, ఉద్యోగాలు చేసే క్రమంలో అక్కడి విద్యా విధానాలకు మన దేశంలోని విద్యా విధానానికి ఉన్న వ్యత్యాసాన్ని అర్థం చేసుకున్నారు అదితి, దీప్తి, దీనికి తోడు మన దేశంలో శాస్త్రసాంకేతిక రంగాల్లో అమ్మాయిలు బాగా వెనకబడి ఉన్నట్లు గుర్తించారు. అందుకే ఎలాగైనా ఈ గ్యాప్‌ని తగ్గించాలనుకున్నా. ఈ క్రమంలోనే తాము చిన్నతనం నుంచి నేర్చుకున్న ప్రయోగాత్మక పద్ధతుల్ని ఈ తరం పిల్లలపై అప్లై చేయాలనుకున్నారీ అక్కచెల్లెళ్లు. నిరక్షరాస్యత, ఆర్థిక పరిస్థితులు సహకరించక.. ఇలా పలు కారణాల రీత్యా మన దేశంలో చాలామంది బాలికలు ఉన్న చదువులకు నోచుకోలేకపోతున్నారు. దీనికి తోడు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అమ్మాయిల సంఖ్యను వేళ్ల మీద లెక్కపెట్టచ్చు. కానీ భవిష్యత్తంతా ఈ రంగాలదే? కాబట్టి వారిలో సృజనాత్మక, విశ్లేషణాత్మక నైపుణ్యాలు పెంచడం చాలా ముఖ్యం తద్వారా వారిలో విషయ పరిజ్ఞానం పెరగడమే కాదు. కెరీర్‌లోనూ ఉన్నత అవకాశాలు అందుకోగలుగుతారు. ఈ ఆలోచనతోనే రోబోటిక్స్ లెర్నింగ్ సొల్యూషన్స్ పేరుతో ఓ విద్యా సంస్థను ప్రారంభించాం. అంటూ చెప్పుకొచ్చారీ సోదరీమణులు.

**విద్యా బోధన అలా !....** తమ సంస్థ వేదికగా అక్కడ స్కూళ్లు, అనాథాశ్రమాల్లో బాలికల కోసం కోడింగ్, రోబోటిక్స్‌కు సంబంధించిన ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు అదితి, దీప్తి. గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేద పిల్లలకు విద్య, ఉద్యోగాల అవసరం ఎంతో ఉంటుంది. కానీ అక్కడ వాళ్లు చదువుకోవడానికి తగిన వనరులు , సదుపాయాలు లేకపోవడం మనం చూస్తుంటాం. అందుకే అలాంటి ప్రాంతాల పైనే దృష్టి సాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మేం నిర్వహించే తరగతుల్లో భాగంగా కోడింగ్, రోబోటిక్స్, వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానానికి సంబంధించిన అంశాలపై బాలికల్లో సమగ్ర అవగాహన తీసుకొస్తున్నాం. బొమ్మలు, డ్రోన్స్, బ్లాక్స్, వంటి పరికరాల్ని/వస్తువుల్ని ఉపయోగించి విద్యా బోధన చేస్తున్నాం. ఇలాంటి వస్తువులు పరికరాలు పిల్లల్ని ఇట్టే ఆకట్టుకోవడంతో పాటు వారిలో ఏకాగ్రతనూ పెంచుతాయి. అలాగే ఈ తరగతుల వల్ల చిన్నరుల్లో సృజనా త్మక , విశ్లేషణాత్మక, కమ్యూనికేషన్ నైపుణ్యాలూ మెరుగవుతాయి. ఇలా ఈ 13 ఏళ్లలో సుమారు 30 వేల మందికి పైగా పిల్లలు ఆయా అంశాల్లో పూర్తి నైపుణ్యాలు సంపాదించుకోగలి గారు. అలాగే మరికొంతమంది ఈ రంగాల్లో ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. భవిష్యత్తులో అమ్మాయిలకు ఈ రంగాల్లో ఇంటర్‌షిప్స్ ఉద్యోగావకా శాలు అందించాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాం. తద్వారా శాస్త్రసాంకేతిక రంగాల్లో అమ్మా యిల ప్రాతినిధ్యం పెంచ డమే మా లక్ష్యం అంటున్నారీ అక్క చెల్లెళ్లు. ❑



# తల కింద ఎత్తు సరిగా ఉందా..



మెడనొప్పా? వంటగదిలో అదే పనిగా విరామం లేకుండా పనిచేయటం, కంప్యూటర్ ముందు ఎక్కువ సమయం కూర్చోవటం, పడుకున్నప్పుడు తలకింద ఎత్తు సరిగా లేకపోవటం ఇలా దీనికి బోలెడు కారణాలు. తగ్గించుకోవాలంటే..

- మెడ నొప్పి ఉంటే దానితో పాటు తలనొప్పి వచ్చే అవకాశాలు ఎక్కువ. నొప్పి ఉన్న ప్రాంతంలో వేడి లేదా చల్లటి నీళ్లతో కాపడం పెట్టొచ్చు. అలా చేస్తే కొంత ఉపశమనం పొందొచ్చు.
- రోజూ తేలికపాటి వ్యాయామాలు చేస్తూ ఉంటే క్రమంగా నొప్పి తగ్గుతుంది. ఫిజియోథెరపీ చేయించుకున్నా మంచిదే.
- మెడనొప్పి ఎక్కువగా అనిపిస్తే పనికి కొంత విరామం ఇవ్వండి. కంప్యూటర్‌ని తదేకంగా చూస్తూ ఉండక మధ్యమధ్యలో నాలుగడుగులు వేయండి. ఒత్తిడి ఎక్కువగా ఉన్నా తలతో పాటు మెడ కూడా నొప్పి వస్తుంది. ఒత్తిడిని తగ్గించేందుకు పాటలు వినడం, ధ్యానం వంటివి చేయాలి.
- స్మార్ట్ ఫోను చూసే సమయాన్ని తగ్గించుకోవాలి. ఆఫీసులో మీ కుర్చీ ఎత్తు మీ ఎత్తుకు తగినట్లుగా ఉందా లేదా అనే విషయాన్ని గమనించుకోవాలి. అలాగే పని చేసేటప్పుడు అవసతతరమైతే మెడకు బెల్టు ధరిచండి.
- నిద్రించే సమయంలో తలకింద ఎత్తుని సరిచూసుకోండి నొప్పి నుంచి ఉపశమనం పొందేందుకు ఇంట్లో వారితో మసాజ్ చేయించుకోండి. సమస్య తీవ్రంగా బాధిస్తుంటే మాత్రం వైద్యులను సంప్రదించాలి. ❑

# స్నేహహస్తం సరైనదేనా?



కొంచెం అందమైన ఫొటో ఉంచినా.. సృజనాత్మక చూపించినా.. సామాజిక మాధ్యమాల్లో అమ్మాయిల ఖాతాలకు ఫ్రెండ్ రిక్వెస్టులు, అను సరించేవారి సంఖ్య పెరుగుతుంటాయి. వారిలో కొందరి ప్రవర్తన నచ్చి మాటా కలుపుతుంటారు. మరి ఆ స్నేహహస్తం. సరైనదేనా గమనించుకోండి..

నిజాయతీతో కూడిన వాళ్లే స్నేహితులవుతారని ఊహించలేం. కాబట్టి, భవిష్యత్ ప్రమాదాల నుంచి తప్పించుకోవాలంటే కొంత జాగ్రత్తతో ఉండటం మంచిదే. రిక్వెస్ట్/మెసేజ్ పంపిన వారిని వెంటనే జోడించుకుంటూ వెళ్లకండి. వాళ్ల ప్రొఫైల్‌ని గమనించండి. కేవలం పేరు, ఫొటోలే ఉన్నాయా.. సంబంధిత వివరాలేమైనా ఉన్నాయా పరిశీలించండి. సొంత ఖాతాని ఎవరైనా.. అందంగా ఆకర్షణీయంగా ఉండేలా చూసుకుంటారు. అలా కాకుండా అతి తక్కువ వివరాలున్నాయంటే అనుమానించాల్సిందే. అలాగే ఎన్ని రోజులుగా వాడుతున్నారు, అనుసరిస్తున్నవారి సంఖ్య, స్నేహితుల వివరాలనూ గనమించుకోవాలి. సామాజిక మాధ్యమాలన్నాక ఫొటోలను షేర్ చేయడం మామూలే. ఖాతాకి ఉన్న ఫొటో మినహా వేరేవేవీ లేకపోయినా నకలుగా భావించండి. సరే.. చాలామందికి వ్యక్తిగత ఫొటోలుంచడం నచ్చదు. కానీ వేరే అంశాలపైనా ఆసక్తి లేకుండా ఉండదు కదా! అలా లేకపోతే అసలు ఖాతానే అనవసరం. కాబట్టి, దీన్నీ పరిగణనలోకి తీసుకోండి. తమ గురించి తాము గొప్పలు చెప్పుకోవడం.. సంభాషణలన్నీ హోదా చుట్టూ, ఖరీదైన విషయాల చుట్టూనే తిరుగుతన్నా.. వాళ్లేదో దాయాలని చూస్తున్నట్లే, నిజమైన స్నేహం కావాలని చాలామందికి ఉంటుంది. కానీ తగినవాళ్లని ఎంచుకోవడమే ముఖ్యం. ఆన్‌లైన స్నేహాలు అనుకున్నంత ఆరోగ్యకరం కాకపోవచ్చు. కాబట్టి, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు వంటివి పంచుకోకండి ముఖ్యంగా మనసు అందిస్తున్న సంకేతాలను గమనించుకోండి. ❑

# అరటితో చర్మ సౌందర్యం



చర్మ సౌం దర్యానికి అరటి! అరటిపండులో పోష కాలు పుష్కలం. అంతే కాదు అరటిపండు చర్మ సౌందర్యానికి కూడా పనికొస్తుంది.బనానా ఫేస్‌మాస్క్‌లతో చర్మ సౌందర్యం రెట్టింపవుతుంది.

**మొటిమల నివారణకు :** రెండు టేబుల్ స్పూన్ల అరటిపండు గుజ్జు, ఒక టేబుల్ స్పూన్ బేకింగ్ సోడా, అరటేబుల్ స్పూన తాజానిమ్మరసం మూడింటిని గిన్నెలో వేసి మెత్తగా పేస్టులా చేయాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకుని పది నిమి షాల తర్వాత చల్లని నీటితో కడుక్కో వాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే సమస్య తలెత్తదు.

**ముడతలు పోవాలంటే :** రెండు టేబుల్‌స్పూన్ల అరటిపండు గుజ్జు, ఒక టేబుల్‌స్పూను పెరుగు, అరటేబుల్‌స్పూను తాజా నిమ్మరసం కలిపి ఆ పేస్టును ముఖానికి రాసుకోవాలి. అరగంట తరువాత చల్లటి నీళ్లతో కడుక్కోవాలి. ఇలా వారానికి మూడు నాలుగుసార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**నిగారింపుకోసం..** రెండు టేబుల్‌స్పూన్ల అరటిపండు గుజ్జు, ఒక టేబుల్ స్పూను తేనె రెండూ కలిపి పేస్టులా చేసి ఆ మిశ్రమాన్ని ముఖానికి రాసుకోవాలి. ఇరవై నిమిషాల తర్వాత నీళ్లతో కడుక్కోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే ముఖం కాంతివంతంగా ఉంటుంది. ❑

## చెలి చిట్కా



వేపుడు పులుసు.. కూర ఏదైనా ఉప్పు ఎక్కువైతే దానిలో పచ్చి ఉల్లిపాయ ముక్కలు వేయండి. పావు గంట తర్వాత వాటిని తీసేస్తే సరిపోతుంది.

# పనసపండు కూల్ షేక్



**కావలసినవి :** సనసపండు ముక్కలు- ఒక కప్పు, పాలు-ఒక కప్పు, పంచదార-తగినంత, యాలకులు । రెండు.

**తయారు :** ముందుడీ పనసపండు ముక్కల్లో విత్తనాలు తీసేయాలి. తరువాత ఆ ముక్కలను మిక్సీలో వేసి పాలుపోసి, యాలకులు వేసి, తగినంత పంచదార వేసి పట్టుకోవాలి. అవసరమైతే కొన్ని నీళ్ల పోసుకోవాలి. ఐస్‌క్యూబ్‌లు వేసి చల్లటి డ్రింక్‌ను సర్వ్ చేసుకోవాలి. ❑

# చదువు నిర్ణయం తీసుకునే ముందు..



హాజరైన ఎంట్రన్స్ పరీక్షలన్నింటిలోనూ మంచి మార్కులొచ్చాయి. ఇప్పుడు ఏ రంగాన్ని కెరియర్‌గా ఎంచుకోవాలో అని ఆందోళన చెందుతోంది. మెడిసిన్ చదవాలని ఉంది. మరోవైపు సివిల్స్ తీసుకుని ప్రజాసేవ చేయాలని ఉంది. ఇటువంట ప్పుడు మాత్రమే కాదు, కెరియర్‌కు సంబంధించి ఏ నిర్ణయం తీసుకోవాలన్నా కొన్ని సూచనలు ఇస్తున్నారు నిపుణులు. అవేంటో చూద్దాం.

- ఒత్తిడి తగ్గే వరకు ఏ నిర్ణయాన్నీ తీసుకోకూడదు. లేదంటే మంచి ఫలితాలు దక్కవు. భవిష్యత్తులో ఈ రంగంలో ఎందుకు అడుగుపెట్టానా అని అనిపించకూడదు. మనసుకు నచ్చినదే కాదు, దానికి భవిష్యత్తు ఉందో లేదో కూడా ఆలోచించగలగాలి. సరైన అవకాశాలు దక్కుతాయో లేదో విశ్లేషించుకోవాలి. ఇవన్నీ ఆలోచించాలంటే కాస్త ప్రశాంతంగా ఉండాలి.
- కెరీర్‌పై పూర్తి అవగాహన ఉన్నా కొన్ని సందర్భాల్లో ఆ రంగంలో మీరనుకున్న ప్రత్యేకతలు లేకపోవచ్చు. ముందుగా తెలిసిన, అనుభవజ్ఞుల వద్ద సమాచారాన్ని సేకరించాలి. ప్రస్తుత పరిస్థితిని మాత్రమే కాకుండా భవిష్యత్తులో ఆ కెరీర్ మీరనుకున్న ఫలితాలను ఇస్తుందా లేదా అని అంచనా వేయగలగాలి, ఆ తర్వాత నిర్ణయం తీసుకోవడానికి సిద్ధపడాలి.
- లక్ష్యంవైపు వెళ్లానుకోవడం సరైనదే. అయితే ఎంతవరకు సాధ్యపడుతుందో కూడా ఆలోచించాలి. మీరనుకున్న మార్గం గురించి ఇతరులు చెప్పేదాన్ని పూర్తిగా వినాలి. కష్టనష్టాలు తెలుసుకోవాలి. ఎందుకంటే అటువైపు అడుగు లేయాలను కుం టున్న మీకు ఆ మార్గం గురించి పూర్తిగా అవగాహన ఉంటే మంచిదే కదా.
- మీ ఆలోచనలను ఎప్పటికప్పుడు ఓ డైరీలో పొందుపరచడం మరవకూడదు. ఇలా చేస్తే ఒత్తిడి కూడా దూరమవుతుంది. కొంత సమయం తర్వాత మీరు రాసిన వాటిని చదివితే దాంట్లోంచి కొత్త ఆలోచన పుట్టడానికి అవకాశం ఉంటుంది. నిర్ణయం తీసుకునే ముందు దానిపై ఇతరుల అభిప్రాయాన్ని వినడమే కాకుండా, మీరెందుకు ఆ దిశగా వెళ్లానుకుంటున్నారో వారికి అవగాహన కలిగించడానికి ప్రయత్నించొచ్చు. చర్చల ద్వారా కూడా మంచి నిర్ణయం వస్తుంది. ❑

# బ్రహ్మాజ్ఞానం



కార్తికేయుడు, సుబ్రహ్మణ్యుడు, స్కందుడు, వరవణభవుడు, షాణ్మాత్రుడు, ఆర్ముగం, మురుగన్, దండాయుధపాణి. ఈపేర్లతో పిలిచే కుమారస్వామి తారకాసుర సం హారం నిమిత్తం జన్మించిన శివపుత్రుడు. పై పేర్లన్నీ ఆయన శక్తిని, మహిమను, అవతార రహస్యాన్ని తెలియజెప్పేవే. ఆయనే బ్రహ్మాజ్ఞాన స్వరూపంగా మారాడు. కుమారస్వామి పసివాడుగా తల్లి ఒడిలో ఉన్న సమయంలో శివుడు పార్వతికి ప్రణవ మంత్ర అర్థాన్ని వివరించాడు. ఆమెతో పాటు కుమారుడూ ఆ మంత్రాన్ని పూర్తిగా ఆకళింపు చేసు కున్నాడు. దీంతో అహంకారం పెరిగింది అతనికి. దానికతోడు దేవ సేనకు నాయకత్వం రావడంతో కుమారుడి గర్వం మరింత పెరిగింది. అది ఎంత వరకు వెళ్లిం దంటే.. బ్రహ్మదేవునితో వాదనకు దిగి,ఆయన్నే పరీక్షించే సాహసం చేశాడు. వాదోప వాదాల అనం తరం బ్రహ్మను బంధించాడు. విషయం తెలుసుకున్న శివుడు కుమారుణ్ణి పిలిచి.. బ్రహ్మ విష్ణు మహే శ్వరులు ముగ్గురూ వేరు వేరు రూపాల వారైనా అందరి శక్తులు సమాహారం సృష్టికి అత్యవసరమని వారితత్వాన్ని చెప్పాడు. దీంతో తాను చేసిన తప్పు తెలుసుకున్న కుమారస్వామి ప్రా యశ్చిత్తం కోసం యోగ సాధన చేశాడు. ఆ సాధనలో తన శరీరంలో నిద్రాణమై ఉన్న కుండలినీ శక్తి మేల్కొంది. అది క్రమంగా మణిపూరక, స్వాధిష్టాన, అనాహత, విశుద్ధి చక్రాలు దాటి సహస్రారం వరకు వ్యాపిం చింది. అదే బ్రహ్మ జ్ఞానం అంటే మంచి, బ్రాహ్మ ణ్యం అంటే వికాసం అని అర్థం. అందుకే బ్రహ్మజ్ఞానాన్నే సుబ్రహ్మణ్య తత్త్వం అని కూడా అంటారు. మనిషిలో అంతర్లీనంగా ఉండే కుండలినీ శక్తి షట్చక్రా లను దాటి సహస్రారం చేరేవరకు సర్పరూపంలో మెలి కలు తిరుగుతూ వ్యాపించి ఉం టుంది. అందువల్లనే సుబ్రహ్మ ణ్యునికి ప్రీతికరమైన మార్గశిర శుద్ధ షష్ఠిరోజు ఆలయాల్లో కార్తికేయుణ్ణి సర్పరూపునిగా కొలుస్తారు. సుబ్రహ్మణ్యేశ్వరుడి వాహనం నెమలి. ఇది పురి విప్పితే ఓంకారానికి ప్రతీక. ఆయుధం శూలం ఇది సునిశితమైన మేధా శక్తికి ప్రతీక. వల్లీ, దేవ సేనలు దేవేరులు. వీరు ఇచ్ఛాజ్ఞాన శక్తులకు ప్రతీకలు. దేశంలో ప్రసిద్ధ సుబ్రహ్మణ్య క్షేత్రాలూరు. ఇవన్నీ తమిళనాడులోనే ఉన్నాయి. అవి. తిరుత్తని, పళని, స్వామిమలై, తిరుచ్చందూర్, తిరుప్పర కుండ్రం, పదముదిర్ చోలై. తెలుగు రాష్ట్రాల్లో బిక్కవోలు, రామకుప్పం, మోపిదేవి, నాగుమడక, ఎంతో ప్రసిద్ధి పొందాయి. ❑

ఆధ్యాత్మికం

# ఐపిఎల్ సగం పూర్తయినా రాణింపులేని క్రికెటర్లు



**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023 సీజన్ ప్రారంభం అయి సగం రోజులు గడిచి ముగింపుదశకు వచ్చేస్తున్నా ఇప్పటికీ జూలు విదల్చని క్రికెటర్లు ఉన్నారు. వీరిని కోట్లు ఖర్చుచేసి ఫ్రాంచైజీలు కొనుగోలుచేసినా ఆస్థాయిలో వీరు రాణించకపోవడం గమనార్హం. కెకెఆర్ క్రికెటర్ ఆండ్రూ రస్సెల్ ఈసీజన్‌లో దారుణమైన ఆటతీరుతో ఉన్నాడు. ఆడిన తొమ్మిది మ్యాచ్‌ల్లో కేవలం 142 పరుగులుచేసాడు. విజేతగా నిలిపే ఇన్నింగ్‌స ఒక్కటీ లేదు. బౌలింగ్‌లోకూడా రాణించలేదు. పృథ్వీషా టీమ్ ఇండియాలోకి ఆతడిని ఎందుకు తీసుకోడంలేదు అనే ప్రశ్నకు ధీటుగా ఈసీజన్‌లో ఆరుమ్యాచ్‌లు ఆడిన పృథ్వీ కేవలం 47 పరుగులే చేసాడు. పేలవమైన ఫామ్ వల్లనే టీమిండియాలోకి రాలేకపోతున్నట్లు ఫ్యాన్స్ చెపుతున్నాడు. పృథ్వీ కేవలం ఎనిమిది బౌండరీలు చేసాడు. స్ట్రైకరేట్ కూడా గొప్పగాలేదు. ఇక సెకండ్‌డౌన్‌లో బ్యాటింగ్‌కువచ్చే మొయిన్ ఆలీ ఆటతీరు కూడా అంతంతమాత్రంగానే ఉంది. సిఎస్కేలో ఓపెనర్లు రుతురాజ్ దేవన్‌కాన్వేతోపాటు దూబే ఆడుతుండటంతో మొయిన్ ఆలీ రాణించకపోయినా నడుస్తోంది.

ఇక సిస్కే మరో ఆటగాడు అంబటిరాయుడకి ఈ సీజన్ డిజాస్టర్ అనే చెప్పాలి. ఇంపాక్ట్‌ప్లేయర్ జట్టులోకి వచ్చినా తన ప్రభావం లేదు. తొమ్మిది మ్యాచ్‌ల్లో ఏడు ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌చేసి 83 పరుగులే చేసాడు. గతసీజన్‌లో సూపర్‌ఫినిషర్ అయిన దినేశ్‌కార్తీక్ పేలవమైన ఫామ్‌తో ఉన్నాడు. ఆర్సీబీ నమ్మకం ఉంచినా నిలబెట్టుకోలేక పోతున్నాడు. మ్యాచ్‌లు ముగించాల్సిన సమయంలో ఔట్ అయి నిరాశకు గురిచేస్తున్నాడు.

కోల్‌కత్తా జట్టులో సునీల్‌నరైన్ బ్యాటింగ్ బౌలింగ్ విభాగాల్లోకూడా ఫెయిల్ అవుతున్నాడు. ఇప్పటివరకూ కేవలం 13 పరుగులేచేసాడు.

అలాగే రాజస్థాన్ జట్టులో రియాన్‌పరాగ్ కూడా ఘోరంగా ఉన్నాడు. కేవలం 54 పరుగులేచేసాడు. వింతచేష్టలతో సోషల్‌మీడియాలో వైరల్ అయ్యే ఈ క్రికెటర్ ఈ ఐపిఎల్‌లో ఘోరంగా విఫలం అవుతున్నాడు. 13.25 కోట్లను వెచ్చించి కొనుగోలుచేసిన హ్యారీబ్రూక్ కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సెంచరీ సాధించాడు. మిగిలినవాటిలో దారుణంగా ఫెయిల్ అయ్యాడు. ఏడు మ్యాచ్‌ల్లో 63 పరుగులుమాత్రమేచేసాడు. ఒక్క మ్యాచ్‌లోమాత్రమే సెంచరీ సాధించాడు.

ఇక రాహుల్‌త్రిపాఠి, మయాంక్ అగర్వాల్, ఐదెన్ మార్‌క్రమ్ నుంచి కూడా మంచి ప్రదర్శనను ఆశించలేకపోయారు ఫ్యాన్స్. వృద్ధిమాన సాహా గత ఏడాది ఓపెనర్‌గా వీర విహారంచేసాడు. ఈసారి ఆజోరుకు కళ్లెంవేసినట్లుగా ఆడుతున్నాడు.

శుభమన్‌గిల్ దూకుడుగా ఆడుతుంటే సాహా వెనుకబడి పోయాడు. వీరంతా విశేష కృషిచేయకపోతే వీరి ఫ్రాంచైజీలకు ట్రోఫీపై ఆశలు చచ్చి పోతాయనడంలో సందేహంలేదు.



## గుజరాత్ టైటాన్స్‌తో ఢిల్లీ కేపిటల్స్ ఢీ

### నేడు అహ్మాదాబాద్ స్టేడియంలో 44వ ఐపిఎల్ మ్యాచ్

**అహ్మాదాబాద్:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వరుసవిజయాలతో జోరుమీదున్న గుజరాత్ టైటాన్స్ మరో ఆసక్తికరపోరుకు సిద్ధం అవుతోంది. మంగళవారం అహ్మాదాబాద్‌లోని మోడీ స్టేడియంలో ఢిల్లీకేపిటల్స్‌తో తలపడుతోంది. ఎనిమిది మ్యాచ్‌ల్లో ఆరుమ్యాచ్‌లు గెలిచి ప్లేఆఫ్స్‌కు అడుగుదూరంలో గుజరాత్ టైటాన్స్ నిలవగా ఎనిమిది మ్యాచ్‌ల్లో రెండుమాత్రమే గెలిచిన ఢిల్లీకేపిటల్స్ పాయింట్స్ టేబుల్‌లో చివరిస్థానంలో ఉంది. టేబుల్‌టాపర్, లాస్ట్‌ప్లేస్‌టీమ్ మధ్య జరుగుతున్న ఈమ్యాచ్‌పై ఆసక్తి పెరుగుతోంది. గుజరాత్ టైటాన్స్‌ప్రస్తుతంపైచేయిలో ఉంది. ఢిల్లీ కేపిటల్స్ జీటీతో ఏమేరకు పోరాడుతుందన్నది ఆసక్తిగా మారింది. బ్యాటింగ్, బౌలింగ్, పీల్డింగ్‌లో పటిష్టంగా ఉన్న గుజరాత్ టైటాన్స్ సమిష్టిగా రాణిస్తూ విజయాలందుకుంటున్నది. ఏ ఒక్కరిపైనా ఆధారపడకుండా మ్యాచ్‌కు ఒకరు విన్నర్‌గా నిలుస్తుండటంతో ఆజట్టుకు తిరుగులేదు. మోహిత్‌శర్మ గాయపడటంతో ఆతడు ఫిట్‌గా లేకుంటేనే శివమ్ మావిని బరిలోకి దింపుతుంది. ఓపెనర్లు వృద్ధిమాన్ సాహా, శుభ్‌మన్‌గిల్ అదిరిపోయే బోణీచేస్తారు. హార్ధిక్ పాండ్యా, విజయ్‌శంకర్ మిడిలార్డరులో సత్తాచాటుతున్నారు. ఫినిషర్లుగా డేవిడ్‌మిల్లర్, రాహుల్ తెవాటియాకు తిరుగులేదు. స్పిన్నర్ రషీద్‌ఖాన్ బౌలింగ్‌తోపాటు బ్యాటింగ్‌లోనూ జట్టుకు అండగా ఉన్నాడు. మహ్మద్‌షమీ, మోహిత్‌శర్మ, జోష్ లిటిల్‌పేస్ బాద్యతలుమోస్తున్నారు. నూర్ అహ్మద్ స్పెషలిస్టు స్పిన్నర్‌గా సత్తా చూపిస్తాడని అంచనా. శ్రీలంక ప్లేయర్ దసన్ షనక, వెస్టిండీస్ ప్లేయర్ అల్జారీ జోసెఫ్ ఈమ్యాచ్‌కు బెంచ్‌కే పరిమితం అవుతారని చెపుతున్నారు. ఢిల్లీకేపిటల్స్‌తో ఆడే గుజరాత్ టైటాన్స్ తుదిజట్టులో వృద్ధిమాన్‌సాహా, శుభమన్‌గిల్, హార్ధిక్ పాండ్యా, విజయ్‌శంకర్, డేవిడ్ మిల్లర్, రాహుల్ తేవాటియా, రషీద్‌ఖాన్, నూర్ అహ్మద్, మహ్మద్ షమీ,మోహిత్‌వర్మ, శివమ్‌మావి, జోషువా లిటిల్ వంటివాళ్లు రెడీ అవుతున్నారు.

## నాకు ఆ క్రికెటర్ అంటే వల్లమాలిన పిచ్చి

### తన ఫేవరెట్ క్రికెటర్ పేరుచెప్పిన రష్మిక



**న్యూఢిల్లీ:** సౌతిండియా స్టార్ హీరోయిన్ పాన్‌ఇండియా బ్యూటీ రష్మిక మందన్న తన ఫేవరెట్ క్రికెటర్‌పై మనసు పారేసుకుంది. టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్‌కోహ్లీ అంటే తనకు పిచ్చి అని వెల్లడించింది. స్టార్ స్పోర్ట్స్‌తో చిట్‌చాట్‌చేసిన రష్మిక కోహ్లీ దూకుడు, బ్యాటింగ్‌శైలి తనకు చాలా నచ్చుతాయన్నది. బెంగళూరు అమ్మాయిగా ఆర్సీబీజట్టునే అభిమానిస్తానని వెల్లడించింది. నేను బెంగళూరు వాసిని. కర్ణాటక అమ్మాయిని, మాకు ఈసాకప్ నమ్దేస్లోగన్ ఉంది దీనిగురించి ప్రత్యేకించి చెప్పాల్సింది లేదు. ఈసారి ఆర్సీబీఫైనల్‌కు వెళుతుందని భావిస్తున్నానని తెలిపింది. కోహ్లీ బ్యాటింగ్, దూకుడు నచ్చుతాయని రష్మిక తెలిపింది. పుష్ప మూవీతో దేశవ్యాప్తంగా గుర్తింపుసాధించిన రష్మిక పుష్ప2లోకూడా నటిస్తోంది.


## ధోనీకి రిటైర్మెంట్ ఆలోచన లేదు!

### సిఎస్కే హెడ్‌కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్



**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసులో ఉంది. కెప్టెన్‌కూల్ ఎంఎస్‌ధోనీ నాయకత్వంలో సిఎస్కేముందుకు సాగుతోంది. ఈక్రమంలో ప్రతి ఒక్కరికీ తలెత్తే అనుమానం వచ్చే సీజన్‌లో ధోనీ ఆడతాడాలేడా అన్నదే ఇపుడు ఉత్కంఠగా ఉంది. ప్రస్తుత సీజన్‌లో మోకాలి నొప్పితో బాధపడుతూనే జట్టునునడిపిస్తున్నాడు. ఎలాగైనా టైటిల్‌నెగ్గి ముంబయితో సమంగా ఐదుసార్లు ఛాంపియన్‌గా సిఎస్కేను నిలపాలన్న తాపత్రయంలో ఉన్నాడు. సిఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ దోనీ నిష్క్రమణంపై స్పందించాడు. పంజాబ్‌చేతిలో చివరి బంతికి ఓటమి పాలయిన అనంతరం ఫ్లెమింగ్‌మాట్లాడుతూ ధోనీ ఎప్పుడూ రిటైర్మెంట్‌పై ప్రత్యేకించి చెప్పలేదన్నాడు. ఇదే చివరి సీజన్ అని ధోనీ ఎప్పుడూ చెప్పలేదు. ఆ ఆలోచనకూడా ప్రస్తుతానికి లేదు. ఈసీజన్‌లో ఛాంపియన్‌గా నిలవడంపైనే దృష్టిపెట్టామని స్టీఫెన్ ఫ్లెమింగ్ చెప్పాడు. అయితే కోల్‌కత్తా మ్యాచ్ తర్వాత మాట్లాడుతూ తన ఐపిఎల్ కెరీర్ చివరిదశలో ఉందని, ఇక్కడకు వచ్చినవారంతా వీడ్కోలు పలికేందుకు వచ్చినట్లుగా ఉందని చెప్పాడు. గత సీజన్‌లోకూడా ధోనీ ఇలాగే వ్యాఖ్యలుచేయడంపై సందేహాలు వచ్చినా ఈసీజన్‌లో సీఎస్కేను నడిపించాడు. ఈక్రమంలో తన హోంగ్రౌండ్‌లోనే ఐపిఎల్‌కు వీడ్కోలుపలుకుతానని గతంలో చెప్పిన ధోనీ ఇపుడు తన అంతరంగాన్ని బయటపెట్టడంలేదు.

## అనుష్కకు కోహ్లీ పుట్టినరోజు ట్వీట్ వైరల్!



**ముంబయి:** టీమిండియా సూపర్‌స్టార్ విరాట్‌కోహ్లీ సతీమణి బాలివుడ్‌నటి అనుష్కశర్మ పుట్టినరోజు వేడుకలు జరుపుకుంది. ఇప్పటివరకూ ఎవ్వరికీ తెలియని ఫోటోలను కోహ్లీ తన సోషల్‌మీడియాలో పోస్టుచేసాడు. వీటితోపాటు తన ప్రియమైన భార్యకు జన్మదిన శుభాకాంక్షలు చెప్పాడు. ప్రస్తుతం ఈఫోటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. అనుష్క 35వ ఏట అడుగు పెట్టింది. అన్ని కష్టాలు,సుఖాలు అన్నింటిలో నిన్ను ప్రేమిస్తూనే ఉంటా. నా అన్నీ అయిన నీకు హ్యాపీ బర్త్‌డే అని పోస్టుపెట్టాడు. ఇద్దరూ 2017 డిసెంబరులో పెళ్లిచేసుకున్న సంగతి తెలిసిందే. అప్పటినుంచి ఇద్దరూ ఎంతో అన్యోన్యంగా ఉంటున్నారు. కోహ్లీ ఫామ్ కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్నపుడు అనుష్క ఆతని వెన్నంటి నిలిచింది. కోహ్లీ పలు సందర్భాల్లోకూడా బయటపెట్టాడు. టెస్టు కెప్టెన్సీకి వీడ్కోలు పలికినపుడు అనుష్క ఎమోషనల్ పోస్టు పెట్టింది.

కోహ్లీ మళ్లీ ఫామ్ అందుకున్న తర్వాత తను బాదిన సెంచరీలను సెలబ్రేట్ చేసుకునే సమయంలో తన పెళ్లి ఉంగరాన్ని ముద్దాడిన సంగతి తెలిసిందే. ప్రస్తుత ఐపిఎల్ సీజన్‌లో అన్ని మ్యాచ్‌లకు కోహ్లీతోపాటు అనుష్క కూడా హాజరవుతోంది. ఆర్సీబీకి మద్దతు తెలుపుతోంది. గ్రీన్‌డ్రెస్‌లో ఆర్సీబీ మ్యాచ్ గెలిచిన తర్వాత కోహ్లీ ఆమెకు గాల్లో ముద్దులుపంపించిన ఫోటోలు తెగవైరల్ అయ్యాయి.

## పంత్ నేర్చుకున్న క్రికెట్‌క్లబ్‌కు ఎవిక్షన్ నోటీసులు

**డెహ్రాడూన్:** టీమిండియా స్టార్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్‌కు క్రికెట్ పాఠాలు నేర్పిన క్లబ్‌కు తొలగింపు నోటీసులు అందాయి. ఈ వార్త విన్న రిషబ్‌పంత్ ఎంతో బాధపడ్డాడు. న్యూఢిల్లీలోని వెంకటేశ్వర కళాశాలలో సోనెట్‌క్లబ్ ఉంది. ద్రోణాచార్య అవార్డుగ్రహీత అయిన తారక్ సిన్హా ఈక్లబ్‌లో యువతకు క్రికెట్‌పాఠాలు నేర్పేవారు. ఇప్పటి వరకూ ఈ క్లబ్‌లో 12 మంది భారత క్రికెటర్లు ఓనామాలు నేర్చుకున్నారు. వీరిలో పంత్‌కూడాఒకడు. ఈ క్రమంలోనే తొలగింపుల వార్తపై పంత్ స్పందించాడు. ఎంతోమంది అంతర్జాతీయ క్రికెటర్లను తయారుచేసిన చేస్తున్న నా క్లబ్‌కు ఎవిక్షన్ నోటీసు అందినట్లు తెలిసి ఎంతో బాధపడినట్లు చెప్పాడు. నా క్రికెట్ కెరీర్‌కు ఈక్లబ్ ఎంతో కీలకపాత్రపోషించిందని, నావంటివారు ఎందరికో ఈ క్లబ్ ఎంతోచేసిందని, మా అందరికీ ఇది ఇల్లువంటి క్లబ్ అని పేర్కొన్నారు. 1969లో ఈక్లబ్‌ను తారక్‌సిన్హా ప్రారంభించారని, కాలేజికన్నా ముందు ఈ క్లబ్, బిర్లాస్కూల్, అజ్మల్ ఖాన్ పార్కు, డిసిఎం గ్రౌండ్, పిజిడిఎవి కాలేజి, రాజధాని కాలేజ్ పిక్నిక్ హబ్‌వంటి ప్రాంతాల్లో నడిచింది. ప్రస్తుతం కాలేజిమేనేజ్‌మెంట్ చేతులుమారడంతో కొత్తగా వచ్చిన మేనేజ్‌మెంట్ 22 ఏళ్లుగా కాలేజిలో ఉన్న క్లబ్‌ను తమ క్యాంపస్‌నుంచి తీసేయాలని ఎవిక్షన్ నోటీసులు పంపించింది. ఈనిర్ణయాన్ని మరోసారి పునరాలోచన చేయాలని రిషబ్‌పంత్ యాజమాన్యాన్ని కోరాడు.

# జెపి మోర్గాన్ అధీనంలోకి ఫస్ట్ రిపబ్లిక్





**కాలిఫోర్నియా, మే 1:** అమెరికాలోని ఫస్ట్‌రిపబ్లిక్ బ్యాంకును జెపిమోర్గాన్ బ్యాంకు తన అధీనంలోకి తెచ్చుకుంది. అమెరికాలో వరుసగామూడో బ్యాంకు కుప్పకూలిన తర్వాత అమెరికా రెగ్యులేటర్ ఈ బ్యాంకులను తమ అధీనంలోకి తెచ్చుకుంది. ఆ తర్వాత జెపిమోర్గాన్ ఛేజ్‌బ్యాంకు మొత్తం డిపాజిట్లన్నింటినీ తన అధీనంలోకి తీసుకుంది. బ్యాంకు మొత్తం ఆస్తులన్నింటినీ తమ పరిధిలోకి తీసుకున్నట్లు బ్యాంకు ప్రకటించింది. బీమా రహిత డిపాజిట్లను కూడా తాము హస్తగతంచేసుకున్నట్లుప్రకటించింది. ఫెడరల్ డిపాజిట్ బీమా సంస్థ బ్యాంకుకు రిసీవర్‌ను కూడాప్రకటించింది. కాలిఫోర్నియా ఆర్థికపరిరక్షణ సంస్థ సైతం బ్యాంకుపై అన్ని లావాదేవీలను జెపిమోర్గాన్‌కు అందించినట్లు ప్రనకటించింది. జెపిమోర్గాన్ బ్యాంకు ఆస్తులను మొత్తం కొనుగోలుచేసేందుకు ఎఫ్‌డిఐసి కూడా అనుమతినిచ్చింది. ఎఫ్‌డిఐసి కూడా బ్యాంకు మొత్తం ఆస్తులన్న జెపిమోర్గాన్‌కు వెళతాయని వెల్లడించింది. ఈ ఏడాదిలోనే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకుషేర్లు 97శాతం వరకూ క్షీణించాయి. దీనితో డిపాజిట్లలో కూడా తగ్గుదల భారీగా నమోదయింది. బ్యాంకు ఫెడరల్ రిజర్వునుంచి భారీ మొత్తం రుణం తీసుకుని కార్యకలాపాలను నిర్వహించడం కూడా బ్యాంకు నిర్వహణ వ్యయం పెరిగింది. తక్కువ మార్జిన్లకారణంగా బ్యాంకు పూర్తిగా నష్టాల్లో కూరుకుని పోయింది. బ్యాంకు షేర్లుపడిపోవడంతో బ్యాంకు సిఇఒ మిచేల్ రాఫ్లర్ కంపెనీ స్టాక్ భారీ స్థాయిలో దిగజారిందని కూడా ఈనెల 24వ తేదీ ప్రకటించారు. అలాగే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు సలహాదారులు కూడా అమెరికాలోని దిగ్గజ బ్యాంకుల సలహాలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి బ్యాంకు యాజమాన్యానికి ఒక ప్రతిపాదనను కూడా అందించారు. ముందు మార్కెట్‌రేట్‌కంటే ఎక్కువకు ఫస్ట్ రిపబ్లిక్ బాండ్లను జారీచేయాలని, ఆ తర్వాత బ్యాంకు ప్రత్యామ్నాయ వనరులనుంచి నిధులు సమీకరించుకోవాలని సూచించారు. బ్యాంకు 30 బిలియన్ డాలర్ల డిపాజిట్ కూర్పును పక్కనపెడితే నిధుల సమీకరణపట్ల ఏకాభిప్రనాయానికి రాలేదు. దీనితో బ్యాంకుల క్రమబద్ధీకరణ సంస్థ చర్యలు తీసుకుంది. దీనివల్లనే ఫస్ట్ రిపబ్లిక్ బ్యాంకు 38ఏళ్ల అనుభవానికి గండిపడింది.

## వాణిజ్య సిలిండర్ ధరలు తగ్గింపు

వాణిజ్యం

**న్యూఢిల్లీ, మే 1 :** వాణిజ్య వంటగ్యాస్‌ధరలను తగ్గిస్తున్నట్లు ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రకటించాయి. నగరాల్లో భౌగోళిక స్వరూపం ఆధారంగా సిలిండర్‌ధరలు 19 కిలోల సిలిండర్‌కు 171.50 రూపాయలుచొప్పున తగ్గాయి. వంటగ్యాస్ గృహావసరాలకోటాకు మాత్రం ఎలాంటి మార్పులు లేవు. కోల్‌కత్తాలో ఈ సిలిండర్‌ధర 1960.50 రూపాయలుకాగా ముం బయిలో 1808 రూపాయలుగా ఉంది. చెన్నైలో ఇపుడు 2021 రూపాయలుగా 19 కిలోల సిలిండర్‌ను పంపిణీ చేస్తారు. గడచిన రెండు నెలలుగా ముడిచమురు ధరలు గణ నీయంగా తగ్గుతున్నాయి. దీనితో దేశీయ ఎల్పిజి సిలిండర్‌ధరలు కూడా తగ్గాయి. నిత్యావసరాల ధరలు పెరుగుతుం డటంతో కొంతమేర గృహావసరాల బడ్జెట్ పెరుగుతూ వస్తోంది. అయితే దేశీయంగా కొన్ని ఆహార ఉత్పత్తులధరలు తగ్గడంతో కొంతమేరకస్టమర్లకు ఉపశమనం కలుగుతోంది. గత మార్చినెలలో వాణిజ్య సిలిండర్‌ధరలను 350.50చొప్పున పెంచాయి. గృహావసరాల సిలిండర్‌ను రూ.50 చొప్పున పెంచిన సంగతి తెలిసిందే.



## ఎల్‌ఐసి ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతి





**ముంబయి, మే 1:** కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగంలోని జీవితభీమా సంస్థకు ఛైర్మన్‌గా సిద్ధార్థ మొహంతిని నియమించింది. 2024 జూన్ వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. ఆ తర్వాత ఆయన కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా 2025 జూన్ ఏడవ తేదీ వరకూ కానీ లేదా 62 ఏళ్ల వచ్చేంత వరకూ కాని కొనసాగుతారు. లేదా ప్రభుత్వం తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ ఆయనే పదవిలో ఉంటారు. 2025 జూన్ నాటికి మొహంతి సూపరా న్యుయేషన్ కాలానికి చేరుకుంటారు. ఆర్థికసేవల సంస్థల బ్యూరో గత మార్చిలోనే ఎంపికచేసిన అభ్యర్థుల్లో సిద్ధార్థ మొహంతిని జాబితా చేసింది. నిబంధనలప్రకారం ఛైర్మన్‌ను కంపెనీ నలుగురు మేనేజింగ్ డైరెక్టర్లందరూ కలిసి ఎంపికచేయాలి. ప్రభుత్వం ఇందుకు సంబంధించి తుదినిర్ణయం తీసుకుంటుంది. అగదికూడా ఎఫ్ఎస్ఐబి సిఫారసులకు లోబడే ఉంటుంది.

## కోటక్ బ్యాంకు నికర లాభం 10,939 కోట్లు





**ముంబయి, మే 1:** ప్రైవేటు రంగంలోని కోటక్ మహీంద్ర బ్యాంకు పనితీరు పటిష్టంగా ఉంది. నాలుగోత్రైమాసికంలో బ్యాంకు అంచ నాలను తిరగరాసింది. బ్యాంకు పన్నుల చెల్లింపుల అనంతరం నికరలాభం 10,939 కోట్లకు చేరింది. అంతకుముందు త్రైమాసికంలో 8573 కోట్లవరకే ఉన్న బ్యాంకు లాభాలు 28శాతం వార్షికపద్ధతిన పెరిగాయి. అలాగే నికరలాభాలుపెరగడంతో బ్యాంకు వాటాదారులకు డివిడెండ్‌ను కూడాప్రకటించింది. బ్యాంకు డైరెక్టర్లబోర్డు డివిడెండ్ పంపిణీకి ఆమోదం తెలిపింది. ప్రతి వాటాకు 1.50 రూపాయలుచొప్పున డివిడెండ్ పంపిణీచేయాలని నిర్ణయించారు. బ్యాంకు నికర వడ్డీ ఆదాయం 21,552 కోట్లుగా ఉంది. కంపెనీ వడ్డీ మార్జిన్ కూడా 5.33శాతంనుంచి 5.75శాతానికి పెరిగింది. నిర్వహణ లాభాలు కూడా 12,051 కోట్లనుంచి 14,848 కోట్లకుపెరిగాయి. వార్షిక పద్ధతిలో 23శాతం వృద్ధిని నమోదుచేసాయి. కస్టమర్ ఖాతాలపరంగా కోటక్‌బ్యాంకుకు ప్రస్తుతం 2.2 మిలియన్ల కొత్తకస్టమర్లుచేరినట్లు వెల్లడించింది. దీనితో బ్యాంకుపరిధిలో మొత్తం 41.2 మిలియన్ల మంది ఖాతాదారులున్నట్లు వెల్లడించింది. గత ఏడాది 32.7 మిలియన్లతోపోలిస్తే భారీ వృద్ధినిమోదుచేసింది. బ్యాంకు నికర ఆస్తులు మొత్తంగాచూస్తే 3,52,652 కోట్లుగా ఉన్నాయి. నికర అడ్వాన్సులు 18శాతంపెరిగి 3,19,861కోట్లువరకూ ఉన్నట్లు బ్యాంకుప్రకటించింది. కాసా నిష్పత్తి 52.8శాతంగా ఉంది. బ్యాంకు స్థూల నిరర్థక ఆస్తులు 1.78శాతంగా ఉన్నాయి. నికర నిరర్థక ఆస్తులు 0.37శాతంగా ఉన్నట్లు వెల్లడి అయింది.బ్యాంకు మూలధన సమన్వయ నిష్పత్తిని చూస్తే ఆర్థికసంవత్సరం ముగిసేనాటికి 21.8శాతంగా ఉంది. కోటక్ బ్యాంకుషేర్లుప్రస్తుతం 1937.70 రూపాయలుగా కొనసాగుతున్నాయి.1.48శాతం వృద్ధినినమోదుచేసింది. 52వారాల గరిష్టంలో 1997కి చేరిన షేరు 52 వారాల కనిష్టంలో 1630చొప్పున ట్రేడ్ అయింది. గడచిన ఏడాదికాలంగా షేర్‌లు 8.31శాతం వృద్ధిని నమోదుచేసాయి. మూడేళ్లలో 42.8శాతం వృద్ధిసాధించినట్లు బ్యాంకు సిఇఒ ఎండి వెల్లడించారు.


## ఐడిఎఫ్‌సి బ్యాంకు నికరలాభం రూ.803 కోట్లు





**ముంబయి, మే 1:** ఐడిఎఫ్‌సి బ్యాంకు మార్చిత్రైమాసికంలో నికరలాభాలు గణనీయంగాపెరిగాయి. 803 కోట్లరూపాయలు ఆర్జించినట్లు వెల్లడించింది. గత ఏడాది ఇదేకాలంలో 343 కోట్లు మాత్రమే సాధించిన బ్యాంకు లాభాలు గణనీయంగాపెరిగాయి. 32.7శాతం వృద్ధిని నమోదుచేసింది. బ్యాంకు నికర వడ్డీ ఆదాయాలుకూడా గణనీయంగా 35శాతంపెరిగాయి. 3597 కోట్లకు చేరింది. గత ఏడాది నాలుగోత్రైమాసికంలో 2669 కోట్లనుంచి 35శాతం వృద్ధినమోదుచేసింది. అదనంగా బ్యాంకు కీలక నిర్వహణ లాభాలు చెప్పుకోదగిన స్థాయిలోపెకరిగాయి. 1342 కోట్లు నమోదుచేసింది. దాదాపు 61శాతం వరకూ పెరిగినట్లు తేలింది. అలాగే నిరర్థక ఆస్తులుకూడా తగ్గాయని, 2.51శాతానికి చేరినట్లు తేలింది. అంతకుముందుత్రైమాసికంలో 2.96శాతం ఉన్న ఎన్‌పిఎలు ఇపుడు 2.51శాతానికి వచ్చాయి. అదే గత ఏడాది నాలుగోత్రైమాసికంలో 3.70శాతంవరకూ ఉన్నట్లు తేలింది. బ్యాంకు నికర నిరర్థక ఆస్తులు 0.86శాతంగా ఉనానయి. గతంలో 1.03శాతంగా ఉంటే ఇపుడు భారీ తగ్గుదల నమోదుచేయడంతో బ్యాంకు ఆర్థిక పరిపుష్టిపెరిగింది. బ్యాంకు కేటాయింపులు పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను 46శాతానికి చేరి 1665కోట్లుగా వెల్లడించింది. రుణవ్యయం కూడా 1.16శాతంగా ఉంది. ఆర్బీఐ మార్గదర్శకాలు 1.5శాతానికంటే తక్కువగా ఉంది.

## కళ తప్పిన విదేశీ కరెన్సీ ఖజానా



**న్యూఢిల్లీ, మే 1:** భారత విదేశీ కరెన్సీ నిల్వలు 2.17 బిలియన్ డాలర్లు క్షీణించి 584.25 బిలియన్ డాలర్లకు చేరాయి. గడతనెల 21వ తేదీతో ముగిసిన వారానికిగాను ఆర్బీఐ కరోఎన్సీ వివరాలను వెల్లడించింది. రెండువారాలపాటు పెరిగిన కరెన్సీ నిల్వలు తదనంతరం క్షీణించాయి. మొత్తంగాచూస్తే విదేశీ కరెన్సీ ఆస్తులు, బం గారం నిల్వలు వంటి వాటితోపోలిస్తే 1.657 బిలియన్ డాలర్లు ఈ వారంలో కొంతమేర పెరిగాయి. తొమ్మిదినెలల గరిష్టానికి గత వారంలో 586.412 బిలియన్ డాలర్లకు చేరాయి. డాలరేతర కరెన్సీలు యూరో, పౌండ్, యెన్ వంటి వాటి మారకం విలువల తేడాలు కూడా విదేశీ కరెన్సీ ఆస్తులుగా పరిగణిస్తారు. విదేశీ కరెన్సీ ఆస్తులు 2.146 బిలియన్ డాలర్లు క్షీణించి 514.489 బిలియన్ డాలర్లకు చేరా యి. అదనంగా భారత పసిడినిల్వలు కూడా 24 మిలియన్ డాలర్ల విలువలు క్షీణించి మొత్తం 46.151 బిలియన్ డాలర్లకు చేరాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద స్పెషల్‌డ్రాయింగ్ రైట్స్ (ఎస్‌డిఆర్)లు 19 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇక ఐఎంఎఫ్‌వద్ద భారత రిజర్వు స్థాయి 14 మిలియన్ డాలర్లు క్షీణించి 5.176 బిలియన్ డాలర్లకు చేరింది. ప్రపంచ స్థాయిలో ఎదురయిన ఆర్థిక పరిస్థితులు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనిశ్చితి వంటివే విదేశీ కరెన్సీ క్షీణతకు కారణమని ఆర్బీఐ అభిప్రాయపడింది. దీనికి తోడు వినియోగ దారుని ధరలసూచీ రిటైల్ ద్రవ్యోల్బణంకూడా నాలుగో త్రైమాసికంలో 5.2 శాతంగా ఉంది. ఒకదశలో 7.8శాతానికి చేరిన ఈ ద్రవ్యోల్బణం ప్రస్తుతం 5.2శాతంగా ఉంది. అమెరికా డాలర్లకు విదేశీ మార్కెట్లలో పటిష్టమైన డిమాండ్ రావడం కూడా రూపాయి క్షీణతకు కారణం అవుతోంది. ప్రస్తుతం డాలరుతో రూపాయి చెలామణి 81.82 రూపాయలుగా ఉంది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలోను, నగదు మార్కెట్లలోను నెలకొన్న అనిశ్చితి పరిస్థితులే రూపాయి క్షీణతకు కారణమని కరెన్సీ ట్రేడర్లు చెపుతున్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.